ఎఫ్‌డిఐలతో ఎల్ఐసి ఉసురు తీయొద్దు

- 100% ఎఫ్‌డిఐల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఏజెంట్లకు ఉపాధి రక్షణకు చట్టం చేయాలి
- పార్లమెంట్ మార్చ్‌లో ఎల్ఐసి ఏజెంట్ల డిమాండ్

7

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 191 | విజయవాడ, బుధవారం 12 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 12 February 2025 | Rs

కుంభమేళాకు వెళ్లి వస్తుండగా..

- ఏడుగురు హైదరాబాద్ వాసులు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నుంచి మహాకుంభమేళాకు వెళ్లి తిరిగివస్తున్న ఏడుగురు హైదరాబాద్ వాసులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి ఈ నెల తొమ్మిదిన 14 మంది ప్రయాణికులు మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లారు. మంగళవారం ఉదయం తిరుగు ప్రయాణమయ్యారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్ జిల్లా కేంద్రానికి 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిహోరా ప్రాంతంలో హైవే వంతెన పైకి రాంగ్‌రూటులో సిమెంట్ లారీ వచ్చి మినీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. మృతి చెందిన వారు హైదరాబాద్ నాచారంలోని కార్తికేయనగర్‌కు చెందిన రాంపల్లి రవికుమార్ (56), బోరంపేట సంతోష్ (47), సురకంటి మల్లారెడ్డి(64), బాలకృష్ణ (62), రాఘవేంద్ర కాలనీకి చెందిన సోమవరం శశికాంత్(38), ముసరాంబాగ్‌కు చెందిన ఆనంద్ కుమార్ (47), చైతన్యపురికి చెందిన నవీన్ చారి (49)గా పోలీసులు గుర్తించారు.

స్తంభించిన మన్యం

ఏజెన్సీ ప్రాంతాల్లో బంద్ జయప్రదం

మూతపడిన విద్యా సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, పర్యాటక ప్రాంతాలు

ఎక్కడికక్కడ ఆందోళనకారుల బైఠాయింపు, నిరసన ర్యాలీలు

ఆదివాసీ చట్టాల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక

అరకులోయలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గిరిజనులు

ప్రజాశక్తి- యంత్రాంగం

గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టంపై ఇటీవల విశాఖలో జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివాసీ అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యాన రెండు రోజులపాటు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ మంగళవారం విజయవంతమైంది. పార్టీలకతీతంగా ఆదివాసీలు స్వచ్ఛందంగా కదిలొచ్చి బంద్‌లో భాగస్వాములయ్యారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలు, పర్యాటక ప్రాంతాలు మూతబడ్డాయి. దుకాణాలు, హోటళ్లను వ్యాపారులు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు వాహనాలు నిల్చిపోయాయి. ఆందోళనకారులు ఎక్కడికక్కడ బైఠాయింపు, నిరసన ర్యాలీలు నిర్వహించారు. దీంతో,, మన్యం స్తంభించింది. ఆదివాసీ చట్టాల జోలికొస్తే ఊరుకునేది లేదని బంద్ విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం సహా పలు ప్రజా, ఉద్యోగ, నిరుద్యోగ సంఘాలు, సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు, వైసిపి, కాంగ్రెస్ తదితర పార్టీలు బంద్‌కు మద్దతు తెలిపాయి.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో బంద్‌కు విశేష స్పందన లభించింది. 22 మండలాల్లోనూ బంద్ ప్రభావం కనిపించింది. గిరిజన గూడేల నుంచి ఉదయం నాలుగు గంటలకే ప్రజానీకం తరలొచ్చి రోడ్లపై బైఠాయించారు. నిత్యం రద్దీగా ఉండే పాడేరు, అరకులోయ, చింతపల్లి, రంపచోడవరం, మారేడుమిల్లి రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఏజెన్సీ అంతటా రాకపోకలు నిలిచిపోయాయి. బంద్‌తో పర్యాటక ప్రాంతాలైన బొర్రా గుహలు, గిరిజన మ్యూజియం, కాఫీ మ్యూజియం, పద్మాపురం గార్డెన్స్, చాపరాయి, కొత్తపల్లి జలపాతం, వంజంగి హిల్స్ మూతపడ్డాయి. పెట్రోల్ బంకులు తెరుచుకోలేదు. పాడేరులో ఆర్‌టిసి కాంప్లెక్స్ సెంటర్‌లో జరిగిన బంద్‌నుద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, పాడేరు ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వరరాజు, జడ్‌పి ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిసిసి మాజీ ఛైర్మన్ స్వాతిరాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడారు. అభివృద్ధి పేరుతో ఏజెన్సీలో మిగతా 2లో

1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదు 2

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సిఎం ప్రకటనను స్వాగతిస్తున్నాం 2

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ముఖ్యమంత్రి ప్రకటనతో 2వ రోజు బంద్ విరమిస్తున్నాం 2

- అసెంబ్లీ సమావేశాల్లో 1/70 చట్టం అమలుపై ప్రభుత్వం ప్రకటన చేయాలి

జెఇఇ మెయిన్స్ ఫలితాలు విడుదల

- 14 మందికి 100 శాతం మార్కులు

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జెఇఇ (మెయిన్) తొలి విడత ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) అధికారులు, మంగళవారం విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఎన్ఐటిలు, ట్రిపుల్ ఐటిల్లో బిఇ/బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే.

ఇద్దరు తెలుగు విద్యార్థులకు, ఐదుగురు రాజస్థాన్ విద్యార్థులకు 100 పర్సంటైల్

జెఇఇ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136 మంది హాజరయ్యారు. మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బనిబ్రత మజీ ఉన్నారు. 14 మందిలో రాజస్థాన్ నుంచి అత్యధికంగా ఐదు మంది ఉన్నారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ నుంచి చెరో ఇద్దరు ఉండగా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి ఒకొక్కరు ఉన్నారు. వీరిలో 12 మంది జనరల్ కేటగిరి అభ్యర్థులు. ఒబిసి, ఎస్‌సి కేటగిరీ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. జెఇఇ (మెయిన్) పేపర్ -2 (బిఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్‌టిఎ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జెఇఇ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని అభ్యర్థులు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జెఇఇ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో సాధించిన ర్యాంకుల ఆధారంగా ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇటీవల జరిగిన జెఇఇ మెయిన్స్ తొలివిడత పరీక్షను అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ వంటి 13 భాషల్లో నిర్వహించారు.

ఆలిండియా టాపర్‌గా సాయిమనోజ్ఞ

గుంటూరు: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం విడుదల చేసిన జెఇఇ మెయిన్-2025 సెషన్-1 ఫలితాలలో భాష్యం విద్యా సంస్థల విద్యార్థి గుత్తికొండ సాయిమనోజ్ఞ వంద పర్సంటైల్‌తో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాపర్‌గా నిలిచారు. జాతీయ స్థాయిలో ఈ సారి కేవలం 14 మందికి మాత్రమే వంద పర్సంటైల్ రాగా.. వారిలో మన రాష్ట్రం నుంచి వంద పర్సంటైల్ సాధించిన విద్యార్థినిగా గుంటూరుకు చెందిన సాయి మనోజ్ఞ ఉండడం విశేషం. సుమారు 13 లక్షల మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీ పడగా ఆమె ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆలిండియా టాపర్‌గా నిలిచారు. అలాగే తెలంగాణ రాష్ట్రం నుంచి బనిబ్రత మజి ఉండటం విశేషం. ఈ సందర్భంగా గుంటూరులో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని సాయి మనోజ్ఞ జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలవడం భాష్యం విద్యా సంస్థలకే కాకుండా తెలుగు రాష్ట్రాలకే గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, అధ్యాపకులకు చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్‌లు అభినందనలు తెలిపారు.

కృత్రిమ మేధతో సుపరిపాలన

- ఎఐ నైపుణ్యాలను పంచుకోవడానికి భారత్ సిద్ధం
- పారిస్ సదస్సులో ప్రధాని మోడీ

ఫ్రాన్స్ అధ్యక్షులు మాక్రాన్‌తో మోడీ

పారిస్ : కృత్రిమ మేధ (ఎఐ) కోసం అంతర్జాతీయ స్థాయిలో ఒక ఒప్పందం కుదుర్చుకోవాల్సి వుందని, దీని కోసం ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషి చేయాల్సి వుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దీనివల్ల విశ్వాసం, పారదర్శకత పెరుగుతుందని, వివక్ష రహితంగా వుంటుందని పేర్కొన్నారు. మంగళవారం పారిస్‌లో జరిగిన ఎఐ కార్యాచరణ సదస్సుకు ఫ్రాన్స్ అధ్యక్షులు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్‌తో పాటూ ప్రధాని మోడీ సహ అధ్యక్షత వహించారు. కృత్రిమ మేధ వల్ల రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, భద్రత, సమాజం మొత్తంగా అన్నీ మారిపోతున్నాయని అన్నారు. ఈ శతాబ్దంలో మానవాళి కోసం ఒక కోడ్‌ను ఎఐ రాస్తోందన్నారు. 'మన ఉమ్మడి విలువలను పరిరక్షించే, ముప్పులను ఎదుర్కొనే, విశ్వాసాన్ని పాదుకొల్పే మంచి పాలనను, ప్రమాణాలను నెలకొల్పేందుకు సమిష్టిగా అంతర్జాతీయ స్థాయిలో కృషి జరగాల్సిన అవసరం వుంది' అని మోడీ పేర్కొన్నారు. మంచి పరిపాలన అంటే కేవలం వచ్చే ప్రమాదాలను, ముప్పులను, శతృత్వాలను ఎదుర్కొనడమే కాదని, వినూత్నమైన ఆవిష్కరణలు జరిగేలా చూస్తూ, వాటిని కూడా పెంపొందించాల్సి వుంటుందని ఆయన అన్నారు. 'సాంకేతికతను మనం ప్రజాస్వామీకరించాలి. అటువంటి సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల శ్రేయస్సే పరమావధిగా మనం పనిచేయాలి. సైబర్ భద్రత, తప్పుడు సమాచారం, డీప్ ఫేక్స్ వంటి మిగతా 5లో

పెన్షనర్ల గోడు పట్టదా !

- కేంద్రం తీరుపై ఇపిఎఫ్ పెన్షనర్ల ఆందోళన 5

ట్రంప్ దెబ్బకు సెన్సెక్స్ కుదేలు

- వెయ్యి పాయింట్లు పతనం
- రూ.9 లక్షల కోట్ల సంపద ఆవిరి 5

ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన 7

'విజన్'తో ముందుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో మానిటరింగ్ కమిటీలు
- కొత్త ఏడాది వృద్ధి లక్ష్యం 16 శాతం
- మంత్రులు, కార్యదర్శుల సమీక్షలో సిఎం చంద్రబాబు

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి బ్యూరో/ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి

విజన్ 2047 సాధన కోసం అన్ని శాఖలూ సమన్వయంతో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సిఎం మంగళవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆయాశాఖల పనితీరు, ఫలితాలు, లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ విధ్వంసం అయ్యాయని, గతంలో ఎన్నడూ చూడని సవాళ్లను ఇప్పుడు ఎదుర్కోవాల్సి వస్తోందని, ఎంత చేసినా ఆదాయం పెరగడం లేదని అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలని, ప్రభుత్వం రూపొందించిన పాలసీలను సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. గత ప్రభుత్వం 90 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించిందని పేర్కొన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా అన్నింటినీ అధిగమించి ముందుకు మిగతా 5లో

ఇవిఎంల నుండి డేటాను తొలగించొద్దు.. రీలోడ్ చేయొద్దు

- ఇసిని ఆదేశించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : ఎన్నికలు ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నుండి సమాచారాన్ని తొలగించడానికి ఎలాంటి పద్ధతులు పాటిస్తున్నారో తెలియచేయాల్సిందిగా భారత ఎన్నికల కమిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం కోరింది. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ఇవిఎంల్లోని మెమెరీ లేదా మైక్రో కంట్రోలర్లు, పార్టీ చిహ్నాల లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యు)లను దగ్ధం చేశారా లేదా నిర్ధారించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ అంశంపై 15 రోజుల్లోగా స్పందించాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. వెరిఫికేషన్ క్రమంలో డేటాను తుడిచివేయడం లేదా రీ లోడ్ చేయడం వంటి చర్యలకు దూరంగా వుండాల్సిందిగా భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపంకర్ దత్తాలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. మార్చి 3వ తేదీతో ప్రారంభమయ్యే వారంలో విచారణకు వాయిదా వేసింది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు పై ఆదేశాలు జారీ చేసింది. పాత కాగితపు బ్యాలెట్ పద్ధతికే తిరిగి మళ్లాలంటూ వచ్చిన డిమాండ్‌ను గతేగాది ఏప్రిల్ 26న సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి విదితమే. పోలింగ్ పరికరాలన్నీ కూడా సురక్షితంగా వుంటాయని, పోలింగ్ కేంద్రాల స్వాధీనాన్ని, బోగస్ ఓటింగ్‌ను రద్దు చేస్తాయని పేర్కొంది. అయితే ఓడిపోయిన అభ్యర్థులు కావాలనుకుంటే ఇసికి ఫీజు చెల్లించి మైక్రో చిప్‌లను పరిశీలించుకోవచ్చునని అనుమతించింది. సింబల్ లోడింగ్ యూనిట్లకు సీల్ వేయాలని వాటిని ఒక కంటైనర్‌లో భద్రతపర్చి స్ట్రాంగ్ రూమ్‌లో పరిరక్షించాలని గతేడాది మే 1న కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫలితాలు వెలువడిన 45 రోజుల వరకు ఇవిఎంలను భద్రపరచాలని నిర్దేశించింది. అయితే ఆ ఆదేశాలకు అనుగుణంగా ఇసి పద్ధతుల్లేవంటూ ఎడిఆర్ తన తాజా పిటిషన్‌లో ఫిర్యాదు చేసింది.

బాలిక మృతదేహంతో బంధువులు

నులిపురుగుల మాత్ర వికటించి బాలిక మృతి!

- నేడు విచారణ

ప్రజాశక్తి - మారేడుమిల్లి (అల్లూరి జిల్లా)

నులి పురుగులకు వేసే ఆల్బెండజోల్ మాత్ర వికటించి అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండలం తాడేపల్లి గ్రామంలో కత్తుల రశ్మిత రెడ్డి (5) మంగళవారం మృతి చెందింది. తాడేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనానంతరం కత్తుల రశ్మిత రెడ్డికి మాత్ర వేయగా కొద్దిసేపటికే బాలిక నోటి నుంచి నురుగ వచ్చింది. వెంటనే ఆమెను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలిక మృతి చెందినట్లు ధ్రువీకరించారు. బాలిక బంధువులు మీడియాతో మాట్లాడుతూ.. మధ్యాహ్నం సమయంలో బాలిక భోజనం చేసిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రంలో ఆశా వర్కర్‌గానీ, ఎఎన్‌ఎంగానీ అందుబాటులో లేకుండానే మాత్ర వేశారని, వెంటనే నురుగ వచ్చి మృతి చెందిందని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు. బాలిక మృతిపై పిఒ సింహాచలం స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్త, ఆశా వర్కర్, ఎఎన్‌ఎం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, ఫార్మాసిస్టులకు నోటీసులు అందజేశారు. బుధవారం విచారణ చేపడతామని తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హత్య!

ప్రజాశక్తి-తెర్లాం (విజయనగరం)

విజయనగరం జిల్లా తెర్లాం మండలం నెమలాం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణ హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..కోనారి ప్రసాద్ (28) అలియాస్ అప్పలనాయుడు బెంగళూరులోని ఐబిఎం కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. మూడు రోజులు క్రితం తన స్వగ్రామమైన నెమలాం వచ్చారు. సోమవారం సాయంత్రం తన తాత గారి గ్రామం బూరిపేట వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయలుదేరారు.

ప్రసాద్ (ఫైల్)

మంగళవారం ఉదయం బూరిపేట - ఎం.బూర్జివలస రహదారిపై శవమై కనిపించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని పరిశీలించారు. మృతుడి తలపై దెబ్బలు ఉండడం, శరీరమంతా రక్తపు మరకలు ఉండడంతో హత్యకు గురైనట్లు నిర్ధారణకు వచ్చారు. హత్యకు గల కారణాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

వేల్పేరులో బర్డ్ ఫ్లూ

- మృతి చెందిన కోళ్ల తొలగింపునకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

పశ్చిమగోదావరి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కేసు వెలుగు చూసింది. తణుకు మండలం వేల్పూరులోని కృష్ణానందం పౌల్ట్రీ నమూనాలను పరీక్షించగా ఎవిఎన్ ఇన్ఫ్లుఎంజా పాజిటివ్‌గా నిర్ధారణయ్యిందని, దీన్ని అరికట్టేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టామని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం పెదఅమిరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కృష్ణానందం పౌల్ట్రీ ఫామ్ నుంచి కిలోమీటర్ ప్రాంతాన్ని ఇన్ఫెక్షన్ జోన్‌గా గుర్తించామని, జోన్‌లో మృతి చెందిన కోళ్లు, పక్షులను పాతిపెట్టాలని ఆదేశించామని తెలిపారు. ఇన్ఫెక్షన్ జోన్‌లోని కోళ్ల ఫారాలను మూడు నెలలపాటు మూసివేస్తామన్నారు. ఇన్ఫెక్షన్ జోన్ నుండి పది కిలోమీటర్ల ప్రాంతాన్ని సర్వేలెన్స్ జోన్‌గా (అలర్ట్ జోన్) గుర్తించామని, 17 గ్రామాలు సర్వేలెన్స్ జోన్‌లో ఉన్నాయని చెప్పారు. ఆరు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వెటర్నరీ డాక్టర్, ఇతర సిబ్బందితో కలిపి 20 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామని, వారి పర్యవేక్షణలో కోళ్ల తొలగింపు, పూడ్చిపెట్టే పనులు సాగుతాయని కలెక్టర్ తెలిపారు.

మిర్చి డబ్బులు ఎగ్గొట్టిన వ్యాపారులు

- రైతుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇద్దరు వ్యాపారులు గుంటూరు మిర్చి యార్డులో రైతుల వద్ద మిర్చి కొనుగోలు చేసి సొమ్ములు ఎగ్గొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధిత రైతులు తెలిపిన వివరాల మేరకు.. రైతుల దగ్గర నుంచి రూ.50 లక్షల మిర్చిని గుంటూరుకు చెందిన విజయ భాస్కర్ ట్రేడర్స్ భాగస్వాములు గోపు శ్రీనివాస్ రెడ్డి, సగిలి కిషోర్ రెడ్డి కొనుగోలు చేశారు. డబ్బులు తర్వాత ఇస్తామని రైతులకు ప్రామిసరీ నోట్లు రాసి ఇచ్చారు. నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదని, డబ్బులు అడిగితే రౌడీల చేత దాడి చేయించారని ఆరోపించారు. వ్యాపారుల లైసెన్సులను రద్దు చేయాలని మిర్చి యార్డు కార్యదర్శి చంద్రిక కార్యాలయం ఎదుట రైతులు నిరసన తెలిపారు. అనంతరం ఆమెకు వినతిపత్రం అందజేశారు. వ్యాపారులపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళనను విరమించారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

- ఇపిఎస్ - 95 పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసిన రిటైర్డ్ కార్మికులకు కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వడంతోపాటు పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని డిఎ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పెన్షనర్లు ధర్నా చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నానుద్దేశించి సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ.. ఇపిఎస్ - 95 పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాకు మద్దతుగా ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. పెన్షనర్‌కు, జీవిత భాగస్వామికి సంపూర్ణ వైద్య సేవలు అందించాలని కోరారు. హయ్యర్ పెన్షన్ ఆప్షన్ దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేసి అర్హులందరికీ గౌరవప్రదమైన జీవితం అందించాలని డిమాండ్ చేశారు. రైల్వే ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ మాట్లాడుతూ కటాఫ్ డేట్ లేకుండా అందరికీ హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌కు అవకాశమివ్వాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఇపిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ధర్నాకు సిఐటియు నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో అశోక్ నగర్‌లోని ఇపిఎస్ కార్యాలయం ముందు ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం పిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు మాట్లాడుతూ.. ఇఎస్ఐ, పిఎఫ్ డబ్బులతో కోట్లాది రూపాయలు వడ్డీ తీసుకుంటున్న ప్రభుత్వం వచ్చిన వడ్డీలో కనీసం 25 శాతం కూడా పెన్షనర్లకు ఇవ్వడంలేదని తెలిపారు.

కర్నూలులో ఇపిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న పెన్షనర్లు

క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ రేషన్ కార్డులు

- ఐటిశాఖ మంత్రి లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

త్వరలో పౌరులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని, తద్వారా పౌరులు రేషన్ పొందే సదుపాయం సులభతరం అవుతుందని ఐటి, ఆర్‌టిజిఎస్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సాప్ గవర్నెన్స్‌లో ఇంటిగ్రేటెడ్ కావాలన్నారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ఆయన వాట్సాప్ గవర్నెన్స్‌పై మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్ని రకాల ధ్రువపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు సీమ్‌లెస్ సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖలన్నీ తమ డేటాను ఆర్‌టిజిఎస్‌లోని డేటాలేక్‌కు అనుసంధానం చేసి సహకారం అందివ్వాలని కోరారు.

వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సాప్‌లోనే ఆలయ దర్శనం, ఆర్జిత సేవలు, వసతి పొందడం వంటి అన్నీ వాట్సాప్‌లో అనుసంధానం అవ్వాలని అధికారులకు లోకేష్ సూచించారు. ఇవన్నీ చేయాలంటే ఆయా శాఖలు తమ ఐటి విభాగాలను సాంకేతికంగా మెరుగుపరుచుకోవడంతో పాటు తమకు సహకారం అందివ్వాలన్నారు. అందరి భాగస్వామ్యం, సహకారంతోనే ఈ ప్రక్రియను విజయవంతం చేయగలుగుతామని తెలిపారు.

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అండగా ఉంటాం

- వైసిపి పంచాయతీరాజ్ విభాగ డైరీ ఆవిష్కరణలో జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అండగా ఉంటామని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైసిపి పంచాయతీరాజ్ విభాగం ప్రచురించిన డైరీని మంగళవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్య స్థాపనకు గతంలో వైసిపి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని తెలిపారు. స్థానిక సంస్థల బలోపేతంతోపాటు ఆర్థికంగా వాటిని స్వయం సమృద్ధిగా చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులపై కేసులు పెట్టి వేధించడమే పనిగా పెట్టుకుందని, వాటికి భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వి రవీంద్రారెడ్డి, పేర్ని నాని, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మల్లాది విష్ణు, గడికోట శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదు

- ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి బ్యూరో : గిరిజన హక్కుల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనిపై మంగళవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గిరిజన జాతుల అస్తిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని బలంగా నమ్ముతున్నట్లు అందులో పేర్కొన్నారు. వారికి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని వివరించారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జిఒ నెంబరు 3ను తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దయిందని పేర్కొన్నారు. దాని పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఆస్తులపై హక్కు గిరిజనులకే ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు లేదని, అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందొద్దని గిరిజనులను కోరారు. సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఇదే అంశంపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా వేరొక ప్రకటన చేశారు.

సిఎం ప్రకటనను స్వాగతిస్తున్నాం : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

1/70 చట్టాన్ని కొనసాగిస్తామని, జిఒ నెంబరు మూడు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనను (ఎక్స్) ఆహ్వానిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. దీనిపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇదే అంశంపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి కూడా ప్రకటన చేశారని పేర్కొన్నారు. చట్టాన్ని సవరించాలని స్పీకర్ చేసిన ప్రకటనే ఈ ఆందోళన మొత్తానికి కారణమని ముఖ్యమంత్రి గుర్తించాలని సూచించారు. ఇది ఎవరో దుష్ప్రచారం చేస్తేనో లేదా అపోహలు సృష్టిస్తేనో వచ్చింది కాదని పేర్కొన్నారు. గిరిజన చట్టాలను బలహీనపరిచే ఎలాంటి ప్రకటనలూ రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.

జిఒ నెంబరు మూడును పునరుద్ధరించి వెంటనే స్పెషల్ డిఎస్‌సి నిర్వహించి విద్యావంతులైన గిరిజన యువతలో అశాంతిని తొలగించాలని సిఎంను కోరారు.

2వ రోజు బంద్ విరమిస్తున్నాం

- అసెంబ్లీ సమావేశాల్లో 1/70 చట్టం అమలుపై ప్రభుత్వం ప్రకటన చేయాలి
- ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

1/70 చట్టాన్ని సవరించాలన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ చట్టాన్ని సవరించే ఆలోచన లేదని స్పష్టమైన ప్రకటన చేయడంతో 48 గంటల రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌ను విరమిస్తున్నట్లు ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక మంగళవారం సాయంత్రం తెలిపింది. తొలుత ప్రభుత్వ ఆదేశాలతో అల్లూరి జిల్లా కలెక్టర్ వేదిక నాయకులతో చర్చలు జరిపి ప్రభుత్వ వైఖరిని మీడియా సమక్షంలో తెలియజేశారు. దీంతో, బంద్ విరమిస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం 1/70 చట్టం అమలుపై స్పష్టమైన విధానాన్ని ఈ నెల 24 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తెలపాలని డిమాండ్ చేశారు. అయ్యన్న వ్యాఖ్యలపై అక్కడే సిఎం వివరణ ఇవ్వాలని కోరారు. 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్టును అల్లూరి జిల్లాలో నవయుగ కంపెనీకి కేటాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో 1/70 చట్టం జోలికొస్తే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, నాయకులు పి.అప్పలనర్స, పాడేరు ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వరరాజు, పలువురు ఆదివాసీ, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

రంపచోడవరంలో బంద్ నిర్వహిస్తున్న గిరిజనులు

ఏలూరు జిల్లా బుట్టాయగూడెంలో రోడ్డుపై బైఠాయించిన ఆదివాసీ, గిరిజన, ప్రజాసంఘాల నేతలు

స్తంభించిన మన్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం విధ్వంసం సృష్టించాలనుకుంటే, 1/70 చట్టానికి సవరణ చేస్తానంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అరకులోయలో విద్యార్థులు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. బంద్ నిర్వాహకులు రోడ్లపైనే సహపంక్తి భోజనాలు చేశారు. బంద్‌కు ఎమ్మెల్యే మత్స్యలింగం మద్దతు తెలిపారు. పెదబయలులో జరిగిన బంద్‌లో ఆదివాసీ గిరిజన సంఘం పూర్వ జిల్లా అధ్యక్షులు బొండా సన్నిబాబు, మాజీ ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ పాల్గొన్నారు. హుకుంపేట మండలంలోని రాప సెంటర్ వద్ద భారీగా జరిగే సంత బోసిపోయింది. అనంతగిరి మండలం చిలకల గెడ్డ పంచాయతీ వెంకయ్యపాలెం వద్ద జరిగిన బంద్‌లో సిపిఎం జడ్‌పిటిసి సభ్యులు దీసరి గంగరాజు, రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బంద్‌లో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్య దర్శి బొప్పెన కిరణ్ పాల్గొన్నారు. చింతూరు, కూనవరం, విఆర్.పురం, ఎటపాకల్లోనూ బంద్ జయప్రదమైంది. కూనవరం సెంటర్‌లో బంద్ నిర్వహిస్తున్న పది మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని కొంతసేపటి తర్వాత విడిచిపెట్టారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో వర్తక, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పెట్రోలు బంకులు మూతబడ్డాయి. కుక్కునూరు ప్రధాన సెంటర్లో ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జీలుగుమిల్లిలో ప్రధాన సెంటర్‌లో నిరసన తెలిపారు. వేలేరుపాడు నుండి మేడేపల్లి వరకు మోటారు సైకిల్ ర్యాలీ అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సభ నిర్వహించారు. బుట్టాయగూడెంలో బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో బంద్‌కు మద్దతుగా పార్వతీపురం, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, కొమరాడ, మక్కువ, పాచిపెంట, సాలూరులో బైకు ర్యాలీలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన ర్యాలీ జరిగింది. మందసలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మెళియాపుట్టిలో ర్యాలీ నిర్వహించారు.

మిర్చి యార్డులో రైతుల ధర్నా

- ధరల పతనంపై నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ మంగళవారం గుంటూరు మిర్చి యార్డులో రైతులు ధర్నాకు దిగారు. మిర్చి ధరలు గణనీయంగా పడిపోయాయని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ధర్నాతో వ్యాపార లావాదేవీలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కర్నూలు, కడప, ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి సరుకు తీసుకు వస్తున్నా తమకు గిట్టుబాటు కావడం లేదని, ఒక క్వింటాలు రూ.తొమ్మిది వేల నుంచి రూ.13 వేల లోపు ధరలు వస్తున్నాయన్నారు. గతేడాది ఇదే రోజుల్లో ఒక క్వింటాలు రూ.18 వేల నుంచి రూ.22 వేలు వచ్చిందని, ఈ ఏడాది సగానికి సగం ధర కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ లేదంటూనే వ్యాపారుల సరుకు కొంటున్నారని, కానీ ధరలను మాత్రం భారీగా తగ్గించారని తెలిపారు. రిటైల్ మార్కెట్‌లో మాత్రం ఒక క్వింటాలు రూ.25 వేలు తగ్గడం లేదన్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.


యార్డులో ధర్నా చేస్తున్న మిర్చి రైతులు

భూ ఆధార్‌తో కార్పొరేట్లకే లబ్ధి

- కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భూ ఆధార్ ప్రక్రియ కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేందుకేనని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ప్రభుత్వం ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పంటలకు మద్దతు ధరలు అందడం లేదన్నారు. అన్నదాతా సుఖీభవ పథకంలో రైతులకు ఇవ్వాల్సిన రూ.20 వేలు అందించడానికి ఉత్సాహం చూపని ప్రభుత్వం.. కేంద్రం తీసుకొచ్చిన డిజిటల్ అగ్రిమిషన్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో శరవేగంగా అమలు చేయడానికి సిద్ధమవ్వడాన్ని తప్పుబట్టారు. డిజిటల్ అగ్రిమిషన్ పేరుతో కేంద్రం దేశంలో ఉన్న 11 కోట్ల మందికి పైగా రైతుల వివరాలు డిజిటలైజేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందుకు రూ.2,817 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేసిందని చెప్పారు. దీనివల్ల కార్పొరేట్ శక్తులకు రైతుల సమాచారం అంతా ఇచ్చి సన్నా, చిన్నకారు రైతులు, కౌలు రైతుల భవిష్యత్తుపై గొడ్డలి వేటు వేయడానికి సిద్ధమవుతుందని తెలిపారు. దీంతో భవిష్యత్తులో ఏ పంట ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో వేశారో వివరాలు కార్పొరేట్, మార్కెట్ శక్తులకు స్పష్టంగా తెలుస్తోందని, తద్వారా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వకుండా తొక్కిపెడతారని చెప్పారు. భూ ఆధార్ పొందిన రైతులకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పడాన్ని ఖండించారు. భూములు లేని కౌలు రైతుల గురించి ఈ కార్యక్రమంలో ప్రస్తావనే లేదని, దీంతో వీరంతా సంక్షేమ పథకాలు అందక నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంపై రైతు, కౌలు రైతు సంఘాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులతో విస్తృతమైన చర్చలు జరిపి రైతు, కౌలు రైతులను రక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులు వత్తితే రైతాంగం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఎమ్మెల్యేకి చిక్కిన గంజాయి బ్యాచ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసులకు అప్పగించారు. శ్రీకాకుళం నగరంలోని పొట్టి శ్రీరాములు పెద్ద మార్కెట్‌లో నిరుపయోగంగా ఉన్న మార్కెట్ భవనాలను అధికారులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఆ సమయంలో భవనంపై అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని ఎమ్మెల్యే గుర్తించారు. ఎమ్మెల్యే, ఆయన సెక్యూరిటీ సిబ్బంది వారిని ప్రశ్నించి తనిఖీ చేయగా, వారు గంజాయి సేవిస్తున్నట్టు బయటపడింది. దీంతో ఎమ్మెల్యే శంకర్ ఒకటో పట్టణ పోలీసులకు ఫోన్ చేసి ఇద్దరిని అప్పగించారు. వారిని అదుపులోకి తీసుకొని వారి నుంచి గంజాయి సేవించడానికి వినియోగిస్తున్న బాటిల్, గంజాయి దట్టించిన గొట్టం, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, గంజాయి సేవిస్తున్న యువకులను పట్టుకున్నట్టు ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చినా, కూతవేటు దూరంలో ఉన్న పోలీస్‌స్టేషన్ నుంచి పోలీసులు ఆలస్యంగా రావడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు సూచించారు.

సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

- మంత్రి నిమ్మలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వినతి

ప్రజాశక్తి-పాలకొల్లు (పశ్చిమగోదావరి జిల్లా)

వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు కేటాయించి ఆయా ప్రాంతాల్లో సాగు, తాగు నీరందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. అమరావతి సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘాల నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాయలసీమ ప్రాజెక్టులకు నిధులిస్తామని చెప్పి కేటాయించలేదని తెలిపారు. ప్రాజెక్టుల్లో మైక్రో లెవల్‌లో ఎంత నీరు నిల్వ ఉంటుంది, ఎంత నీటిని వినియోగిస్తున్నారో పూర్తి వివరాలతో ఆడిటింగ్ చేయించాలని కోరారు. ప్రాజెక్టులతోపాటుగా కృష్ణా జలాల కేటాయింపులపై సుప్రీం కోర్టులో ఉన్న కేసులు, సాగు నీటి కేటాయింపులు వంటి వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ.. హంద్రీనీవాకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2650 కోట్లు కేటాయించడంతోనే రాయలసీమకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న విషయం స్పష్టమవుతోందని తెలిపారు.

దేశానికే రోల్ మోడల్‌గా విద్యా విధానం

- పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్యా విధానం దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఉద్యోగులకు పాఠశాల విద్య డైరెక్టర్ వి విజయరామరాజు పిలుపునిచ్చారు. విజయవాడలో సమగ్రశిక్షా ప్రాజెక్టు ఆధ్వర్యాన అన్ని జిల్లాల అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లు (ఎపిసి), సెక్టోరియల్ అధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న అవగాహన సదస్సును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ.. వివిధ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు సకాలంలో ఖర్చు చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తరగతి గది బోధనకు చక్కని ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులున్నారని, వారికి చేయూతనందిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని చెప్పారు. టీచర్ల సీనియార్టీ జాబితాలు సిద్ధం చేసి మూడు విడతల్లో విడుదల చేస్తామన్నారు. అభ్యంతరాలు పరిష్కరించాక పదోన్నతులు ఆన్‌లైన్‌లో పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పునాది దశ నుంచే అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి విద్యాశాఖ, సమగ్రశిక్షా ప్రాజెక్టులోని ప్రతిఒక్కరూ అంకిత భావంతో పని చేయాలన్నారు. కెజిబివిలు, భవిత కేంద్రాలు, ఎండిఎం, ఎస్ఆర్ విద్యార్థి మిత్ర, బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ తదితర కార్యక్రమాల గురించి జిల్లా స్థాయిలో తరచూ ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాల గురించి కొత్తగా చేరిన ఎపిసిలకు వివరించారు. కార్యక్రమంలో సిమ్యాట్ డైరెక్టర్ మస్తానయ్య, సమగ్రశిక్షా ఎఎస్‌పిడిలు ఎంఆర్ ప్రసన్నకుమార్, కె రవీంద్రనాథ్, కెజిబివి కార్యదర్శి డి దేవానందరెడ్డి, శామో అడిషనల్ డైరెక్టర్ కె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైలు కింద పడి దంపతుల ఆత్మహత్య

- ఆర్థిక ఇబ్బందులే కారణం?

ప్రజాశక్తి - ఉంగుటూరు (పశ్చిమగోదావరి జిల్లా)

రైలు కిందపడి దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఏలూరు జిల్లా ఉంగుటూరులో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణ శివార్ల తాళ్లముదునూరుపాడుకు చెందిన తాడి వెంకట రమణారెడ్డి (62), ఆయన భార్య తాడి విమలాదేవి (52) సోమవారం అర్ధరాత్రి ద్విచక్రవాహనంపై ఏలూరు జిల్లా ఉంగుటూరు చేరుకున్నారు. అక్కడ జాతీయ రహదారి పక్కనే మోటారు సైకిల్‌ను నిలిపివేసి సమీపంలోని రైలు పట్టాల పైకి వెళ్లారు. విజయవాడ నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం ఉదయం ట్రాక్‌మ్యాన్ ఇచ్చిన సమాచారంతో సిఐ సోమరాజు, ఎస్ఐ అప్పారావు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా మృతుల వివరాలు సేకరించారు. మృతుడు వెంకట రమణారెడ్డి కలప వ్యాపారం చేసేవారు. తర్వాత పాత ఇనుము వ్యాపారం చేసి కొంతకాలంగా ఇంటి వద్దే ఉంటున్నారు. దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో తల్లి,కుమారుడు మృతి

ప్రజాశక్తి - బద్వేలు

విద్యుదాఘాతంతో తల్లీకుమారుడు మృతి చెందిన ఘటన కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం బి.కోడూరు మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంతపల్లి గ్రామానికి చెందిన గురమ్మకు (60) కుమారుడు జయసుబ్బారెడ్డి (41) ఉన్నారు. గ్రామ సమీపాన ఉన్న తెలుగు గంగ కాలువలోని నీటిని మోటర్ సాయంతో తమ పొలానికి మళ్లించేందుకు జయసుబ్బారెడ్డి వెళ్లారు. మోటారు పనిచేయకపోవడంతో మరమ్మతు చేస్తున్న సమయంలో విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. కుమారుడిని కాపాడే క్రమంలో గురమ్మ కూడా విద్యుదాఘాతానికి గురయ్యారు. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. బి.కోడూరు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విచారం వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పొలాల్లోకి రైతులు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బలవంతపు భూసేకరణ వద్దు

- వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు
- దాడికి యత్నించిన ఆకతాయిలు.. తిప్పి కొట్టిన స్థానికులు

ప్రజాశక్తి - సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం శ్రీసిటీ పరిధిలోని ఇరుగుళం, కొల్లడం, పెద్దిటిపాకం గ్రామాల్లో ప్రభుత్వం 144 ఎకరాల భూమిని పరిశ్రమల కోసం బలవంతంగా సేకరిస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు విమర్శించారు. బలవంతపు భూసేకరణ ఆపి, 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో రైతుసంఘం నాయకులతో కలిసి మంగళవారం ఆయన పర్యటించి గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 55 మంది ఆకతాయిలు శ్రీసిటీ పేరు చెప్పుకుంటూ నాయకులు ఎక్కడికి వెళితే అక్కడకు వచ్చి గ్రామాలకు వెళ్లనీయకుండా అడ్డుకుని దాడి చేసే ప్రయత్నం చేశారు. గ్రామస్తులే వారిని తిప్పి కొట్టారు. అనంతరం మీడియాతో వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇరుగుళం, కొల్లడం, పెద్దేటిపాకం గ్రామాల్లో దాదాపు 144 ఎకరాలను పరిశ్రమల కోసం భూసేకరణ చేస్తున్నట్లు నెలరోజుల క్రితం నోటీసులు ఇచ్చిందన్నారు. కానీ ఇంతవరకూ గ్రామసభలు నిర్వహించలేదన్నారు. ఆంగ్ల పత్రికలో వార్తను ఇచ్చి బలవంతంగా భూములు లాక్కోవడాన్ని ఖండించారు. ఆయా గ్రామాల్లో బలవంతపు భూసేకరణ ఆపాలని, ఒకవేళ భూములను తీసుకుంటే 2013 భూసేకరణ చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని కోరారు. ఆకతాయిలు తమ వద్దకు వచ్చి గ్రామాల్లో ప్రజలను కలవనీకుండా భయభ్రాంతులకు గురిచేసి దాడికి పూనుకోవడం పట్ల ఆగ్రహించారు. దాడికి యత్నించిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో తరతరాలుగా నివసిస్తున్న దళితులు, బిసిలకు ఎకరా, అర ఎకరా మించి ఎవరికీ భూములు లేవని, వ్యవసాయం చేసుకుంటూ గొర్రెలు మేపుకుంటూ జీవనాధారం సాగిస్తున్నారన్నారు. రైతులను, వ్యవసాయ కార్మికులను మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా రైతుసంఘం అధ్యక్షులు దాసరి జనార్ధన్, వ్యకాసం నాయకులు మెలుగు రమేష్, మునస్వామి, కిష్టయ్య పాల్గొన్నారు.

గ్రామస్తుల అభిప్రాయాలను వింటున్న వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

భావ స్వేచ్ఛకు ప్రతీక 'పుస్తకం'

- తిరుపతిలో 'పుస్తక ప్రేమికుల' ర్యాలీ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

'భావస్వేచ్ఛకు ప్రతీక పుస్తకం.. అలాంటి పుస్తకంపై మతోన్మాదులు దాడికి పాల్పడటం అవివేకం.. పుస్తకంపై దాడి తల్లిపై చేసినట్లే' అని పుస్తక ప్రేమికులు వ్యాఖ్యానించారు. తిరుపతి బాలాజీ కాలనీలోని జ్యోతిరావ్‌ఫూలే విగ్రహం నుంచి నాలుగుకాళ్ల మండపం వరకూ పుస్తక ప్రేమికులు, సాహితీప్రియులు, కవులు, రచయితలు 'పుస్తకాలను' చేత పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీవేత్తలు మాట్లాడుతూ.. పుస్తకం తల్లిలాంటిదన్నారు. కొంతమంది మతోన్మాదులు మతం పిచ్చితో విజ్ఞానాన్ని సమాధి చేయాలని చూడడం అవివేకమన్నారు. సమాజంలో ప్రజలు ఏం తినాలి, ఏం చదవాలో నిర్ణయించే మతోన్మాదాన్ని ప్రస్తుత పాలకులు అవలంభించడం బాధాకరమని తెలిపారు. ఏ మతమైనా, ఏ కులమైనా, ఏ ప్రాంతమైనా, ఏ దేశమైనా విజ్ఞానాన్ని పంచేది పుస్తకమేనన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు పుస్తకాలపై దాడి చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ దాడిని ఖండిస్తూ కవులు, రచయితలు, పుస్తక ప్రియులు, సాహితీవేత్తలు, విద్యార్థులు, మేధావులు అందరూ ఐక్యంగా ఇలాంటి నిరసన ప్రదర్శన చేయడం అభినందనీయమన్నారు. విశాలాంధ్రపై దాడిని ముక్త కంఠంతోఖండించారు. ర్యాలీ జ్యోతిరావుపూలే విగ్రహం నుంచి ప్రారంభమై టౌన్‌క్లబ్, ఎన్‌టిఆర్ సర్కిల్, పోలీసు కార్యాలయం, ప్రకాశం రోడ్డు, కృష్ణాపురం ఠాణా, గాంధీ రోడ్డు మీదుగా నాలుగు కాళ్ల మండపం వరకూ సాగింది. ఈ కార్యక్రమంలో సాహితీప్రియులు, కవులు, రచయితలు వాకా ప్రసాద్, సాకం నాగరాజు, రాఘవ శర్మ, ఉమామహేశ్వరరావు, అంజయ్య, కందారపు మురళి, వందవాసి నాగరాజు, సాయి లక్ష్మి, నిర్మల, ప్రొఫెసర్ నరేంద్ర, ఓవి రమణ, ప్రభాకర్, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం చేతబూని ర్యాలీ చేస్తున్న పుస్తక ప్రేమికులు

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: **19-02-2025**, మ॥ గం॥ **03:30** ని॥ల నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	75258735	బి అనిల్‌కుమార్ నాయక్	530100	HDFC బ్యాంక్ లిమిటెడ్ తిరుపతి బ్రాంచ్ (0214)-19-8-180, గ్రౌండ్ ఫ్లోర్, కృష్ణ టవర్స్, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ 517501
2	74663000	పి కుమారస్వామి రెడ్డి	30000	
3	74662883	పితాని వెంకటేష్	86000	HDFC బ్యాంక్ LTD కాకినాడ బ్రాంచ్ (0426) శాఖ -11-1-7, మీనాక్షి మనోర్, రామారావు పేట, 3వ లైన్, ప్రకాశం వీధి, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ - 533004
4	74554746	తంబు యానాదయ్య	36000	HDFC బ్యాంక్ LTD నెల్లూరు బ్రాంచ్ (0473) బ్రాంచ్ - డోర్ నెం. 16-3-207 & 208, రామలింగపురం మెయిన్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003
5	74707069	కుంచం శివనాథ్ రెడ్డి	90155	HDFC బ్యాంక్ LTD, కడప బ్రాంచ్ (0704)-D నెం: 1/725, మానస ఇన్ ఎదురుగా, ఆర్ ఎస్ రోడ్, ద్వారకా నగర్, కడప, ఆంధ్రప్రదేశ్ 516001
6	75614582	బిటి సాయి రాఘవేంద్ర	209000	HDFC బ్యాంక్ LTD అనంతపురం బ్రాంచ్ (0705)-11/165-1, M S మాన్షన్, సుభాష్ రోడ్, మేడా పెట్రోల్ బంక్ ప్రక్కన, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ 515001
7	75521351	వల్లిపా బాలకృష్ణ	120000	
8	73516046	మెగావత్ బాబన్న నాయక్	82000	
9	74576953	ఆకుల బాలరాజు	35000	
10	74692972	బుక్కచెర్ల పల్లవి	30000	
11	74673978	ఎస్ ఉష్మాన్	83000	HDFC బ్యాంక్ LTD కర్నూలు బ్రాంచ్ (0742) D.No. 40/304, కృష్ణ జ్యోత్స్నా కాంప్లెక్స్, భాగ్యనగర్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518002
12	74683303	యనమల శశి కుమార్	50900	HDFC బ్యాంక్ LTD గూడూరు-నెల్లూరు బ్రాంచ్ (0973) శాఖ - SR కాంప్లెక్స్, RTC బస్టాండ్ దగ్గర, షిర్డీ సాయి నగర్, గూడూరు నెల్లూరు జిల్లా, గూడూరు, ఆంధ్రప్రదేశ్ - 524101
13	75361767	ఎన్ కావ్య	82000	HDFC బ్యాంక్ LTD హిందూపూర్ బ్రాంచ్ (0993) శాఖ - 7-7-71, S.V.D. రోడ్, జిల్లా-అనంతపుట్, హిందూపూర్, ఆంధ్రప్రదేశ్ - 551201
14	74555898	యడళ్ల వర లక్ష్మి	75000	HDFC బ్యాంక్ LTD ప్రొద్దుటూరు బ్రాంచ్ (1013)-కృష్ణ ఆర్కేడ్, గాంధీ రోడ్, సుందరాచర్లు క్లబ్ ఎదురుగా, ప్రొద్దుటూరు, ఆంధ్రప్రదేశ్ 516360
15	74595932	థాటి అనంతమ్మ	47000	
16	74679251	గాలం లోకేశ్వరి	38900	
17	74654802	రామిశెట్టి హరిబాబు	122000	HDFC బ్యాంక్ LTD ఒంగోలు బ్రాంచ్ (1023) శాఖ - డోర్ నెం 31-1-67, ARN కాంప్లెక్స్, కర్నూల్ రోడ్, ఒంగోల్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ - 523001
18	74708133	మన్యం విజయబాబు	161000	HDFC బ్యాంక్ LTD చిన్నమిరం బ్రాంచ్ (1033) శాఖ - H. నెం 7-9, JP రోడ్, చిన్నమిరం, భీమవరం పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534204
19	74154297	చుక్కలూరు రవికుమార్	52000	HDFC బ్యాంక్ LTD తాడిపత్రి బ్రాంచ్ (1622) శాఖ - నం.15-687-1, బుగ్గయ్య కాంపౌండ్, తాడిపత్రి, తాడిపత్రి, ఆంధ్రప్రదేశ్ - 515411
20	74245704	షేక్ మహబూబ్ పీరా	45000	
21	75540640	సవర షమంతకుమార్	50000	HDFC బ్యాంక్ LTD కాశీబుగ్గ బ్రాంచ్ (1623) శాఖ - 12-2-179/B, K.T.రోడ్, కాశీబుగ్గ, ఆంధ్రప్రదేశ్ - 532222
22	74504496	నస్రీన్ ముంతాజ్ బేగం	108000	HDFC బ్యాంక్ LTD మచిలీపట్నం బ్రాంచ్ (1632) శాఖ -7-169, రాబర్ట్సన్‌పేట్, జిల్లా-కృష్ణా, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 521001
23	74691868	హెూసూరు సిద్దేష్	55000	HDFC బ్యాంక్ LTD ఆదోని బ్రాంచ్ (1933) శాఖ - నం.15-461, బి.శ్రీ వైష్ణవి దేవి నిలయం, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వెనుక, ఆదోని, ఆంధ్రప్రదేశ్ - 518301
24	74670299	పాటిల్ ప్రవీణ్‌రెడ్డి	200000	HDFC బ్యాంక్ LTD రాయదుర్గ్ బ్రాంచ్ (2025) శాఖ - నం.10-1-136/3, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మీ ప్లాజా, కనేకర్ రోడ్, రాయదుర్గ్, ఆంధ్రప్రదేశ్ - 515865
25	75372602	ఎన్ మహమ్మద్ ముషైద్	189000	
26	74660910	కురుబా పవన్‌కుమార్	155000	
27	74695907	ఈడిగ గంగాధర	100000	
28	74504170	S మణికంత	78300	
29	74594554	వడ్డె మిద్దె గోపాల్	26200	
30	74699741	కదలి వెంకట రమణ	27000	HDFC బ్యాంక్ LTD అమలాపురం బ్రాంచ్ (2119) శాఖ - 3-2-1, కె అగ్రహారం, బ్యాంక్ స్ట్రీట్, అమలాపురం, ఆంధ్రప్రదేశ్ - 533201
31	460919537	మెడిడి శివసత్యబుల్లిబ్	96000	HDFC బ్యాంక్ LTD పెద్దాపురం బ్రాంచ్ (2197) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, 6-1-19, వార్డ్ నెం-3, వెర్జులర్ వారి వీధి, మునిసిపల్ గ్రామం, పెద్దాపురం, ఆంధ్రప్రదేశ్ - 533437
32	74681643	పల్లా సుబ్బారావు	25000	
33	75399270	జాజం చిన్న సుబ్బారావు	94400	HDFC బ్యాంక్ LTD బద్వేల్ బ్రాంచ్ (2275) శాఖ - D.No.8-3-34, మైదుకూరు రోడ్, M.V.పల్లి, గోపవరం మండలం, బద్వేల్, ఆంధ్రప్రదేశ్ - 516227
34	75470361	జాజం చిన్న సుబ్బారావు	58100	
35	74683433	సూరా కాంబిరెడ్డి	37000	
36	74708579	గొల్ల క్రిస్టప్ప	241000	HDFC బ్యాంక్ LTD కళ్యాణదుర్గ్ బ్రాంచ్ (2280) బ్రాంచ్ - 8-231-6, S.No.443/2, S.V.S. రెసిడెన్సీ, అనంతపురం రోడ్, కళ్యాణదుర్గ్, ఆంధ్రప్రదేశ్ - 515761
37	74553327	యెల్లికేరి తిప్పేస్వామి	27000	
38	74668088	ముసునూరు గాయత్రి	267000	HDFC బ్యాంక్ LTD జగ్గయ్యపేట్ బ్రాంచ్ (2367) శాఖ - D.No. 6-836/4, రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా, శ్రీ చైతన్య స్కూల్ క్రింద, కోదాడ్ రోడ్, జగ్గయ్యపేట్, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521175
39	75438893	సెట్టిబత్తిన గణేష్	115000	HDFC బ్యాంక్ LTD మార్కపూర్ బ్రాంచ్ (2381) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, 1 202 P, సందుపేట్ రోడ్, EB ఆఫీస్ ఎదురుగా, మార్కాపూర్, ఆంధ్రప్రదేశ్ - 52331675
40	75324066	బోగిల్లి తులసి రామనవీన్	49600	HDFC బ్యాంక్ LTD తుని బ్రాంచ్ (2389) శాఖ -హెూనెం 8-11-7, బెల్లపు స్ట్రీట్, జిల్లా తూర్పు గోదావరి, తుని, ఆంధ్రప్రదేశ్ - 533401
41	74611138	మహ్మద్ నజురుద్దీన్	109000	HDFC బ్యాంక్ LTD కృష్ణానగర్-విజయవాడ బ్రాంచ్ (2413) శాఖ - # 74-1-2, ఆటోనగర్ బస్ టెర్మినల్, కృష్ణానగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520007
42	73588663	జూటూరి నాగ లక్ష్మి	40000	
43	75592661	టి పురుషోత్తం	623000	HDFC బ్యాంక్ LTD మదనపల్లి బ్రాంచ్ (2435) శాఖ - 14-2-5,హెూ1-A, C T M రోడ్, మదనపల్లి, ఆంధ్రప్రదేశ్ - 517325
44	74808972	జె సుబ్రహ్మణ్యం	118744	HDFC బ్యాంక్ LTD శ్రీకాళహస్తి బ్రాంచ్ (2436) శాఖ - D నెం-7/653 మరియు 7/648, RTC బస్టాండ్ రోడ్, శ్రీకాళహస్తి, ఆంధ్రప్రదేశ్ - 517644
45	74704635	నల్లమల దానమయ్య	176000	HDFC బ్యాంక్ LTD యెమ్మిగనూరు బ్రాంచ్ (2438) బ్రాంచ్ - డి నెం: 2112,1/2112, సైట్ నెం: 432, 433, వీవర్స్ కాలనీ, యెమ్మిగనూరు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518360
46	74703479	వంగళ్ల శేషగిరి	101000	HDFC బ్యాంక్ LTD వినుకొండ బ్రాంచ్ (2478) శాఖ - # 27-29, గ్రౌండ్ ఫ్లోర్, లాయర్స్ స్ట్రీట్, కొత్తపేట, వినుకొండ, ఆంధ్రప్రదేశ్ - 522647
47	463959909	దేవరకొండ సాయి కృష్ణాచారి	91000	
48	74678556	బాపట్ల వెంకటపతి	73000	HDFC బ్యాంక్ LTD కావలి బ్రాంచ్ (2513) శాఖ - D. No .8-1-14, Grd. ఫ్లోర్, ట్రంక్ రోడ్, రెవెన్యూ వార్డ్ నం.09, కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు, జిల్లా, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524201
49	75251526	కూరబోతుల చిన్నగంగాధర్	96300	HDFC బ్యాంక్ LTD పీలేరు బ్రాంచ్ (2963) శాఖ - నెం. 1-7-48, తిరుపతి రోడ్, సబ్-ట్రెజరీ ఆఫీస్ దగ్గర, పీలేరు, ఆంధ్రప్రదేశ్ - 517214
50	75221323	ఇనగట్టి చిన్న ఓబులేష్	42000	HDFC బ్యాంక్ LTD గిద్దలూరు బ్రాంచ్ (2993) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, ముబారక్ కాంప్లెక్స్, రాచెర్ల రోడ్, గిద్దలూరు, ఆంధ్రప్రదేశ్ - 523357
51	75386964	కాటుబోయిన సురేష్	38000	HDFC బ్యాంక్ LTD జంగారెడ్డిగూడెం బ్రాంచ్ (3034) శాఖ - అశ్వారావుపేట రోడ్, ప్రసాద్ కాంప్లెక్స్, జంగారెడ్డిగూడెం, ఆంధ్రప్రదేశ్ - 534447
52	74711958	కాకర్లమూడి నాగలక్ష్మి	25000	
53	74684425	తలపుల మారిమన్ షకీర్	168600	HDFC బ్యాంక్ లిమిటెడ్ కదిరి బ్రాంచ్ (3035) బ్రాంచ్ - డి నెం: 1/649, 1వ అంతస్తు, నామా లాడ్జ్, కాలేజ్ రోడ్, కదిరి, ఆంధ్రప్రదేశ్ - 515591
54	75338073	అంబటి తిరుపతి రెడ్డి	94200	HDFC బ్యాంక్ లిమిటెడ్ పొదిలి బ్రాంచ్ (3050) శాఖ - D. నం. 11-377, 1వ అంతస్తు, విశ్వనాథపురం, పొదిలి, ఆంధ్రప్రదేశ్ - 523240
55	74682648	జెండా సూర్యనారాయణ	35000	HDFC బ్యాంక్ లిమిటెడ్ పులివెందుల బ్రాంచ్ (3244) బ్రాంచ్ - 4-11-94-1, అంబకపల్లి రోడ్, గౌతం మోడల్ స్కూల్ పక్కన, పులివెందుల, ఆంధ్రప్రదేశ్ - 516390
56	74659465	ఇందుకూరు నాగభూషణం	25000	
57	74675487	పోచిమిరెడ్డి శివచరణ్ రెడ్డి	25000	
58	75437806	ఇందురుపల్లి వంశీ	119300	HDFC బ్యాంక్ లిమిటెడ్ కోవూరు నెల్లూరు బ్రాంచ్ (3944) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, చావిడివారి వీధి, రైల్వే ఫీడర్స్ రోడ్, కోవూరు, నెల్లూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్ - 524137
59	75306458	ఆర్ సిలంబరసన్	154000	HDFC బ్యాంక్ లిమిటెడ్ తడ బ్రాంచ్ (3955) బ్రాంచ్ - డోర్ నెం. 12-45 (పాతది), డోర్ నెం. 12-54 (కొత్తది), జిఎన్‌టి రోడ్ (హైవే), తడ , తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524401
60	75289548	పిసిని సత్యనారాయణ	148300	HDFC బ్యాంక్ లిమిటెడ్ రణస్తలం బ్రాంచ్ (4002) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, ఎదురుగా. ఎలక్ట్రికల్ ఆఫీస్, Nh-16, మెయిన్ రోడ్, Jr పురం (గ్రామం), రణస్థలం (మండల్), జిల్లా. శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532407
61	75615848	పిసిని సత్యనారాయణ	112000	
62	74708637	సరస్వతి దేవిరెడ్డి	39000	HDFC బ్యాంక్ లిమిటెడ్ DC రోడ్ కడప బ్రాంచ్ (4009) బ్రాంచ్-D నం: 18/360, గ్రౌండ్ ఫ్లోర్, Dc రోడ్, మాచుపల్లి బస్ స్టాండ్ దగ్గర, కడప, ఆంధ్రప్రదేశ్, కడప, ఆంధ్రప్రదేశ్ - 516001
63	74642718	పాలెం భార్గవి	25000	
64	74683593	జలదంకి శ్రీనివాస్	25000	HDFC బ్యాంక్ లిమిటెడ్ వేదయపాలెం-నెల్లూరు బ్రాంచ్ (4189) శాఖ - వల్లి కృష్ణ ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, జ్యోతి నగర్, వేదయపాలెం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524004
65	74659307	బి ప్రత్యూష	45000	HDFC బ్యాంక్ లిమిటెడ్ రామ్ నగర్ అనంతపూర్ బ్రాంచ్ (4246) బ్రాంచ్ - ప్లాట్ నెం 7, LP No 592/83-B, S.No 61, మారుతీ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515001
66	73879480	ఇరగరాజు చెంచు కృష్ణయ్య	35000	
67	75566386	షేక్ బాబు	107000	HDFC బ్యాంక్ లిమిటెడ్ వెంకటగిరి బ్రాంచ్ (4284) బ్రాంచ్ - HDFC బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం - 5-157 & 5-158 /1, మరియు 5-158, అమ్మవారిపేట, రిలయన్స్ స్మార్ట్ బజార్ దగ్గర, రైల్వే స్టేషన్ రోడ్, వెంకటగిరి టౌన్, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524132
68	74691087	నీలకంఠం సతీష్	93000	
69	74603390	జొన్నాదుల బాజ్జీ	29000	
70	75596966	బొల్లిపో ఇందిర	42000	HDFC బ్యాంక్ లిమిటెడ్ కమవరపుకోట బ్రాంచ్ (4518) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, చెక్ పోస్ట్ దగ్గర, ఎదురుగా. IOC పెట్రోల్ బంక్, కమవరపుకోట, జిల్లా. పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534449
71	75470099	పటాన్ షారుఖ్ ఖాన్	335000	HDFC బ్యాంక్ లిమిటెడ్ పోరుమామిళ్ల బ్రాంచ్ (4988) శాఖ - గ్రౌండ్. అంతస్తు, H. నం. 11-297, రంగ సముద్రం, పోరుమామిళ్ల, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్ - 516193
72	74717817	బాసిరెడ్డి వెంకట రమణ	34500	
73	75555387	మజ్జి హరికృష్ణ	107500	HDFC బ్యాంక్ లిమిటెడ్ గజపతినగరం బ్రాంచ్ (5138) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం 12&13, గంగరాజ్ కళామందిర్ ఎదురుగా, పురిటిపెంట న్యూకాలనీ, గజపతినగరం. జిల్లా-విజయనగరం-535270
74	75542971	అల్లు కాలకేశ్వరరావు	81000	HDFC బ్యాంక్ లిమిటెడ్ అన్నవరం దేవస్థానం బ్రాంచ్ (5140) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, 2-139, బుర్ర కథా మాస్టర్, మెయిన్ రోడ్, అన్నవరం, జిల్లా. తూర్పు గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ - 533406
75	74714808	కిరణ్‌కుమార్ లక్కంసాని	202000	HDFC బ్యాంక్ లిమిటెడ్ గుంతకల్ బ్రాంచ్ (5451) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, #146-B, 9/246, DMM గేట్ రోడ్, గుంతకల్, జిల్లా. అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515801
76	75609662	పర్లపల్లి హరేంద్ర రెడ్డి	126000	HDFC బ్యాంక్ లిమిటెడ్ అన్నమయ సర్కిల్ బ్రాంచ్ (5869) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, డోర్ 26-15-27, యూనిట్ నెం 3, శ్రీధర్స్ కృష్ణ టవర్, అన్నమయ సర్కిల్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003
77	75542806	బద్దెల పవన్ తేజ	152000	HDFC బ్యాంక్ లిమిటెడ్ ధర్మవరం బ్రాంచ్ (5886) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, D.No. 423-6, 423-7 & 9/173, తొగట వీధి, ధర్మవరం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515671
78	74697280	వల్లూరు ఆంజనేయులు	117000	HDFC బ్యాంక్ LTD బెతంచెర్ల బ్రాంచ్ (6158)-గ్రౌండ్ ఫ్లోర్, సై నెం. 407/4, H.No. 2-216/1, బేతంచెర్ల, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518599
79	74674513	టంగుటూరి శివశంకర్ రెడ్డి	113000	HDFC బ్యాంక్ LTD జమ్మలమడుగు బ్రాంచ్ (6507) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, H. నం. 11/29, మెయిన్ బజార్, ముద్దనూర్ రోడ్, TNR పెట్రోల్ బంక్ పక్కన, జమ్మలమడుగు, జిల్లా. వైయస్ఆర్ కడప, ఆంధ్రప్రదేశ్ - 516434
80	74686061	ముత్యాల హేమశ్రీ	74600	
81	74587706	ఉతకల్ల విష్ణు తేజ	48500	
82	74591197	కొండా మానేయ్య	21400	HDFC బ్యాంక్ LTD సూళ్లూరుపేట బ్రాంచ్ (6947) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, 8-3-2 81/2, V G S భవనం, పరమేశ్వరి నగర్, సూళ్లూరుపేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524121
83	75445694	గిరిపోగు రాజేశ్వరి	81900	HDFC బ్యాంక్ LTD వెంకట రమణ కాలనీ కర్నూలు బ్రాంచ్ (7055) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.34, ఆర్.ఎస్.నెం.87/1, 87/3%భా%, వార్డ్ నెం. 45, డి.నెం.45/203-ఎ/57, వెంకట రమణ కాలనీ, మెయిన్ రోడ్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా. కర్నూలు, ఆంధ్రప్రదేశ్ - 518004
84	74525176	చికాలే చిరంజీవి	102200	HDFC బ్యాంక్ LTD అత్తిలి బ్రాంచ్ (7452) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం: 4-98/1, కెనాల్ దగ్గర, బస్ స్టాండ్ ఎదురుగా, అత్తిలి, జిల్లా. పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534134
85	74336589	చికాలే చిరంజీవి	93000	
86	74677836	దిరిసాల తారక రాఘవేంద్రరావు	25000	
87	74385009	చికాలే చిరంజీవి	23900	
88	75260093	లేళ్ల శాంతి ప్రియ	74000	HDFC బ్యాంక్ LTD బృందావన్ గార్డెన్స్ బ్రాంచ్ (7606) బ్రాంచ్-గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం: 3-28-18/77/1, 7వ లేన్, రాఘవ్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006
89	75321549	షేక్ జనత్	134000	HDFC బ్యాంక్ LTD బాలాజీ నగర్-నెల్లూరు బ్రాంచ్ (8122) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.27/1/698, ఎస్బిఐ పక్కన, బాలాజీ నగర్, రెవెన్యూ వార్డ్ నెం. 27, మెయిన్ రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524002
90	74684953	కట్టా వేణుగోపాల్	73000	HDFC బ్యాంక్ LTD కైకలూరు బ్రాంచ్ (8149) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, కామినేని VR ప్లాజా, ట్రావెలర్స్ బంగ్లా ఎదురుగా, మెయిన్ రోడ్, కామినేని హాస్పిటల్ పక్కన, కైకలూరు, కైకలూరు, ఆంధ్రప్రదేశ్ - 521333
91	74675471	దుగ్గిరాల ప్రసాదరావు	45000	
92	74685149	కట్టా హమవర్ధన్ గౌడ్	31000	
93	74708774	పాతూరు మనోజ్ కుమార్	92000	HDFC బ్యాంక్ LTD NGO కాలనీ కడప బ్రాంచ్ (8162) శాఖ-గ్రౌండ్ ఫ్లోర్, D.No. 42/109- 6 నుండి 10 వరకు, సై నెం: 91/1 & 752/2, ప్లాట్ నెం. 14, RTC బస్టాండ్ రోడ్, NGO కాలనీ, చిన్న చౌక్, కడప, ఆంధ్రప్రదేశ్ - 516002
94	74517561	మహమ్మద్ షబిలున్నిషా	82000	HDFC బ్యాంక్ LTD పెడన బ్రాంచ్ (8169) శాఖ-మొదటి అంతస్తు, డోర్ నెం: 15/12-13, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా-బజార్ బ్రాంచ్, గుడివాడ రోడ్, మెయిన్ రోడ్, పెడన, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521366
95	75507411	పట్టెల శివసాయి పవన్	94500	HDFC బ్యాంక్ LTD కంకిపాడు-విజయవాడ బ్రాంచ్ (8170) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, D No 2, 103, మెయిన్ రోడ్, J R ప్లాజా, కంకిపాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521151
96	74461200	లావేటి వైకుంటరావు	76000	HDFC బ్యాంక్ LTD పోతినమల్లయపాలెం బ్రాంచ్ (8248) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, D.No. 6-98/7, దుర్గా థియేటర్ దగ్గర, చంద్రంపాలెం, మధురవాడ, జిల్లా. విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530041
97	74705898	మీనుగ రఘు	56000	HDFC బ్యాంక్ LTD ఉరవకొండ బ్రాంచ్ (8380) బ్రాంచ్ - గ్రౌండ్ ఫ్లోర్, బళ్లారి రోడ్, బజాజ్ షోరూమ్ పక్కన, ఉరవకొండ, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ - 515812
98	75343516	గురం బుజ్జి	374000	HDFC బ్యాంక్ LTD శ్రీశైలం బ్రాంచ్ (8689) శాఖ - షాప్ నెం: 44 నుండి 49, 1వ అంతస్తు, శ్రీ సిద్ధ రామప్ప షాపింగ్ కాంప్లెక్స్, శ్రీశైలం, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్ - 518101
99	74049384	గుట్లపల్లి సాయికుమార్	83400	
100	74549726	గుట్లపల్లి సాయికుమార్	78000	
101	74693998	తొగిటి శశికిరణ్	94000	HDFC బ్యాంక్ LTD చింతలపూడి బ్రాంచ్ (9146) శాఖ - గ్రౌండ్ ఫ్లోర్, రత్న షాపింగ్ మాల్, మెయిన్ రోడ్, చింతలపూడి, ఆంధ్రప్రదేశ్ - 534460
102	74677631	పటన్ యకువాలి	60000	
103	75554901	పిన్నిబోయిన వెంకటేశ్వరరావు	56000	
104	75309260	సురాసుర కోటేశ్వర రావు	106400	HDFC బ్యాంక్ లిమిటెడ్, నూనెపల్లి బ్రాంచ్ (9396)-H.No.28/982, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, నూనేపల్లి, నంద్యాల, ఆంధ్రప్రదేశ్ 518501
105	75262040	సురాసుర కోటేశ్వర రావు	101600	
106	74580444	సంధ్యపాకుల ప్రవీణ్	76700	
107	75295183	చంద్ర శేఖర్ జి	2519000	HDFC బ్యాంక్ లిమిటెడ్, తుని బ్రాంచ్ (2389) శాఖ-నెం. 8-11-7, బెల్లాపు వీధి, తూర్పు గోదావరి తుని జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-533401

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. వేలం విలువ మునుపటి రోజు **IBJA** (ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్) ప్రకారం బంగారం ముగింపు ధరపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్, తేది: 12-02-2025

సంపాదకీయం

ఉన్మాద పోకడలు

'సర్వేజనా సుఖినోభవంతు..' అని చెబుతుంటారు. అన్ని మతాలు సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని ప్రబోధించేవే! అయితే మతం పేరు చెబుతూనే పరమత విశ్వాసులపైన, సెక్యులర్ భావాలు కలిగిన వారిపైన తమ మనోభావాలు దెబ్బతింటున్నాయన్న పేరుతో మతోన్మాదుల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోవడం ఆందోళనకరం. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన పుస్తక ప్రదర్శనలపై దాడులు, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడి నివాసానికి వెళ్లి ఆయనపై దాడి చేయడం, బెదిరించడం వంటి పరిణామాలు విద్వేష శక్తుల వీరంగానికి నిదర్శనాలు. గతంలో గోవింద్ పన్సారే, గౌరీ లంకేష్ వంటి హేతువాదులను హత్య చేసిన మతోన్మాద మూకల దుశ్చర్యలు గుర్తుకొస్తున్నాయి.

సంఘ్ పరివార్ కుదుళ్ల నుంచి వచ్చిన సంస్థలు... కొందరు వ్యక్తులు.. మూకదాడులు చేయడం ఉత్తరాదిలో తరచూ కనిపిస్తూ ఉంటుంది. ఈ దుష్ట సంస్కృతిని తెలుగు రాష్ట్రాల్లోనూ విస్తరింపజేసే యత్నాలే ఇటీవలి ఘటనలు. వంద ఆలోచనలు సంఘర్షించనీ.. వెయ్యి భావాలు వికసించనీ... అన్నది లోకోక్తి. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు తనకు నచ్చిన మతాన్ని అనుసరించడానికి, అన్ని మతాలకు చెందిన వారు జీవించడానికి, వారి భావజాలాన్ని ప్రచారం చేసుకోవడానికి, అందులో భాగంగా పుస్తకాలను ప్రచురించడానికి, విక్రయించుకోవడానికి హక్కు ఉంది. అయితే అవి ప్రజాజీవనానికి విఘాతం కలిగించరాదు. హైదరాబాద్‌లో బుక్ ఫెస్టివల్ నిర్వహిస్తుండగా వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్‌పై కొందరు దాడికి తెగబడ్డారు. 'సనాతన ధర్మం'పైనా, తిరుపతి బాలాజీ ఆలయంపై పుస్తకాలను విక్రయించొద్దంటూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. తిరుపతిలో 'పెరియార్ జీవిత చరిత్ర' పుస్తకాన్ని అమ్మవద్దంటూ దాడికి పాల్పడ్డారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రాసిన ద్రౌపది పుస్తకాన్ని అమ్మరాదని గొడవ చేశారు. ప్రముఖ సంస్కర్త త్రిపురనేని రామస్వామి చౌదరి సాహిత్యాన్ని కూడా తూలనాడారు. నెల్లూరు తదితర ప్రాంతాల్లోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. వీటిపై మేధావులు, సాహితీవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సమయంలోనే... హైదరాబాద్ సమీపంలోని ప్రసిద్ధ ఆలయం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సిఎస్ రంగరాజన్‌పై దాడి జరిగింది. 'రామరాజ్యం' పేరుతో సంస్థను స్థాపించిన వీరరాఘవరెడ్డి సుమారు 20 మందిని తీసుకెళ్లి, కస్టడీలోకి తీసుకుంటున్నామంటూ... ఆయనను ఒక చిన్న గదిలో చుట్టుముట్టి పిడిగుద్దులు గుద్దారు. తమ సైన్యంలోకి యువతను రిక్రూట్ చేయాలని, ఆర్థిక వనరులను సమకూర్చాలని దారుణాలకు పాల్పడ్డారని పోలీసులు వెల్లడించారు. అరాచక మూక న్యాయస్థానాలను సైతం కించపరిచింది. ఇటీవల విహెచ్‌పి వారు గన్నవరం సమీపంలో జరిపిన భారీ సభలో డిమాండ్ చేసిన మాదిరిగానే రంగరాజన్, ఆయన తండ్రి ఆలయ వ్యవస్థాపకుడు సౌందర రాజన్ ఆలయాలపై ప్రభుత్వ అజమాయిషీ ఉండకూడదు, ధార్మిక సంస్థలు నడపాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. చిలుకూరు దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకూ కృషి చేశారు. అయినా మతోన్మాదులు దుశ్చర్యకు పాల్పడ్డారు.

మెజారిటీ వాదం పేరుతో మత ఉన్మాదాన్ని పెంచి పోషించే దుశ్చర్యల ఫలితమే ఇది. పుస్తకాలను, సినిమాలను అడ్డుకోవడం, ట్రోల్ చేయడం, రచయితలను, కవులను, మేధావులను కించపరచడంలాంటి దుశ్చర్యలకు తెగబడుతున్నా మీనమేషాలు లెక్కించడం, ప్రత్యక్షంగానో, పరోక్షంగానే సహకరించడం బిజెపి, దాని మిత్రులు అధికారంలో వున్నచోట పరిపాటిగా మారిపోయింది. అటువంటి పరిస్థితి వల్ల అరాచక మూకలు పెచ్చరిల్లుతున్నాయి. రాజ్యాంగంలోని భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించే ఏ చర్య అయినా దుర్మార్గమే! దాన్ని కూకటి వేళ్లతో పెకలించాల్సిందే. తాజా ఘటనను ప్రగతిశీల శక్తులతోపాటు సనాతనవాదిగా మారిన పవన్ కల్యాణ్ సైతం ఖండించారు. ఆయుధాలు పట్టి ఆర్మీలను నడుపుతున్న ఈ అరాచకవాదులను, గోగూండాలను కేంద్రప్రభుత్వం అడ్డుకోకపోగా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అండదండలిస్తోంది? ప్రజాస్వామ్య, అభ్యుదయ సాహిత్యానికి, భావాలకు నెలవైన తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి మతోన్మాద దుశ్చర్యలకు చోటులేదని చాటిచెప్పాలి! ప్రగతికాముకులు, లౌకిక ప్రియులు, శాంతి, సామరస్యాలను కోరుకునే వారందరూ ఒక్క గొంతుతో నిరసించాలి.

మహనీయుల మాట

సమాజం కొద్ది మంది మీద ఆధారపడి నడవదు. లేదా అదృష్టం వల్లనో, విధి ఫలితం వల్లనో నడవదు. పౌరుల చైతన్యపూర్వక కార్యాచరణ వల్ల నడుస్తుంది.

- ఆంటోనియో గ్రాంసీ, ఇటాలియన్ మార్క్సిస్టు తత్వవేత్త, రచయిత.

అంతర్జాతీయం

ట్రంప్ అండ్ కో తీరుతెన్నులు : భారత్‌పై విద్వేషం!



ఎం. కోటేశ్వరరావు

మేక తోలు కప్పుకుంటే పులి చారలు కనిపించవు తప్ప దాని స్వభావం మారుతుందా? నరేంద్ర మోడీని డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఆలింగనాలతో ముంచి తేల్చవచ్చు తప్ప అతగాడి అంతరంగం బయటపడకుండా ఉంటుందా! మన దేశమన్నా, మన పౌరులన్నా విద్వేషం వెళ్లగక్కేవారు అమెరికాలో ఎందరో! వారిలో ఒకడైన మార్కో ఎలెజ్ (25) అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అమెరికా మీడియాను ఆకర్షించాడు. సామాజిక మాధ్యమంలో అతగాడు పెట్టిన పోస్టులలో "భారతీయుల మీద విద్వేషాన్ని సాధారణీకరించండి" అన్నది ఒకటి. శ్వేతజాతి దురహంకారులు ఇలాంటి పోస్టులు పెట్టటం సర్వసాధారణం, ప్రతిదాన్నీ పట్టించుకోనవసరం లేదు. మరి మార్కో ప్రత్యేకత ఏమిటి? అమెరికా అసలైన అధ్యక్షుడిగా అధికారం చెలాయిస్తున్న ఎలన్ మస్క్, ఆంధ్రా అల్లుడు అంటూ మన జనాలు పొంగిపోయిన ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్, చివరిగా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందరూ అతడిని సమర్ధించారు. ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటికి పోతే పిలిచి తిరిగి ఇవ్వాలని చెప్పారు. కొద్ది రోజుల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు వస్తున్నారని వారికి తెలుసు, అయినా భారత్ మీద విద్వేషం వెళ్లగక్కిన వాడిని సమర్ధించటం ఏమిటి? ఇకపోతే, మార్కోను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలా వద్దా అన్న సర్వేలో పాల్గొన్న వేలాది మందిలో 78 శాతం అనుకూలంగా ఓటు వేసినట్లు తెలిసింది. గత పదకొండు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ అమెరికా నేతలతో రాసుకు పూసుకు తిరిగి మన దేశ ప్రతిష్ట, పలుకుబడిని పెంచినట్లు ఊదరగొట్టిన తరువాత అమెరికాలో మన దేశం పట్ల వెల్లడైన తీరు ఇది. ఈ పరిణామం మీద ఆత్మగౌరవం గురించి కబుర్లు చెప్పే కాషాయ దళాలుగానీ, కేంద్ర ప్రభుత్వం గానీ నోరు మెదపలేదు. దీన్ని లొంగుబాటు అనాలా?

మార్కో ఎలెజ్ ఉదంతాన్ని అమెరికాలోని భారతీయ సంతతి వారు జీర్ణించుకోలేకపోతున్నారు. పుండు మీద కారం చల్లినట్లుగా ఎలెజ్‌ను సమర్ధించటంతో మండిపడుతున్నారు. జె.డి వాన్స్ భార్య భారతీయ సంతతికి చెందిన చిలుకూరి ఉష. అందుకే కొందరు జె.డి వాన్స్‌ను ఆంధ్రా అల్లుడని కూడా వర్ణించారు. తనను, భార్యను కూడా తూలనాడినప్పటికీ ఆ పెద్దమనిషి ఎలెజ్‌ను పల్లెత్తుమాట అనకపోగా విమర్శకులు తనను భావోద్వేగాలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఎదురుదాడి చేశాడు. రిపబ్లికన్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు రో ఖన్నా అమెరికన్ ఇండియన్. ఎలెజ్‌ను తిరిగి తీసుకొనే ముందు అతడి చేత క్షమాపణ చెప్పిస్తావా? ఇది మన బిడ్డల కోసం అని వ్యాఖ్యానించాడు. వాన్స్ కబుర్లు చెప్పటం సరే, రోజంతా ఆయన బిడ్డలకు భద్రత ఉంటుంది. ఇంటర్నెట్‌లో వేధింపులకు గురయ్యే అవకాశం ఉన్న భారతీయుల పిల్లల సంగతేమిటి? అంటూ అనేక మంది ప్రశ్నించారు. మార్కో ఎలెజ్‌ను పిలిచి మరీ ఉద్యోగమివ్వటం అంటే జాత్యహంకార, భారత్ వ్యతిరేక శక్తులను బహిరంగంగా ప్రోత్సహించటం తప్ప మరొకటి కాదు. గాయపడిన భారతీయుల మనోభావాలను నరేంద్ర మోడీ పరిగణనలోకి తీసుకుంటారా? డోనాల్డ్ ట్రంప్‌తో ఆలింగనాల్లో అన్నీ మరచిపోతారా?

> 2022 నాటి సమాచారం ప్రకారం అక్కడ కోటీ పది లక్షల మంది అక్రమ వలసదారులు ఉన్నారు. వారిలో 48 లక్షల మంది పక్కనే ఉన్న మెక్సికో వారే. మూడింట రెండు వంతుల మంది మెక్సికో, లాటిన్ అమెరికా దేశాల వారే ఉన్నారు. ఎల్ సాల్వడార్ నుంచి 7.5 లక్షలు, భారత్ 7.25, గౌతమాలా 6.75, హోండురాస్ నుంచి 5.25 లక్షల వంతున ఉన్నారు. ఇలా వచ్చిన వారు వ్యవసాయం, హోటల్, ఇతర చిన్న చిన్న పనులు చేస్తున్నారు. వీరందరూ ఇప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్నారు. వలసదారుల సమస్య ఫెడరల్ ప్రభుత్వానిది. అయితే తమ నేత ట్రంప్ మెప్పు పొందేందుకు రిపబ్లికన్ పార్టీకి చెందిన ఫ్లోరిడా రాష్ట్ర గవర్నర్ (మన ముఖ్యమంత్రి మాదిరి) రాన్ డెశాంటిస్ హడావుడి చేస్తున్నాడు. ఆ రాష్ట్ర శాసన సభ్యులు తనకు సహకరించాలని కోరుతున్నాడు. ట్రంప్ సర్కార్ అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపేందుకు తీసుకున్న కార్యక్రమానికి సహకరించని స్థానిక ఉద్యోగులను ఇంటికి పంపే అధికారం తనకు కావాలని కోరుతున్నాడు.

అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన వారిని వెతికి పట్టుకొని వారి దేశాలకు బలవంతంగా పంపటం ఇప్పటికే ప్రారంభమైంది. నిజానికి ఇది కొత్తేమీ కాదు, గతేడాది అక్రమంగా వలస వచ్చిన 90 వేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి. 2022 నాటి సమాచారం ప్రకారం అక్కడ కోటీ పది లక్షల మంది అక్రమ వలసదారులు ఉన్నారు. వారిలో 48 లక్షల మంది పక్కనే ఉన్న మెక్సికో వారే. మూడింట రెండు వంతుల మంది మెక్సికో, లాటిన్ అమెరికా దేశాల వారే ఉన్నారు. ఎల్ సాల్వడార్ నుంచి 7.5 లక్షలు, భారత్ 7.25, గౌతమాలా 6.75, హోండురాస్ నుంచి 5.25 లక్షల వంతున ఉన్నారు. ఇలా వచ్చిన వారు వ్యవసాయం, హోటల్, ఇతర చిన్న చిన్న పనులు చేస్తున్నారు. వీరందరూ ఇప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్నారు. ఎప్పుడేం జరుగుతుందో తెలియని స్థితి. అయితే వీరితో పని చేయించుకొనే వారికి కూడా సమస్యే. ఒక్కసారిగా వీరంతా లేకపోతే ఏం చేయాలి?

ఇప్పటికే అనేక ప్రాంతాల పొలాల్లో నిలువు మీద ఉన్న పంటలు దెబ్బ తిన్నట్లు వార్తలు వచ్చాయి. వలసదారుల సమస్య ఫెడరల్ ప్రభుత్వానిది, అయితే తమ నేత ట్రంప్ మెప్పు పొందేందుకు రిపబ్లికన్ పార్టీకి చెందిన ఫ్లోరిడా రాష్ట్ర గవర్నర్ (మన ముఖ్యమంత్రి మాదిరి) రాన్ డెశాంటిస్ హడావుడి చేస్తున్నాడు. ఆ రాష్ట్ర శాసన సభ్యులు తనకు సహకరించాలని కోరుతున్నాడు. ట్రంప్ సర్కార్ అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపేందుకు తీసుకున్న కార్యక్రమానికి సహకరించని స్థానిక ఉద్యోగులను ఇంటికి పంపే అధికారం తనకు కావాలని కోరుతున్నాడు. ఫ్లోరిడాలో ఉంటూ విదేశాలకు డబ్బు పంపేవారు వాటి వివరాలను అందచేయాలని, తద్వారా వారి వలస స్థితిని గుర్తించవచ్చంటున్నాడు.

రాన్ డెశాంటిస్ తీరుతెన్నులను చూసి అనేక మంది అపహాస్యం చేస్తున్నారు. కొన్ని చట్టాలను చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు పరిశీలించాలంటూ ఒక జర్నలిస్టు వ్యంగ్యంగా రాసినప్పటికీ అక్రమ వలసదారులను వెనక్కు పంపితే తలెత్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి. ఫ్లోరిడాలో నమోదైన పౌరులకు "పొలాల్లో పనిచేసే స్వేచ్ఛా చట్టం 2025" చేయాలి. తద్వారా పొలాల్లో మిరియాలు, చెరకు, ఇతర పంటలు ఎండి, చెడిపోకుండా ఎలా తీసుకురావాలో పౌరులకు శిక్షణ ఇవ్వాలి. "దేశభక్తులైన ఈ కార్మికులకు" పొలాల్లోకి రాను పోను బస్‌లను ఏర్పాటు చేయాలి, అవసరం ఉన్నా లేకున్నా ప్రతి నాలుగు గంటలకు వారికి ఐదు నిమిషాల పాటు మంచి నీరు తాగేందుకు విరామం ఇవ్వాలి. పని చేసే సమయాల్లో తగిలే దెబ్బలు (వడదెబ్బ లేదా తలెత్తే మానసిక వత్తిడి)తో భూ యజమానులకు ఎలాంటి సంబంధం లేదని పనిచేసే వారు హామీ పత్రం మీద సంతకాలు చేయాలి. ఫ్లోరిడా చొరవలో సహాయకులు అనే పథకం కింద ఇళ్లలో పని చేసే వారికి నైపుణ్యాల శిక్షణ ఇవ్వాలి. హోటళ్ల కార్మికుల కొరత ఎదుర్కొంటున్నపుడు అత్యవసర పని చేసేందుకు సిద్ధంగా ఉండాలి. అతిథేయ రంగంలో వారికి వారం పాటు శిక్షణ ఇవ్వాలి. మరుగుదొడ్ల శుభ్రం చేయటం, పరుపుల మీద దుప్పట్లు వేయటం, కార్పెట్ల మీద ఎలా పడిందో తెలియని మరకలను తుడిచివేయటం వాటిని వారు నేర్చుకోవాలి. ఈ దేశభక్తులైన ఫ్లోరిడియన్లు వలసదారులను పంపివేసినపుడు తలెత్తే కొరత లేకుండా ఆతిథ్య రంగంలో పని చేసేందుకు రాష్ట్ర గవర్నర్ క్లీన్ స్వీప్ రియాక్షన్ ఫోర్సుగా పని చేయాలి. శిక్షణ తరువాత వీరికి ప్రతిష్టాత్మక మాగా (మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా) మెయిడ్ అనే హోదాతో అవార్డు ఇవ్వాలి.

క్లీన్ ప్లేట్ ఫండ్ (కంచాలను శుభ్రం చేసేందుకు నిధి) ఏర్పాటు చేయాలి. రెస్టారెంట్ల నుంచి తొలగించిన వలస కార్మికుల వలన ఏర్పడే కొరత నివారణకు నమోదైన ఫ్లోరిడియన్లకు అంట్లు తోమే సేవలను అప్పగించాలి. రెస్టారెంట్లలో భోంచేసిన వారు తాము తిన్న ప్లేట్లను తామే కడిగితే అలాంటి వారికి బిల్లులో 20 శాతం రాయితీ ఇవ్వాలి. గమనిక కొత్తగా నియమితులైన కార్మికులు తొలగించిన వారి మాదిరి కష్టపడి పని చేస్తారని భావించకూడదు. తొలగించిన ఒక్కొక్క హైతియన్ లేదా గౌతమాల కార్మికుడి స్థానంలో ముగ్గురు అంట్లు తోమే అమెరికన్ పౌరులను నియమించాల్సి రావచ్చంటున్నారు. మామ్మల బెడ్ పాన్ మార్చేందుకు చొరవ పేరుతో సేవా పనికి సిద్ధం కావాలి. అక్రమ వలసదార్లను వెనక్కు పంపటాన్ని పండగ చేసుకుంటూ మంచాల మీద ఉన్న వృద్ధుల సేవకు సిద్ధం కావాలి. వారి పక్క బట్టలు మార్చటంతో పాటు బెడ్‌పాన్‌లు మార్చాలి. వృద్ధులను మంచాల మీదే ఉంచి పక్కలు మార్చడానికి సంబంధించి ఫ్లోరిడా రాష్ట్రం ఇచ్చే నూతన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉద్వేగపరుస్తుంది. ఇంటి ఆవరణలో పెరిగే గడ్డి మొక్కలను సంరక్షించటం, ఎక్కువగా పెరిగిన వాటిని కత్తిరించటం, రాలిన ఆకులను తొలగించటం, ఇంట్లో వంటగది, బాత్‌రూమ్‌లో మార్పులు, మరమ్మతులు, కప్పుల నుంచి నీరు కారటం వంటి వాటిని కూడా స్వయంగా చేసుకుంటూ ఎంతో ఆనందాన్ని పొందవచ్చని మీరెప్పుడైనా అసలు ఊహించారా, ఇప్పుడు అలాంటి సదవకాశం వచ్చింది. ఈ క్రమంలో నిబంధనలను అతిక్రమించినా ఎలాంటి తనిఖీలు, జరిమానాలు ఉండవు. ఇది ఒక గోడ కూలిన శబ్దం కాదు, స్వేచ్ఛా ధ్వని సంకేతం!

కవనం

దృశ్యం

అరెరే! అదేంటి?
ఇంతలోనే అంత మార్పా?
దేశభక్తుడిని అన్నావు?
దేశం కోసమే నేనున్నా అన్నావు
తీరా దురహంకారి ట్రంప్
దారుణంగా! దుర్మార్గంగా!
హేయంగా! అన్యాయంగా!
సంకెళ్లు బిగించి మరీ
భారత యువతను వదిలేస్తుంటే!
కిక్కురుమనకున్నావు.
ఆవిరైపోయిందా! ఏం?
నీ దేశభక్తి
అగ్రదేశం పేరు వినగానే
పక్షవాతం వచ్చి పడిపోయిందేమో!
అబద్ధాలకోరుల నోరు?
అవకాశం దొరికితే చాలు
నిలువెల్లా కారిపోయే దేశభక్తి
ఇప్పుడు నీరు లేని ఏరులా
చిగురు తొడగని మోడులా
చేష్టలుడిగిన చట్టుబండలా
మౌనం దాల్చింది.
ఎన్నికలొస్తే చాలు
శివాలెత్తిపోయి చిందులు తొక్కే
మత భక్తి తేలు కుట్టిన దొంగలా
నోరు మూసుక్కూర్చుంది.
కుక్కల్ని వేటాడి
వాహనాల్లో కుక్కినట్టు
కోతుల్ని బంధించి
అడవుల్లో విడిచినట్టు
పొట్ట కూటి కోసం అగ్ర దేశంలో
తల దాచుకుంటున్న
భారతీయ యువతను
అమెరికాలో పట్టి
ఇండియాలో కుదేస్తుంటే!
చేవ చచ్చి చోద్యం చూస్తోంది.
అపర దేశభక్త నమో పరివారం.
ఏమైనట్టో! మరి నాటి
"హౌడీ మోడీ" నినాదం?
సామ్రాజ్యవాదం బూట్లు నాకడంలో
అప్పుడూ ఇప్పుడూ మారని తీరిది.
గత జ్ఞాపకాలను తర్కించి చూడు
తెలుస్తుంది చేదు నిజం.
అప్పుడు జాతీయోద్యమం
ఇప్పుడు స్వేచ్ఛాభారతం ...
అప్పుడూ ఇప్పుడూ ఒకే దృశ్యం.

- వి.రాజగోపాల్,
విజయనగరం, సెల్ : 9133084262

జనవాక్యం

దోపిడికి రాచమార్గం ప్రైవేటు వైద్యం

రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేటు ఆసుపత్రుల నిర్వహణ తీరు దోపిడికి నిర్వచనంగా మారుతోంది. చలిజ్వరంతో విశాఖ లోని ఒక మధ్య తరహా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన దంపతులకు షాక్ ట్రీట్మెంట్ ఇచ్చారు వైద్యులు. బాధితురాలికి కనీసం టెంపరేచర్ చూడలేదు. పల్స్ రేటు, బీపీ చూడలేదు. కానీ...ఏకంగా ఎనిమిది రకాల టెస్టులు రాసేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ రాయడమే ఆలస్యం అక్కడున్న నర్సింగ్ స్టాఫ్ త్వరగా రండి, రండి టెస్టులన్నీ త్వరగా చేసేయాలనే రీతిలో హడావిడి చేశారు. డాక్టర్ రాసిన టెస్టులకు లెక్కగట్టి అటుఇటుగా రూ.ఐదారు వేల లోపు అవుతాయన్నారు. జ్వరానికి ఇన్ని టెస్టులా అనే అనుమానం బాధితురాలి భర్తకు కలిగింది. ఏమేం టెస్టులు రాశారోనని అక్కడే ఉన్న మెడికల్ షాప్ అండ్ డయాగ్నోటిక్ సెంటర్ నిర్వాహకులను అడిగారు. వారు మలేరియా టెస్టు, డెంగ్యూ అని మొదలు పెట్టారు. అవి జ్వరానికి సంబంధించినవే కదా అనుకొని అలాగే వింటున్న ఆయనకు మరోసారి షాక్ కొట్టే మాటలు వినపడ్డాయి. ఆ టెస్టులతో పాటు కిడ్నీ టెస్టు సహా మరి కొన్ని ఇతర టెస్టులు కూడా చేయాల్సి ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. తొందరగా ఆ టెస్టులకయ్యే మొత్తాన్ని చెల్లిస్తే వెంటనే పరీక్షలు చేసి రిపోర్టులు ఇచ్చేస్తామన్నారు. బాధితురాలి భర్త కాసేపటికి తేరుకుని డాక్టర్ రాసిన ఆ ప్రిస్క్రిప్షన్ తీసుకొని నేరుగా సదరు డాక్టర్‌ను కలిశారు. జ్వరానికి టెస్టులు చేయదలిస్తే మలేరియా, డెంగ్యూ వరకు అర్థం చేసుకోగలను. కానీ ఇందులో కిడ్నీ టెస్ట్ కూడా చేయాలని ఉందని సిబ్బంది అంటున్నారు. జ్వరానికి, కిడ్నీ టెస్టుకు సంబంధం ఏమిటి, దాని అవసరం ఉందా అని డాక్టర్‌ను సున్నితంగానే ప్రశ్నించారు. ఈ ప్రశ్నతో డాక్టర్ ముఖకవళికల్లో మార్పు వచ్చింది. ఒకరకమైన ఆందోళనా కనిపించింది. కనీసం జ్వరం ఎంత ఉందో చూడకుండా, బీపీ, పల్స్ వివరాలను కూడా ప్రిస్క్రిప్షన్‌లో పేర్కొనకుండా అన్ని టెస్టులు చేయించాలని ఎందుకు రాశారు? అనే పశ్నకు ఈ సమాధానం వచ్చింది ఆయన నుంచి. మా సిబ్బంది ఉదయం నుంచి చాలా ఆపరేషన్ల పని ఒత్తిడితో వున్నారు. అందువల్ల జర్వం ఇతరత్రాలేవీ చూడలేదని...ఇప్పటికిప్పుడు ఆ టెస్టులు చేయించాల్సిన అవసరం లేదని అన్నారు. అంతేగాక, మాత్రలు రాసి ఇస్తాను. 5 రోజులు వాడండి. తగ్గకపోతే అపుడు అవసరమైన టెస్టులు చేద్దాం అని ప్యారాసెటమాల్, యాంటీబయాటిక్ మాత్రలు అదే ప్రిస్క్రిప్షన్ లోనే రాసిచ్చి మరో ప్రశ్నకు ఆస్కారం ఇవ్వకుండా అక్కడి నుంచి ఉడాయించారు. ఇదీ పరిస్థితి! ప్రభుత్వం, ఆరోగ్య శాఖ ఇప్పటికైనా కళ్లు తెరిచి...జనాన్ని దోపిడీ చేస్తున్న శక్తుల, ప్రైవేటు ఆసుపత్రుల ఆట కట్టించాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుకుందాం.

- డా॥ సి.ఎన్. క్షేత్రపాల్ రెడ్డి,
సెల్ : 9059837847

సందర్భం

జీవుల పుట్టుకను వివరించిన డార్వినిజం

ఫిబ్రవరి 12 డార్విన్ డే

సంపత్ రమేష్

> జీవ పరిణామానికి ప్రకృతి వరణం కారణమని తిరుగులేని విధంగా నిరూపించాడు డార్విన్. జీవులలో భిన్నత్వం ఉంటుందని, ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లో కూడా భిన్నత్వం ఉంటుందని పేర్కొన్నాడు. సృష్టిలోని పర్యావరణ పరిస్థితులకు అనుకూలమైన లక్షణాలున్న జీవులు బతుకుతాయి. ఆ లక్షణాలను తమ సంతతికి కూడా ఇస్తాయని తన "ప్రకృతి వరణం" అనే సిద్ధాంతంలో పేర్కొన్నాడు. అంటే మనుగడ కోసం జరిగే పోరాటంలో ప్రకృతిని తట్టుకోగల జీవులు బతుకుతాయాని, మిగిలినవన్నీ నశిస్తాయనే సూత్రాన్ని ఆయన చెప్పాడు.

అనంతమైన ఈ విశ్వంలో జీవుల ఆవిర్భావం ఒక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఆ సమయంలో అనేక మంది శాస్త్రవేత్తలు పలు రకాల ఆలోచనలను వెలిబుచ్చారు. కానీ అవి శాస్త్రీయతకు నిలబడలేక పోయాయి. ఈ క్రమంలోనే జీవుల పుట్టుకపై పెద్దఎత్తున చర్చకు దారితీసిన గొప్ప సిద్ధాంతం చార్లెస్ డార్విన్ జీవపరిణామం. ఇది జీవుల పుట్టుక, పూర్వోత్తరాలను ఛేదించడంలో అగ్రభాగాన నిలబడింది. భూమిపై జీవజాల పరిణామ క్రమం ఏ విధంగా జరిగిందనే విషయం మీద పరిశోధనలు చేసి, జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విజ్ఞాన శాస్త్రంలో దీన్ని ఒక మౌలికమైన భావనగా భావిస్తారు.

చార్లెస్ రాబర్ట్ డార్విన్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒక గొప్ప పకృతివాదిగా పేరుపొందాడు. ఆయన 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లాండులో జన్మించాడు. ఈ రోజున ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా డార్విన్ డే జరుపుకుంటారు. పారిశ్రామిక విప్లవ కాలంలో చార్లెస్ డార్విన్ కన్నా ముందు జీవశాస్త్రంలో అనేక నూతన ఆవిష్కరణలు జరిగినాయి. అయినప్పటికి జీవుల పుట్టుక, పరిణామంపై సమగ్రమైన వివరణ ఇవ్వడంలో సఫలం కాలేకపోయారు. తదుపరి వచ్చిన చార్లెస్ డార్విన్...మనిషి కోతి నుంచి వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదనే అంశాన్ని తెర మీదికి తెచ్చాడు. ఇది శాస్త్ర ప్రపంచంలో తీవ్రమైన వాదోపవాదాలకు దారితీసింది. సామాజికంగా, మతపరంగా విపరీతమైన వివాదానికి కూడా దారితీసిందని చెప్పవచ్చు.

జీవ పరిణామం

డార్విన్ సిద్ధాంతం అనేక పరిశోధన, అధ్యయనాలతో రూపుదిద్దుకున్నది. ఊహాత్మక సిద్ధాంతం కాదు. డార్విన్ ప్రకృతి పరిశీలన నిమిత్తం బీగల్ అనే నౌకలో ప్రపంచ యాత్ర చేసి జీవుల భిన్న లక్షణాలపై సమగ్రమైన వివరణ ఇచ్చాడు. ఈ భూమి మీద మానవునితో సహా ఇప్పుడున్న జీవజాతులు యథాతథంగా సృష్టించబడ్డాయన్న వాదనను సవాలు చేశాడు. దీనికి తన జీవ పరిణామ సిద్ధాంతం ఆధారంగా పరిష్కారం చూపాడు. అయితే ఆ నాడు జీవ పరిణామ సిద్ధాంతాన్ని సాంప్రదాయవాదులు తిరస్కరించారు. కానీ డార్విన్ పరిణామ క్రమంలో జీవులు ఆవిర్భవించాయని 'జాతుల ఆవిర్భావం' అనే గ్రంథంలో చెప్పాడు. 1859 నవంబర్ 24న 'జాతుల పుట్టుక' (ది ఆరిజిన్ ఆఫ్ ది స్పీసిస్) అనే గ్రంథాన్ని వెలువరించి సంచలనం సృష్టించాడు. ఇది ప్రపంచంలోకెల్లా అత్యంత ప్రభావవంతమైన పుస్తకంగా గుర్తింపు పొందింది. జీవ పరిణామానికి ప్రకృతి వరణం కారణమని తిరుగులేని విధంగా నిరూపించాడు డార్విన్. జీవులలో భిన్నత్వం ఉంటుందని, ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లో కూడా భిన్నత్వం ఉంటుందని పేర్కొన్నాడు. సృష్టిలోని పర్యావరణ పరిస్థితులకు అనుకూలమైన లక్షణాలున్న జీవులు బతుకుతాయి. ఆ లక్షణాలను తమ సంతతికి కూడా ఇస్తాయని తన "ప్రకృతి వరణం" అనే సిద్ధాంతంలో పేర్కొన్నాడు. అంటే మనుగడ కోసం జరిగే పోరాటంలో ప్రకృతిని తట్టుకోగల జీవులు బతుకుతాయాని, మిగిలినవన్నీ నశిస్తాయనే సూత్రాన్ని ఆయన చెప్పాడు.

డార్వినిజం ప్రాధాన్యత

నాటి మత గ్రంథాలు, సాంప్రదాయవాదులు చార్లెస్ డార్విన్ వాదనను ఎంతగా వ్యతిరేకించినప్పటికీ...జీవుల గురించి అవగాహన చేసుకోవడానికి ఆయన "పరిణామ వాదం" ఎంతగానో దోహదపడింది. మరోవైపు అనేక మంది యువకులు జీవ శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకొని ఆ దిశలో పరిశోధనలు ప్రారంభించడానికి డార్విన్ "నేచురల్ సెలెక్షన్" గ్రంథం స్ఫూర్తినిచ్చింది. అదే విధంగా ఆధునిక జీవ శాస్త్రంలో డార్వినిజం... జీవుల పుట్టుక, పరిణామంపై ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఛేదించడంలో కీలక పాత్ర పోషిస్తూ శాస్త్రీయ ఆలోచనలకు పునాది వేసింది. కానీ భారతదేశంలో కొంత కాలంగా సూడో సైన్స్ మేధావి వర్గం, పాలకవర్గం పలు వేదికల మీద... భారతీయ శాస్త్ర విజ్ఞానంతో పాటు ప్రపంచ శాస్త్ర విజ్ఞానానికి వక్రభాష్యం పలకడం మొదలు పెట్టింది. గతంలో జరిగిన జలంధర్ సైన్స్ కాంగ్రెస్‌లో ఓ ప్రముఖ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ చార్లెస్ డార్విన్ సిద్ధాంతాన్ని మన పురాణాల్లోని "మత్స్యావతారం"గా పేర్కొన్నారు! నాలుగేళ్ల క్రితం కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రిగా వున్న సత్యపాల్ సింగ్ అయితే ఏకంగా డార్విన్ సిద్ధాంతం తప్పని, దాన్ని సైన్స్ పాఠ్య పుస్తకాల నుంచి తొలగించాలని వాచాలత్వాన్ని ప్రదర్శించారు. ఇలాంటి అసత్య, సూడో సైన్స్ వాదనలు ప్రపంచ శాస్త్ర వారసత్వాన్ని అపహాస్యం చేయడం మినహా మరొకటి కాదు. ఇటువంటివి విన్నప్పుడే మన శాస్త్ర ప్రగతి ఎటు పోతున్నదనే సందేహం కలుగుతుంది. మరోవైపు నూతన విద్యా విధానానికి అనుగుణంగా కేంద్ర విద్యాశాఖ పాఠ్యాంశాల తొలగింపు ప్రారంభించింది. మొన్న ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి సిలబస్ నుంచి డార్విన్ జీవపరిణామాల క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడం వివాదంగా మారింది. ఇందుకు అభ్యంతరం తెలుపుతూ 1800 మందికి పైగా శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖలు రాశారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవడానికి డార్విన్ సిద్ధాంతం సెకండరీ స్థాయి పుస్తకాల్లో ఉంచాలని శాస్త్రవేత్తలు కోరారు. డార్విన్ పరిణామ క్రమాన్ని తొలగిస్తే భావి మస్తిష్కాలకు జీవుల పుట్టుక, ఆవిర్భావం గురించి ఏం చెప్పాలనేది ఇప్పుడు ప్రధానమైన ప్రశ్న. దీనికి సైతం దైవత్వాన్ని ముడి పెడతారేమోనని అనుమానం పలువురిలో రేకెత్తుతున్నది.

ప్రకృతికి, జీవులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా నిరూపించి... మానవ సమాజానికి అనువర్తనం చేసిన గొప్ప శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. జీవ పరిణామ సిద్ధాంతాన్ని విద్యార్థుల పాఠ్యాంశంలో భాగం చేసి విస్తృత ప్రాచుర్యం కల్పించాలి. నేటి సాంకేతిక యుగంలో సూడో సైన్స్ వాదనల నుంచి భారత్ బయటపడాలి. శాస్త్ర ప్రగతిని, సైంటిస్టుల సేవలను గుర్తించి, భావి తరాలకు అందించాలి. ప్రశ్నించే తత్వంతో కూడిన పౌర సమాజానికి పునాది వేయాలి. అప్పుడే భారతదేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది.

/ వ్యాసకర్త సెల్ : 7989579428 /

జమ్ములో ఐఇడి పేలుడులో ఇద్దరు సైనికులు మృతి

జమ్మూ : తీవ్రవాదులు అమర్చిన ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఇడి) పేలడంతో ఇద్దరు సైనికులు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. జమ్ములోని అఖ్నూర్ సెక్టార్‌లో భత్తాల్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం 3:50 గంటల సమయంలో సైనికులు గస్తీ నిర్వహిస్తుండగా ఈ దారుణం జరిగింది. ఈ ఘటన తరువాత ఈ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మృతుల్ని, గాయపడిన సైనికులు ఆర్మీలోని వైట్ నైటర్ కార్ప్స్ యూనిట్‌కు చెందిన వారని అధికారులు చెప్పారు.

జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు

పెన్షనర్ల గోడు పట్టదా !

- కేంద్రం తీరుపై ఇపిఎఫ్ పెన్షనర్ల ఆందోళన
- కనీస పెన్షన్ రూ.9 వేలుతోపాటు డిఎ ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పెన్షనర్ల సమస్యల పట్ల అలక్ష్యం తగదని, పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని పెన్షనర్లు డిమాండ్ చేశారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అఖిల భారత ఇపిఎఫ్ పెన్షనర్ల అసోసియేషన్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు ఇవ్వాలని, దీంతో పాటు భత్యంతో భృతి చెల్లించాలని నినదించారు. అలాగే ఇపిఎస్-95 పెన్షనర్లకు హైయ్యర్ పెన్షన్ మంజూరు చేయాలని, పెన్షనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డులు ఇవ్వాలని, రైల్ ప్రయాణంలో రాయితీ ఇవ్వాలని నినదించారు. ఈ ధర్నాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఢిల్లీ, పుదుచ్చేరి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఈ సందర్భంగా పెన్షనర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అతుల్ దిఘే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 75 లక్షల మంది ఇపిఎఫ్ పెన్షనర్లలో 35 లక్షల మందికి కనీస పెన్షన్ రూ.వెయ్యి కూడా పొందని పరిస్థితులు ఉన్నాయని, రూ.వెయ్యితో కాలం గడిచేదెలా అని ప్రశ్నించారు. కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యంతర భృతి (డిఎ) ఇవ్వాలన్నారు. జివో 609ని రద్దు చేయాలని, మొత్తం వేతనానికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ తరువాత జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణించేందుకు వీలుగా రైల్లో రాయితీ కల్పించాలని కోరారు. వైద్య సదుపాయం కల్పించాలని, నిత్యావసర వస్తువుల రేషన్ షాపుల ద్వారా అందించాలని కోరారు. ఇపిఎఫ్ నిధిని ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డి. మోహనన్, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఏపి ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, తెలంగాణ నుండి జనార్ధన్ రెడ్డి, తమిళనాడు నుండి బాబు, ఎపిఎస్‌ఆర్‌టిసి రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రావు, ఆలిండియా ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు ఆర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ దెబ్బకు సెన్సెక్స్ కుదేలు

- వెయ్యి పాయింట్లు పతనం
- రూ.9 లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ కుప్పకూలాయి. అమెరికా అధ్యక్షులు ట్రంప్ టారిఫ్‌ల పెంపుతో వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో దలాల్ స్ట్రీట్ బెంబేలెత్తి పోయింది. ఎఫ్‌ఐఐలు తరలిపోవడం, రూపాయి పతనం, దేశీయంగా ఎలాంటి సానుకూలాంశాలు లేకపోవడంతో ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. మంగళవారం సెషన్‌లో బ్యాంకింగ్, ఆటో, లోహ, ఐటి స్టాక్స్ నేలచూపులు చూడటంతో మార్కెట్లు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1,018 పాయింట్లు లేదా 1.32 శాతం పతనమై 76,293కు దిగజారింది. ఇంట్రాడేలో ఏకంగా 1,281 పాయింట్లు క్షీణించి 76,030.59 కనిష్ట స్థాయిని తాకింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 310 పాయింట్లు లేదా 1.32 శాతం కోల్పోయి 23,071 వద్ద ముగిసింది. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో తీవ్రంగా నష్టపోయాయి. స్మాల్ క్యాప్ 3.40 శాతం, మిడ్‌క్యాప్ 2.88 శాతం చొప్పున పతనమయ్యాయి. రియల్టీ 3.14 శాతం, ఇండస్ట్రియల్ 2.87 శాతం, క్యాపిటల్ గూడ్స్ 2.59 శాతం, లోహ సూచీ 2.23 శాతం చొప్పున నష్టపోయాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.9 లక్షల కోట్లకు పైగా హరించుకుపోయి రూ.408 లక్షల కోట్లకు పరిమితమైంది. ఐదు సెషన్లలో మొత్తంగా రూ.16.97 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్-30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగితా అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. అంతర్జా తీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడింగ్ కాగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద నమోదవుతోంది. గత రెండు నెలల్లో స్మాల్ క్యాప్ స్టాక్స్ 17.5 శాతం పతనమయ్యాయి. 131 సూచీలు 52 వారాల కనిష్ట స్థాయిని తాకాయి.

కృత్రిమ మేధతో సుపరిపాలన

(మొదటిపేజీ తరువాయి)

వాటికి సంబంధించిన ఆందోళనలను కచ్చితంగా మనం పరిష్కరించుకోవాలి' అని ప్రధాని పేర్కొన్నారు. విశ్వాసాన్ని, పారదర్శకతను పెంపొందించేలా ఓపెన్ సోర్స్ ఎఐ వ్యవస్థలను అభివృద్ధిపరుచుకోవాలని ఆకాంక్షించారు. వైద్య రంగానికి చెందిన పారిభాషిక పదాలను ఛేదించి, సులభంగా అర్థం చేసుకునే భాషలో వైద్య ప్రిస్కిప్షన్లను అందచేయగల సత్తా ఎఐకి వుందని మోడీ చెప్పారు. అదే సమయంలో ఎఐకి గల పరిమితులను, వివక్షలను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం వుందని ఆయన స్పష్టం చేశారు.

పేద దేశాల ప్రయోజనాలకు వాడుకోవాలి

అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ముఖ్యంగా ప్రపంచ పేద దేశాల్లో ఇటువంటి పరిస్థితులను సృష్టించడం సుపరిపాలన లక్ష్యమని చెప్పారు. పేద దేశాల్లో సామర్ధ్యాల కొరత వుందని, కంప్యూటర్లు, విద్యుత్, ప్రతిభ, డేటా లేదా ఆర్థిక వనరులు ఇలా పలు రంగాల్లో సరైన స్థాయిలో సామర్థ్యం లేదన్నారు. అటువంటి చోట్ల ఈ కృత్రిమ మేథస్సు వల్ల ప్రయోజనాలు కలగాలన్నారు. ఎఐ సాయంతో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం ఇంకా అనేక రంగాలను మెరుగుపరచడం ద్వారా లక్షలాదిమంది జీవితాల్లో మార్పు తీసుకురావచ్చాన్నారు. సుస్థిరాభివృద్ధిని నెలకొల్పే లక్ష్యాలను సాధించే దిశగా ప్రయాణం సులభతరం, వేగవంతం అవుతుందన్నారు.

సాంకేతికత వల్ల పనితీరు మారుతుంది..

ఎఐ వస్తే ఉద్యోగాలు పోతాయనే భయాందోళనలు ప్రజల్లో తీవ్రంగా నెలకొనడాన్ని ప్రస్తావిస్తూ, సాంకేతికత వల్ల పనేమీ అదృశ్యమై పోదు, కానీ ఆ పనితీరు మారుతుందని చరిత్ర మనకు చెబుతోందన్నారు. కొత్త కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎఐ చాలా వేగంగా విస్తరిస్తోందని, అంతర్జాతీయంగా పరస్పరం ఆధారపడడం కూడా పెరుగుతోందని ఆయన చెప్పారు. అందువల్ల నైపుణ్యాలపై మరింత పెట్టుబడి పెట్టాల్సిన అవసరం వుందన్నారు. అలాగే మన ప్రజలకు వున్న నైపుణ్యాలను మరింత పదును పెట్టుకోవడానికి కూడా కృషి చేయాల్సి వుందన్నారు. ఎఐతో కూడిన భవిష్యత్ కోసం ఈ చర్యలు తప్పనిసరని మోడీ స్పష్టం చేశారు.

భారత్ ముందంజ

కృత్రిమ మేధస్సును అవలంబించడంలో, అలాగే డేటా గోప్యతపై సాంకేతిక-చట్టపరమైన పరిష్కారాలను రూపొందించడంలో భారత్ ముందంజలో వుందన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఎఐ అప్లికేషన్లను అభివృద్ధిపరుస్తున్నామన్నారు. అవసరమైతే భారత్ తన అనుభవాలను, నైపుణ్యాలను పంచుకోవడానికి సిద్ధంగా వుందన్నారు. ఎఐ భవిష్యత్ అంతా ప్రజా శ్రేయస్సుకేనని మోడీ స్పష్టం చేశారు.

'విజన్'తో ముందుకెళ్లండి

(మొదటిపేజీ తరువాయి)

వెళ్తున్నామని చెప్పారు. టెక్నాలజీని వినియోగించుకోవాలని, ప్రతి ఇంటినీ యూనిట్‌గా తీసుకుని ఇల్లు, నీరు, గ్యాస్, టాయిలెట్, ఇంటిపై సోలార్ వంటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీ, చెత్త సేకరణ చేసి హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ గ్రోత్‌రేట్ మైనస్ 2.94లో ఉందని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి పాత పద్ధతుల్లో కాకుండా ఇన్నోవేటివ్‌గా ఆలోచించాలని తెలిపారు. ఆర్థికశాఖపై సమీక్షలో భాగంగా త్వరలోనే మెగా డిఎస్‌సిని ప్రకటించనున్నట్లు సిఎం పేర్కొన్నారు. అలాగే ఉద్యోగులకు జీతాలను ఒకటో తేదీనే చెల్లించేలా చూ డాలని అధికారులను ఆదేశించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు రూ.22,507 కోట్ల పాత బకాయి లను విడుదల చేసి నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రావాల్సిన నిధులను వీలైనంత ఎక్కువగా రాబట్టేందుకు ప్రయత్నించాలన్నారు. ఆర్థికశాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలను ఆ శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్ వివరించారు.

దస్త్రాల పరిష్కారంలో వేగం

దస్త్రాల పరిష్కారంలో కొందరు ఆరు నెలలకుపైగా సమయం తీసుకుంటున్నారని, ఇది ఏ విధంగానూ సమర్థనీయం కాదని, వేగం పెంచాలని సిఎం సూచించారు. కేంద్ర బడ్జెట్‌ను మంత్రులు, అధికారులు అధ్యయనం చేసి నిధులు రాబట్టుకోవడంపై దృష్టి సారించాలని ఆదేశించారు. కేంద్ర బడ్జెట్లో ఒక్కశాతం నిధులు తెచ్చుకున్నా మార్పు చూపించవచ్చని తెలిపారు. మార్చి నెలలోపు అన్ని విభాగాలు ఖర్చులు చేయడంతో పాటు యుసిలు సమర్పించాలని సూచించారు.

వాట్సాప్ ద్వారా 2.64 లక్షల లావాదేవీలు

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండా వాట్సాప్‌లోనే సేవలు అందుబాటులో ఉండేలా చేశామని, దీనివల్ల ఇప్పటి వరకూ 2.64 లక్షల లావాదేవీలు జరిగాయని తెలిపారు. ప్రస్తుతం 161 సేవలు అందిస్తున్నామని, త్వరలో 500 సేవలు అందించే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. ముఖ్యంగా టిటిడి సేవలనూ వాట్సాప్ గవర్నెన్స్‌లోకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు.

రైల్వే, సినిమా టికెట్లూ అందుబాటులో ఉండేలా చూడాలని, దీనికి ఐటి విభాగం చర్యలు తీసుకోవాలని సూచించారు. వాట్సాప్‌లో వారం రోజుల్లో 2,64,555 లావాదేవీలు జరిగాయని, అందులో 1,10,761 ఆర్థిక లావాదేవీలని, సమాచారం కోసం 1,14,119 లావాదేవీలను వినియోగించారని పేర్కొన్నారు. ఇదే అంశాలపై సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి సచివాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మీడియాకు వివరాలు వెల్లడించారు.

అలాగే ప్రణాళిక శాఖపై జరిగిన చర్చ సందర్భంగా క్షేత్రస్థాయి నుంచి విజన్-2047 అమలు జరిగేలా చూడాలని సిఎం చంద్రబాబు నిర్దేశించారు. జిఎస్‌డిపి, తలసరి ఆదాయం అనుకున్న స్థాయిలో పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష కోసం ప్రణాళిక అధికారులు విజన్ డాక్యుమెంట్, సాధారణ ప్రణాళిక నివేదికలు, కలెక్టర్ల సదస్సుకు తయారుచేసిన నివేదికల్లో పొందుపరిచిన గణాంకాలనే ఈసారి కార్యదర్శుల సదస్సుకు కూడా సిద్ధం చేయడం విశేషం.

రాష్ట్ర విభజన సమయం నుంచి తలసరి ఆదాయం వృద్ధిలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలు సమానంగా నిలిచాయని, ఎపి 13.21 శాతం వృద్ధి నమోదు చేయగా, తెలంగాణ 13.37 శాతం వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ఈ రెండు రాష్ట్రాలు జాతీయ తలసరి వృద్ధి (9.75) శాతం కన్నా ఎక్కువ సాధించాయని చెప్పారు. కేంద్రం చెబుతున్న వికసిత్ భారత్‌కు అనుగుణంగానే వికసిత్ ఆంధ్రా సాధనకు అంతా నడుంబిగించాలని సూచించారు.

క్షేత్ర స్థాయి నుంచి..

విజన్‌ను సాధించేందుకుగానూ క్షేత్రస్థాయి వరకు చర్యలు ఉండాలని సిఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో విజన్ కోసం మానిటరింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో ముందుగా ఐదేళ్ల ప్రణాళికలు ఉండాలని సూచించారు. ఈ ప్రణాళికలపై జిల్లా అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.

రూ.11 వేల కోట్లు మంజూరు

- సిఆర్‌డిఎ కమిషనర్‌కు రుణపత్రాలు అందించిన హడ్కో

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి హడ్కో రూ.11 వేల కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. అంగీకార పత్రాలను మంగళవారం హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్ ఎస్ఎం శ్రీనివాస్, కె విజయకుమార్.. సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబును కలిశారు. ఋణ మంజూరు పత్రాలు అందించారు. నాలుగు నెలల్లో దీనికి సంబంధించి అగ్రిమెంటు వ్యవహారాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించిన సంగతి తెలిసిందే.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, సినిమా థియేటర్ రోడ్డు, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా-522619. **2. కామేపల్లి బ్రహ్మానాయుడు,** తండ్రి: లేట్ సుబ్బారావు, డి.నెం. 1-768, పండరీపురం, 10వ లేన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **3. గోరంట్ల అంకమ్మ చౌదరి,** తండ్రి: రాధా కృష్ణమూర్తి, డి.నెం: 1-769, పండరీపురం, 10వ లేన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **4. గొట్టిపాటి రవికుమార్,** తండ్రి: జి.శేషగిరి రావు, ఆర్/ఓ డి.నెం: 1-768, వాటర్ ట్యాంక్ సమీపంలో, పండరీపురం, 9వ లేన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **5. కామేపల్లి పద్మావతి,** భర్త: లేట్ కామేపల్లి, సుబ్బారావు, ఆర్/ఓ డి.నెం: 1-768, వాటర్ ట్యాంక్ సమీపంలో, పండరీపురం, 9వ లేన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **6. గొట్టిపాటి ఝాన్సీ,** భర్త: గొట్టిపాటి రవికుమార్, ఆర్/ఓ డి.నెం: 1-768, వాటర్ ట్యాంక్ సమీపంలో, పండరీపురం, 9వ లేన్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616. **7. కామేపల్లి జ్యోతి,** భర్త: బండారుపల్లి రామకృష్ణ, ఆర్/ఓ ఫ్లాట్ నెం: 203, డి.నెం: 5-87-89, రిషి ఎన్క్లేవ్, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ వెనుక, లక్ష్మీపురం, గుంటూరు-522007.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.21-08-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.01-11-2023** మరియు **తేది.02-11-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.21-08-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఆస్తి-1: (డాక్యుమెంట్ నెం. 1893/2002, తేదీ 02.07.2002). చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తపట్నం, బ్లాక్ నెం.5, ప్లాట్ నెం.93/ఏ, డోర్.నెం.5-378/1లో శిథిలమైన స్థితిలో ఎసి షీట్ రూఫ్ షెడ్‌తో గల సెమీ అర్బన్ నివాస స్థలం భౌతికంగా 152 చ.గ.లు మరియు 242 చ.గ.లు డాక్యుమెంట్ ప్రకారం లేట్ శ్రీమతి కామేపల్లి వీరమ్మ, భర్త: నారాయణ (ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసులు)కు చెందినది. హద్దులు: **తూర్పు:** కామేపల్లి సుబ్బారావు గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ బజార్, **పడమర:** అడ్డంకి కోటేశ్వరమ్మ గారి ఆస్తి, **ఉత్తరం:** శ్రీ పోలిశెట్టి సోమ సుందరం గారి ఆస్తి. **ఆస్తి-2:** చిలకలూరిపేట సబ్‌జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, పారిశ్రామిక భూమి మొత్తం విస్తీర్ణం ఎకరా 34.04 సెంట్లు మరియు ఏసి షీట్ మరియు గాల్వాల్యూమ్ షీట్ రూఫ్‌తో ఉన్న షెడ్లు. **(డాక్యుమెంట్ నెం. 3804/1999, తేది: 10.09.1999), 2ఏ ఐటమ్-1:** డి.నెం. 8-18 మరియు 203/బి2 లో ఎకరా 3.29 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 1.64 సెంట్లు లేట్ కామేపల్లి సుబ్బారావు గాకి పేరున కలదు మరియు హద్దులు: **తూర్పు:** గోల్డెన్ కంపెనీ వారి భూమి, **దక్షిణం:** కె. సుబ్బారావు గారి ఆస్తి (సొంత), **పడమర:** పెంటేల కోటేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం:** మద్ది రాజ్యలక్ష్మి గారి ఆస్తి. (ఈ హద్దుల లోపల ఎకరా 1.64 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 4463/1999, తేది: 29.09.1999), 2బి ఐటమ్-2:** డి.నెం. 8-18 మరియు డి.నెం.207/1సి లో ఎకరా 4.23 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 1.25 సెంట్ల భూమి లేట్ కామేపల్లి సుబ్బారావు గారి పేరున కలదు మరియు హద్దులు: **తూర్పు:** కె. సుబ్బారావు గారి ఆస్తి (సొంత), **దక్షిణం:** కె. సుబ్బారావు గారి ఆస్తి (సొంత), **పడమర:** కామేపల్లి నారాయణ గారి ఆస్తి, **ఉత్తరం:** కామేపల్లి నారాయణ గారి ఆస్తి. (ఈ హద్దుల లోపల ఎకరా 1.27 సెంట్ల భూమి, అక్కడ ఉన్న నిర్మాణాలతో). **(డాక్యుమెంట్ నెం. 4464/1999, తేది: 29.09.1999), 2సి ఐటమ్-3:** డి.నెం. 8-18 మరియు డి.నెం.207/1సి లో ఎకరా 4.23 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 2.11 సెంట్ల భూమి లేట్ కామేపల్లి సుబ్బారావు గారి పేరున కలదు మరియు హద్దులు: **తూర్పు:** మద్ది రాజ్యలక్ష్మి గారి ఆస్తి, **దక్షిణం:** ఎం కోటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర:** కె. వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం:** గంగా కుమారయ్య మరియు ఇతరుల ఆస్తి. (ఈ హద్దుల లోపల ఎకరా 2.11 సెంట్ల భూమి, అక్కడ ఉన్న నిర్మాణాలతో). **(డాక్యుమెంట్ నెం. 4370/2006, తేది: 26.09.2006), 2డి ఐటమ్-4:** డి.నెం.8-18 మరియు డి.నెం.111/3ఏలో ఎకరా 4.76 సెంట్లు, డి.నెం.111/1 లో ఎకరా 0.81 సెంట్ల విస్తీర్ణం, డి.నెం.111/3బి లో ఎకరా 4.15 సెంట్ల విస్తీర్ణం మరియు డి.నెం.111/3సి లో ఎకరా 0.23 సెంట్లు పై నాలుగు నెంబర్లలలో గల ఒక ప్లాట్ ఎకరా 9.95 సెంట్ల విస్తీర్ణ భూమి కంపెనీ మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు దాని హద్దులు: **తూర్పు:** బొల్లినేని బుల్లెమ్మా మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** జి. బల రామయ్య మరియు ఇతరుల భూమి, **పడమర:** యజమానుల ఆస్తి, **ఉత్తరం:** కోలా లక్ష్మిదేవి గారి ఆస్తి. (పై హద్దులలో ఎకరా 9.95 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 4369/2006, తేది: 26.09.2006), 2ఈ ఐటమ్-5:** డి.నెం. 8-18 మరియు డి.నెం. 112/1ఎఫ్, 112/3ఎఫ్, 112/5ఎఫ్ లో ఎకరా 6.07 సెంట్ల విస్తీర్ణం మరియు డి.నెం. 109/1ఏ, 109/1బి మరియు 109/1సి లో ఎకరా 1.20 సెంట్ల విస్తీర్ణం మరియు మొత్తం ఎకరా 7.27 సెంట్ల భూమి కంపెనీ మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. హద్దులు: **తూర్పు:** యజమాని ఆస్తి, **దక్షిణం:** ఆవుల దొడ్డి ఆస్తి, **పడమర:** సర్కార్ డొంక, **ఉత్తరం:** నార్నే వీరయ్య గారి భూమి. (ఈ హద్దుల లోపల ఎకరా 7.27 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 2399/2008, తేది: 02.06.2008), 2ఎఫ్ ఐటమ్-6:** డి.నెం. 8-18 మరియు డి.నెం. 111/3సి లో ఎకరా 4.23 సెంట్ల విస్తీర్ణంలో ఎకరా 2.62 సెంట్ల భూమి కంపెనీ మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. హద్దులు: **తూర్పు:** సొంత భూమి, **దక్షిణం:** కట్ట విజయలక్ష్మి, **పడమర:** సొంత భూమి, **ఉత్తరం:** సొంత భూమి. (ఈ హద్దుల లోపల ఎకరా 2.62 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 2767/2008, తేది: 21.06.2008), 2జి ఐటమ్-7:** డి.నెం. 8-18 మరియు డి.నెం. 110/ఏ3/బి లో ఎకరా 1.75 సెంట్ల భూమి కంపెనీ మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. హద్దులు: **తూర్పు:** సొంత భూమి, **దక్షిణం:** సొంత భూమి, **పడమర:** జి. బలరామయ్య మరియు సొంత భూమి, **ఉత్తరం:** సొంత భూమి. (ఈ హద్దుల లోపల ఎకరా 1.75 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 4964/2006, తేది: 24.10.2006), 2హెచ్ ఐటమ్-8:** డి.నెం. 8-18 మరియు డి.నెం. 110/1/3సి లో ఎకరా 0.16 సెంట్లు మరియు డి.నెం.110/బి/3సిలో ఎకరా 1.22 సెంట్ల విస్తీర్ణం మరియు డి.నెం.110/సి3బిలో ఎకరా 0.36 సెంట్లు కలిపి ఒక ప్లాట్ యొక్క ఎకరా 1.74 సెంట్ల భూమి కంపెనీ మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. హద్దులు: **తూర్పు:** సొంత భూమి, **దక్షిణం:** సొంత భూమి, **పడమర:** గుజ్జర్లపూడి బలరామయ్య గారి భూమి, **ఉత్తరం:** కట్ట జయలక్ష్మి మరియు ఇతరుల భూమి. (ఈ హద్దుల లోపల ఎకరా 1.74 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 2700/2004, తేది: 31.08.2004), 2ఐ ఐటమ్-9:** డి.నెం. 8-18 మరియు డి.నెం. 110/3బి లో ఎకరా 1.74 సెంట్లలలో ఎకరా 1.39 సెంట్ల భూమి కంపెనీ మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. హద్దులు: **తూర్పు:** ఎం. వెంకటేశ్వరరావు గారి భూమి, **దక్షిణం:** విక్రేతల భూమి, **ఉత్తరం:** చల్లా గుండ్ల హరినాథ్ బాబు గారి భూమి, **పడమర:** గంగా కుమారయ్య గారి భూమి (ఈ హద్దుల లోపల ఎకరా 1.39 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 5791/2008, తేది: 25.10.2008), 2జె ఐటమ్-10:** డి.నెం. 8-18 మరియు డి.నెం. 126/బి1 లో ఎకరా 1.28 సెంట్లు, డి.నెం.126/బి2 లో ఎకరా 1.23 సెంట్లు మరియు డి.నెం.126/బి3 లో ఎకరా 1.26 సెంట్లతో కలిపి ఒక ప్లాట్ యొక్క విస్తీర్ణం ఎకరా 3.77 సెంట్ల భూమి మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందినది. హద్దులు: **తూర్పు:** చుండి రంగనాయకులు మరియు మెస్సర్స్ స్వాతి కాటన్ యొక్క భూమి కొంతవరకు, **దక్షిణం:** మెస్సర్స్ స్వాతి కాటన్ యొక్క భూమి, **పడమర:** కోలా లక్ష్మిదేవి, **ఉత్తరం:** మెస్సర్స్ స్వాతి కాటన్ యొక్క భూమి (ఈ హద్దుల లోపల ఎకరా 3.77 సెంట్ల భూమి మాత్రమే). **(డాక్యుమెంట్ నెం. 2481/2008, తేది: 05.06.2008), 2కె ఐటమ్-11:** డి.నెం. 8-18 మరియు డి.నెం. 126/ఏ లో ఎకరా 0.90 సెంట్ల భూమి మెస్సర్స్ ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. హద్దులు: **తూర్పు:** మెస్సర్స్ స్వాతి కాటన్ యొక్క భూమి, **దక్షిణం:** కోలా పోలేశ్వరరావు గారి భూమి, **పడమర:** మెస్సర్స్ స్వాతి కాటన్ యొక్క భూమి, **ఉత్తరం:** కోలా పోలేశ్వరరావు గారి భూమి (ఈ హద్దుల లోపల ఎకరా 0.90 సెంట్ల భూమి మాత్రమే).

తేది: 05-02-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదవబడింది. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, బ్యాంక్ అధీకృత అధికారి స్వాభావిక స్వాధీనం చేసుకొని బకాయి వసూలు చేసుకొనుటకు క్రింద ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు "ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదిన అమ్ముటకు నిర్ణయించడమైనది.

1	**రుణగ్రహీతల వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: చెరుకూరి శకుంతల,** W/o లోకేశ్వరరావు (లేటు), 1. కుమారుడు : చెరుకూరి సత్యనారాయణ S/o చెరుకూరి శకుంతల మరియు లోకేశ్వరరావు (లేటు) 2. తాతినేని రాజశ్రీ, D/o తాతినేని కరుణ కుమారి (లేట్) (మరణించిన చెరుకూరి శకుంతల కుమార్తె, 3. మనవడు : తాతినేని రాజేష్, S/o తాతినేని కరుణ కుమారి (లేట్) (మరణించిన చెరుకూరి శకుంతల కుమార్తె, **డిమాండ్ నోటీసు తేదీ:** 01/08/2023. బకాయి మొత్తం ది.31.07.2023 నాటికి రూ.**31.07.2023/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్‌బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **012213009022**లో. **ఆస్తి వివరణ:-** చెరుకూరి శకుంతల (లేటు) డోర్ నెం.46-4-130B, బెత్లాహెంనగర్, గుణదల, విజయవాడ. అసెస్‌మెంట్ నెం.290602. గుణదల సబ్ రిజిస్ట్రీ కింద గుణదల గ్రామంలోని సర్వే నెం.413/A భాగంలో 207.55 చదరపు గజాల కొండ పోరంబోకేలో డాక్ నంబర్ ఆస్తి ఉంది. **సరిహద్దులు.** తూర్పు:- చెరుకూరి కృష్ణ కుమారి, దక్షిణం:- చెరుకూరి సత్యనారాయణ, పశ్చిమం:- తాతినేని కరుణ కుమారి, ఉత్తరం:- రోడ్డు. **రిజర్వు ధర : రూ. 15,00,000/- (అక్షరాల పదిహేను లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.1,50,000/- (అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.01-03-2025, ఉ॥11:00గం॥లకు.
2	**రుణగ్రహీతల వివరాలు:** ప్రధాన **రుణగ్రహీత: బండికోళ్ల ఆది నారాయణ,** S/o సుబ్బారావు. **2. సహ రుణగ్రహీత:** బండికోళ్ల జ్యోతి స్వరూప, W/o బండికోళ్ల ఆది నారాయణ. **డిమాండ్ నోటీసు తేదీ:** 01/07/2023. బకాయి మొత్తం ది.30.06.2023 నాటికి రూ.**82,22,298/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **012213006042**. **ఆస్తి వివరణ:-** బండికోళ్ల ఆది నారాయణ, డోర్ నెం.48-18-5, నవత ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, నాగార్జుననగర్, గుణదల, విజయవాడ. అసెస్‌మెంట్ నం. 285912. పటమట సబ్ రిజిస్ట్రీ డాక్ నెం.4408/2007 కింద. సర్వే నెం.327/2లో 183.6 చ.గజాలలో RCC భవనం ఉంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, సౌత్:- రోడ్, వెస్ట్:- రోడ్, నార్త్:- పి.శివ కుమారి. **రిజర్వు ధర : రూ. 40,00,000/- (అక్షరాల నలభై లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.4,00,000/- (అక్షరాల నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.12-03-2025, ఉ॥11:00గం॥లకు.

అమ్మకానికి సంబంధించిన సమాచారము కొరకు బ్యాంక్ **www.gandhicub.com** నందు లేదా బ్యాంక్ అధీకృత అధికారిని సంప్రదించగలరు.

ది.11-02-2025 — **సం/- అధీకృత అధికారి**

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola — Enter a better life
కార్పొరేట్ ఆఫీసు చిరునామా : **చోల క్రెస్ట్, సూపర్-బి, సి54 & సి55,4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600 032.**

స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4)(రూల్ 8(1) క్రింద))

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీనాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు (**పేర్లు& చిరునామాలు దిగువ పేర్కొనబడినవి**) లను, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు మరియు సర్వజనులకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి ఇందు పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఇందు దిగువ పేర్కొన్న మొత్తాలును దానిపై వడ్డీతోసహా **మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**కు చార్జ్‌చేయుట ప్రాతిపదికన ఆస్తితో లావాదేవీలు జరుపరాదు. రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర.సం.	రుణగ్రహీతలు పేరు & చిరునామా & రుణఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తాలు	స్వాధీనంచేసుకున్న ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	1. లోన్ ఖాతా నం.: హెచ్ఎల్005విజెఐ000018334, శ్రీ/శ్రీమతి బిపిన్ కుమార్ శర్మ, శ్రీ/శ్రీమతి కిరణ్ శర్మ, ఇరువురి నివాసం : డోర్ నం.13-26, సీతానగరం, తాడెపల్లి, టిడిపి ఆఫీసు రోడ్, గుంటూరు-522501.	25-11-2024	15.11.2024 నాటికి రూ.20,79,683/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై మూడు మాత్రమే)	గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ, తాడెపల్లి మున్సిపల్ ఏరియా, తాడెపల్లి మున్సిపల్ డోర్ నం.72, తాడెపల్లి మున్సిపల్ బ్లాక్ నం.13, డోర్ నం.13-26 సమీపాన, ఈ రోజు అన్ని ఈజిమెంట్ హక్కులతో ఆస్తి 105 చ.గ.లు లేదా 87.79 చ.మీ.ల విస్తీర్ణంతో కవరైనది. **సరిహద్దులు: తూర్పు వైపు:** మహ్మద్ ఆరీఫ్ ఇల్లు-22.6 అ.లు, **దక్షిణం వైపు:** షా మహ్మద్ ఫౌండేషన్-42.0 అ.లు, **పడమర వైపు:** 10 అ.ల వెడల్పు ఉమ్మడి రోడ్డు-22.6 అ.లు, **ఉత్తరం వైపు:** ఇతరులకు విక్రయించిన మేచెర్ల నరసింహారావు సైటు.	స్వాధీనతా ప్రకటన : 07.02.2025

తేది : 07.02.2025 — మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున,
ప్రదేశం : తాడెపల్లి — అధీకృత అధికారి

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Capital & Housing Finance
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం : డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ.
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు- తదుపరి విక్రయం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/రుణ గ్రహీత(లు)/సహ రుణ గ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా - ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (11.02.2025)
లోన్ కోడ్ నెం : M0167793 విజయవాడ (శాఖ), రత్నకుమార్ దేవతోటి (రుణగ్రహీత) హుల్దా దేవతోటి (సహ రుణగ్రహీత 1)	తేది : 20.02.2024, రూ. 23,18,439/- (ఇరవై మూడు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520010, కృష్ణాజిల్లా, విజయవాడ, లబ్బీపేట, బడవపేట, బ్లాక్ నం.2, రెవెన్యూ వార్డు నం.11, మున్సిపల్ వార్డు నం.18, ఎన్.టి.ఎస్.నం.33, డో.నం.37-5/1-8 వద్ద ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం 51.28 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు : వేములపల్లి రాజ్‌కుమార్ ఆస్తి, దక్షిణం : వేపూరి గోపాలరావు ఆస్తి, పడమర : వేములపల్లి సురేష్ కుమార్ ఆస్తి, ఉత్తరం : రోడ్డు.	రూ.18,74,340/- (పద్దెనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల నలభై రూపాయలు మాత్రమే)	రూ.1,87,434/- (ఒక లక్షా ఎనభై ఏడు వేల నాలుగు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)	రూ. 26,36,869/- (ఇరవై ఆరు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 02400007042 విజయవాడ (శాఖ), పూసల వెంకట శేషమ్మ (రుణగ్రహీత)	తేది : 22.02.2022, రూ. 13,62,776/- (పదమూడు లక్షల అరవై రెండు వేల ఏడు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-521108, కృష్ణ, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు గ్రామం, సెయింట్ ఆన్సిస్ స్కూల్ వద్ద, శ్రీ సాయిబాబా నిలయం ఒకటవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎఫ్ ఎఫ్-1 ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై మరియు బాల్కానీ, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : మెట్లకేస్, కారిడార్ తర్వాత ఫ్లాట్ నం.ఎఫ్.ఎఫ్-2	రూ.16,05,600/- (పదహారు లక్షల ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)	రూ.1,60,560/- (ఒక లక్షా అరవై వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే)	రూ. 20,13,849/- (ఇరవై లక్షల పదమూడు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 28.02.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 1.00 గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 27.02.2025, సా॥ 4.00 గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ **www.piramalfinance.com/e-Auction.html** లేదా మా ఇ మెయిల్ **piramal.auction@piramal.com** ను చూడవచ్చును.

రుణగ్రహీత / హామీదారు / తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ & ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.

తేది : 12.02.2025, — సం/- (అధీకృత అధికారి),
ప్రదేశం : విజయవాడ — పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి : +91 44 4564 4000, ఫ్యాక్స్ : +91 44 4564 4022.
IDFC FIRST Bank

అనుబంధం - IV (రూల్ 8(1)
స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3) తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు చెల్లింపు/ రియలైజేషన్ వరకు డిమాండ్ నోటీసులో తేది నుండి డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనం చేసుకున్నారు.

లోన్ అకౌంట్ నంబరు	రుణగ్రహితలు/సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు	తనఖా ఆస్తుల వివరణ	డిమాండ్ నోటీసు: తేది	డిమాండ్ నోటీసు: బకాయి మొత్తం (రూ.)	స్వాధీనత తీసుకున్న తేది మరియు విధానం
103236531	1. కాకి లక్ష్మీ, 2. ఖాకి వెంకటేశ్వరరావు	ఆంధ్రప్రదేశ్-521456, ఎన్.టి.ఆర్.జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలో ఉన్న ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.39/1 లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సైట్ పాత డో.నం.3-80, కొత్త డో.నం.2-70 పరిధి 121 చ.గ.లు. లేదా 101.17 చ.మీ.లు. డాక్యుమెంట్ల నం.167573/2022 క్రింద కవర్ చేయబడి ఉన్న **హద్దులు : తూర్పు** : పంచాయతీ రోడ్డు, పడమర: మంద రాములు ఆస్తి, ఉత్తరం: ఖాకి నరసయ్య ఆస్తి, దక్షిణం: కాట కోటేశ్వరరావు ఆస్తి.	24.08.2024	Rs. 7,66,038.09/-	06.02.2025 లాంఛనప్రాయ స్వాధీనత
112592601	1. రాయల సరళ, 2. రాయల శ్రీనివాసరావు	ఆంధ్రప్రదేశ్-521180, ఎన్.టి.ఆర్. జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రీ అధికార పరిధి, వీరులపాడు మండలం, బొడవాడ గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.44-3ఎ లో ఉన్న ఆర్‌సిసి భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 194.3333 చ.గ.లు.తో బేరింగ్ డో.నం.1-20, మూల్యాంకనం నం.43 మరియు **హద్దులు : తూర్పు** : యరమల సంగిరెడ్డి ఇల్లు, పడమర : మద్దినేని వెంకయ్య సైట్, ఉత్తరం : సేలం ఎస్.శ్రీనివాసరావు ఇల్లు, దక్షిణం : పంచాయతీ సిమెంటు రోడ్డు.	28.08.2024	Rs. 9,88,939.63/-	06.02.2025 లాంఛనప్రాయ స్వాధీనత

ప్రత్యేకించి రుణగ్రహీతలు / సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు రియలైజేషన్/చెల్లింపు వరకు డిమాండ్ నోటీసు తేది నుండి డిమాండ్ నోటీసులో వివరించబడిన మొత్తం, తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి తిరిగి చెల్లించి జరుపవలెను.

తేది : 06.02.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

పెంచిన ధరలతో రూ.100 కోట్లు ఆదాయం : మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : మద్యం దుకాణాలకు 14 శాతం మార్జిన్ పెంపుతో ప్రభుత్వ ఆదాయానికి ఏమాత్రం గండిపడే అవకాశం లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బాటిల్‌పై రూ.10 పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.100 కోట్ల వరకూ ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. సచివాలయంలో పబ్లిసిటీ సెల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మద్యం షాపులకు అత్యధికంగా 90 వేల దరఖాస్తులు వచ్చాయని, తద్వారా ప్రభుత్వానికి రూ.1,800 కోట్లు ఆదాయం లభించిందన్నారు. ఈ ప్రక్రియ మొత్తం కలెక్టర్ల సమక్షంలో నిర్వహించి పారదర్శకంగా షాపులు కేటాయించినట్లు చెప్పారు. కల్లుగీత కార్మికులకు 340 షాపులు కేటాయించామని, ఈ విషయంలో కోర్టుకు వెళ్లిన వారు భంగపడ్డారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఆరు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో షాపులు కేటాయింపు పారదర్శకంగా, ప్రశాంతంగా జరుగుతోందన్నారు. రూ.99లకే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చామని, 12 రకాల పరీక్షలు నిర్వహించిన తదుపరే షాపులకు తరలిస్తున్నామని తెలిపారు. డిపోల నుంచి వచ్చే ఇండెంట్ ఆధారంగా మాత్రమే మద్యం కేటాయింపులు చేస్తున్నామన్నారు. బెల్టు షాపుల విషయంలోనూ ప్రభుత్వం కఠినంగా ఉందని, ట్రాక్ అంట్ ట్రేస్ విధానంలో ప్రతి బాటిల్‌నూ మానిటర్ చేస్తామన్నారు. సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు మంత్రి తెలిపారు.

జాతీయ క్రీడల విజేతలకు శాప్ చైర్మన్ అభినందన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడా పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు సత్తాచాటారని ఎపి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడించారు. మహిళల 200 మీటర్ల అథ్లెటిక్స్‌లో విశాఖపట్నానికి చెందిన క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ ప్రతిభ కనబరిచి పసిడి పతకాన్ని సాధించినట్లు తెలిపారు. మహిళల ట్రామ్పోలిన్ వ్యక్తిగత విభాగంలో కాకినాడకు చెందిన ఎస్‌కె యాసిన్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పసిడి పతకం సాధించినట్లు చెప్పారు.

సామాన్యునిపై కార్పొరేట్ దిగ్గజం

- ఆలపాటి కుటుంబ ఆస్తి రూ.35.75 కోట్లు
- వివాదంలో ఉన్న ఆస్తులు మరో రూ.120 కోట్లు
- పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు ఆస్తులు రూ.1.56 కోట్లు

కెఎస్ లక్ష్మణరావు , ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పోటీ సిట్టింగ్ ఎమ్మెల్సీ, పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు, టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మధ్య జరగనుంది. గుంటూరులో కార్పొరేట్ దిగ్గజంగా పేరొందిన టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు భారీగా ఆస్తులు ఉన్నాయి. ఈ మేరకు ఆస్తుల వివరాలు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. స్థలాలు, పొలాలు, నివాసాలు, వ్యాపార సంస్థల్లో షేర్లు, ఇతర ఆస్తులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేరున రూ.14.79 కోట్లు ఉన్నాయి. ఆయన భార్య మాధవి పేరున రూ.20.96 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్టు చూపారు. అంతేగాక వీరిద్దరి పేరునా మరో రూ.120 కోట్ల విలువైన ఆస్తులు కోర్టు వివాదంలో ఉన్నట్టు పేర్కొన్నారు. పలు కార్పొరేట్ సంస్థలు ఆయన అధీనంలో ఉన్నాయి. ఎన్ఆర్ఐ ఆస్పత్రి, ఎన్ఐఆర్ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలు, గ్రాండ్ నాగార్జున హోటల్, ఎన్ఆర్ఐ అగ్రీ టెక్ వంటి కార్పొరేట్ సంస్థల్లో ఆయనకు, ఆయన భార్యకు షేర్లు ఉన్నాయి. టిడిపిలో దాదాపు 40 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేసిన ఆయనకు గత ఎన్నికల్లో తెనాలి నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడంతో ఈసారి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చింది.

ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చారు. హిందూ కళాశాలలో అధ్యాపకునిగా ఉన్న ఆయన 2007లో ఎమ్మెల్సీగా పోటీ చేసి గెలుపొందారు. ఇప్పటి వరకు మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలిచారు. 14 ఏళ్లుగా ఎమ్మెల్సీగా పనిచేస్తున్న లక్ష్మణరావుకు ఎటువంటి వ్యాపార సంస్థలూ లేవు. ఐదు ఎకరాల పొలం, 620 గజాల స్థలం, ఒక ఇల్లు ఉన్నాయి.

మొత్తం కోటీ 20 లక్షల ఆస్తి, మరో రూ.16 లక్షల బ్యాంకు బాలెన్సు, సొంత నగదు ఉన్నాయి. ఆయన భార్య పేరున మరో రూ.12 లక్షలు మాత్రమే ఉన్నాయి.

రూ.300 కోట్ల విలువైన స్థలాలను అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నాల్గవ తరగతి ఉద్యోగుల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌కు చెందిన రూ.300 కోట్ల విలువైన స్థలాలను అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎపి ఎస్‌సి, ఎస్‌టి రాష్ట్ర సంక్షేమ సంఘం సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు మంగళగిరి టిడిపి కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టిడిపి నేతలు వర్ల రామయ్య, బొల్లినేని రామారావుకు వినతిపత్రం అందజేశారు. నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలానికి చెందిన పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తాను చనిపోయినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి తన భార్యాచెల్లెలు తన ఇంటిని ఆక్రమించుకుని తమపై దౌర్జన్యం చేస్తోందని, అధికారులు విచారించి ఇంటిని కబ్జా కాకుండా విడిపించాలని కోరారు. కడప జిల్లా మైదుకూరు మండలం బ్రాహ్మణ వీధికి చెందిన పి రామారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూసేకరణలో భాగంగా తమ భూమిని ప్రభుత్వం తీసుకుందని అందులో తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా తన తమ్ముళ్లు ఇబ్బంది పెడుతున్నారని, తనను చంపేస్తామని గన్‌పెట్టి బెదిరిస్తున్నారని వాపోయారు.

చిత్తూరు జిల్లా పూతలపట్టు, చింతమాకులపల్లికి చెందిన వి రాకేష్ మాట్లాడుతూ.. మాజీ సైనికులకు జీవనోపాధిలో భాగంగా ప్రభుత్వం స్థలం కేటాయించిందని, అందుకు సంబంధించిన పాస్ పుస్తకాలు ఇచ్చేలోపు మరో వ్యక్తి తనకు కేటాయించిన భూమిని ఆక్రమించుకున్నాడని, అతని నుంచి ఆ భూమిని విడిపించి తనకు కేటాయించాలని గ్రీవెన్స్‌లో అభ్యర్థించారు. నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం మంచాలపల్లికి చెందిన రాజాల తిరుపాలు తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్‌లైన్‌లో తమ పేర్లను తొలగించి వేరొకరి పేర్లు ఎక్కించుకున్నారని, ఈ విషయంపై అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

15 ఏళ్లకు ఫలించిన న్యాయ పోరాటం

- ఎట్టకేలకు ఉద్యోగం సాధించిన అభ్యర్థి

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) తీరుపై చేసిన న్యాయ పోరాటం ఒకటిన్నర దశాబ్దం తర్వాత ఫలించింది. ప్రతిభావంతుడ్ని అడ్డుకోడానికి వీల్లేదని రాష్ట్ర ప్రభుత్వానికి, పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు చెప్పింది. ఎపి పరిపాలన ట్రిబ్యునల్ తీర్పును ప్రభుత్వం, సర్వీస్ కమిషన్ అమలు చేయకపోవడాన్ని తప్పుపట్టింది. ట్రిబ్యునల్ ఆదేశాలను అమలు చేయనందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎపిపిఎస్‌సికి రూ.లక్ష చొప్పున ఖర్చులు చెల్లించాలంది. అందులో లక్ష రూపాయలను పిటిషనర్ సురేష్ కుమార్‌కు, మరో లక్ష రూపాయలను హైకోర్టు న్యాయసేవల కమిటీకి చెల్లించాలంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ఆదేశించింది. కె సురేష్ కుమార్ అనే వ్యక్తిని అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా నియమించాలని ఆదేశించింది. బిసి-డి కేటగిరి కింద పోస్టు ఖాళీగా ఉంటే, 2010లో పరిపాలన ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు మేరకు అదే కేటగిరిలో భర్తీ చేయాలంది. లేని పక్షంలో జనరల్/ఓపెన్ కేటగిరిలోని పోస్టులోనైనా నియమించాలంది. ఇవీ లేకపోతే ఓ సూపర్ న్యూమరీ పోస్టును కల్పించి నియామకం చేయాలని జస్టిస్ రవినాథ్ తిల్హరీ, జస్టిస్ మండవ కిరణ్మయితో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది. ఎపిపిఎస్‌సి 2007లో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. 6 పోస్టులు ఒసి జనరల్, 4 పోస్టులు ఒసి మహిళ అభ్యర్థులకు రిజర్వ్ చేసింది. ప్రకాశం జిల్లా, లక్ష్మీకోట గ్రామానికి చెందిన కె సురేష్ కుమార్ ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారు. జనరల్/ఓపెన్ కేటగిరిలో 660 మార్కులకు గానూ 409 మార్కులు సాధించారు. 2010 మే 25న పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరిట్ జాబితా ప్రకటించింది. అయితే అందులో సురేష్ కుమార్ పేరు లేదు. ముగ్గురు ఒసి మహిళలను సర్వీస్ కమిషన్ ఎంపిక చేసింది. అలాగే జనరల్/ఓపెన్ కేటగిరిలో 33 శాతం కోటా కింద నలుగురు మహిళలను ఎంపిక చేసింది. మొత్తం 10 ఖాళీలకు గానూ ఏడుగురు ఒసి మహిళలను ఎంపిక చేసింది. రిజర్వ్ పోస్టుల్లో నాలుగింటిని మహిళలతో భర్తీ చేశామని, మిగిలినవి ఆరు పోస్టులని, ఇందులో మెరిట్ జాబితాలో పిటిషనర్ సురేష్ కుమార్ 9వ స్థానంలో ఉన్నారని, అందువల్ల ఎంపిక చేయలేదంటూ సర్వీస్ కమిషన్ అతనికి సమాచారం ఇచ్చింది. దీనిపై జరిగిన న్యాయ పోరాటం ఇప్పటికి ఫలించింది.

కోర్టు ఉత్తర్వులంటే లెక్కలేకపోతే ఎలా?

రాష్ట్రంలో పోలీసులకు కోర్టులిచ్చే ఉత్తర్వులపై గౌరవం లేకుండాపోతోందని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అక్రమ నిర్బంధాలపై పోలీస్ స్టేషన్లోని సిసి ఫుటేజీని తమ ముందుంచాలని ఆదేశిస్తే ఆ ఫుటేజీ లేకుండా ఎలా పోతుందని ఆగ్రహించింది. ఇందుకు పోలీసులు చెప్పే కారణాలు నమ్మశక్యంగా లేవంది. సిసి ఫుటేజీలు మాయమైపోతుంటే ఐజి, ఎసిపిలు ఏం చేస్తున్నారని నిలదీసింది. కోతులు కారణంగా సిసిటివి ఎస్ఎంపిఎస్‌లోని సర్క్యూట్ కాలిపోవడం వల్ల సిసి ఫుటేజీ ఇవ్వలేకపోతున్నామన్న పోలీసుల అభ్యర్థనపై ఆగ్రహం వ్యక్తం చేసింది, సర్క్యూట్ కాలిపోవడంతో సిసిటివి ఫుటేజీ రికవరీ చేయడం సాధ్యం కాదంటూ సాంత్రిక టెక్నాలజీస్ చెప్పడంపై ఆగ్రహించింది. కాలిపోయిన సిసిటివి పరికరాలను తామే స్వయంగా పరిశీలిస్తామంది. వాటిని తదుపరి విచారణ నాడు తమ ముందుంచాలని జిల్లా ఎస్‌పిని ఆదేశించింది. పల్నాడు జిల్లా, మాచవరం పోలీస్ స్టేషన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌పై జిల్లా ఎస్‌పి తీసుకున్న చర్యల తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. తన సోదరుడు కటారి గోపిరాజును పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ వేసిన పిటిషన్‌ను వాపస్ తీసుకోవడానికి కారణాలు చెప్పాలని పిటిషనర్ కటారి నాగరాజును ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేస్తూ జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ నూనెపల్లి హరినాథ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

తులసిబాబు బెయిల్ కేసులో తీర్పు వాయిదా

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె రఘురామ కృష్ణరాజు చేసిన ఫిర్యాదు మేరకు గుంటూరు, నగరపాలెం పోలీసులు పెట్టిన కేసులో బెయిల్ ఇవ్వాలంటూ కామేపల్లి తులసిబాబు వేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా పడింది. ఈ నెల 14న తుది ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేసులో మొదటి, రెండో నిందితులుగా ఉన్న పోలీసు అధికారులకు ఇప్పటి వరకు కనీసం నోటీసులు ఇవ్వలేదని తులసిబాబు తరపు సీనియర్ న్యాయవాది కెఎస్ మూర్తి వాదించారు. అరెస్టు అయినందున పిటిషనర్‌కు బెయిల్ ఇవ్వాలని కోరారు. పోలీసుల తరపు సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదిస్తూ, రఘురామరాజును హింసించడంలో తులసిబాబు పాత్ర ఉందన్నారు.

'వైవి విక్రాంత్‌రెడ్డిపై రాజకీయ కక్ష'

కాకినాడ సీ పోర్టు వాటాల బదిలీ వ్యవహారంలో వైవి విక్రాంత్‌రెడ్డిని రాజకీయ కక్షతోనే కేసులో ఇరికించారని సీనియర్ న్యాయవాది టి నిరంజన్‌రెడ్డి హైకోర్టులో వాదించారు. ఫిర్యాదుదారు కర్నాటి వెంకటేశ్వరరావు (కెవి రావు) రాజకీయ దురుద్దేశాలతోనే పిటిషనర్ విక్రాంత్‌రెడ్డిపై సిఐడికి ఫిర్యాదు చేశారన్నారు. మాజీ సిఎం జగన్‌కు బంధువు కాబట్టే విక్రాంత్‌రెడ్డిని టార్గెట్ చేశారన్నారు. న్యాయ సలహాదారులు, ఆడిటర్ల సమక్షంలోనే వాటాల బదిలీ జరిగిందన్నారు. సిఐడి తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనల నిమిత్తం విచారణను ఈ నెల 13కు వాయిదా వేస్తూ జస్టిస్ కొనకంటి శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

పోలీసులకు నోటీసులు

వైసిపి నేత జల్లా సుదర్శన్‌రెడ్డి పట్ల దురుసుగా ప్రవర్తించారనే కేసులో లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సిఐ కొండారెడ్డి, వీరబల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌కు హైకోర్టు నోటీసులిచ్చింది. విచారణను ఈ నెల 25కు వాయిదా వేస్తూ, జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ నూనెపల్లి హరినాథ్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. గత డిసెంబర్‌లో కడప జిల్లా, గాలివీడు ఎంపిడిఒ జవహర్ బాబుపై సుదర్శన్‌రెడ్డి ఇతరులు దాడి చేశారనే కేసు నమోదైంది. రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై ఆయన భార్య అరుణ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. సుదర్శన్‌రెడ్డి న్యాయవాదిగా, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా చేశారని, రాజకీయాల్లోకి వచ్చాక కేసు విచారణ సమయంలో ఆయన కాలర్ పట్టుకున్నారని ఆమె న్యాయవాది వాదించారు.

మహిళలకు రక్షణ కరువు

- వైసిపి అధికార ప్రతినిధి శ్యామల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని వైసిపి అధికార ప్రతినిధి శ్యామల పేర్కొన్నారు. ఆడబిడ్డల జోలికొస్తే తాట తీస్తామన్నవారు ఏమయ్యారని ప్రశ్నించారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్యాయంపై ప్రశ్నించిన ఆడబిడ్డలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. కిరణ్ రాయల్ బాధితురాలు లక్ష్మిని వేధిస్తున్నారని అన్నారు. మూడు రోజుల ముందే జైపూర్ పోలీసులు వస్తున్నారని తెలిపారని, పథకం ప్రకారమే వారితో అరెస్టు చేయించారని అన్నారు. రాష్ట్రంలో అన్యాయంపై ఎవరూ మాట్లాడకూడదనేది కూటమి ప్రభుత్వ లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు.

విఐపిల కోసం 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : విఐపిల భద్రతకు 10 బుల్లెట్ ప్రూఫ్ (టొయోటా ఫార్చ్యూనర్) వాహనాలను ఇంటెలిజెన్స్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జిఓ ఆర్‌టి నెంబరు 255ను మంగళవారం విడుదల చేసింది. ఒక్కో వాహనం ఖరీదు రూ.9 కోట్ల 20 లక్షలుగా ప్రభుత్వం పేర్కొంది.

nidm నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (హోమ్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

ఎన్ఐడిఎమ్ లో యువ నిపుణులను ఆకర్షించడానికి ఇఓఐ

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడిఎమ్) ఒక సంవత్సరం పాటు పూర్తిగా యువ నిపుణుల సేవలను కాంట్రాక్టు ప్రాతిపదికన అందించాలని భావిస్తోంది.

ఆసక్తిగల అభ్యర్థులు వివరణాత్మక ప్రకటన కొరకు ఎన్ఐడిఎమ్‌ల వెబ్‌సైట్ **https://nidm.gov.in** ను సూచించగలరు.

దరఖాస్తుల రసీదు కొరకు చివరి తేది : **21.02.2025**

CBC:19107/11/0036/2425 — కార్యనిర్వాహక డైరెక్టర్, ఎన్ఐడిఎమ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN :L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 I Fax: +91 44 4564 4022
అనుబంధం IV (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
స్థిరాస్తుల యొక్క వివరణ:
[illegible]
తేది :06-02-2025 ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
[illegible]
తేది: 05-02-2025 ప్రదేశము: విజయవాడ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

HDFC BANK — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్డు, విజయవాడ-520010
లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కోసం)
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదివిన అనుబంధం IV ప్రకారం)
ఏదైతే, దిగువసంతకందారు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదివిన సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాల అమలులో కింద పేర్కొన్న కస్టమర్లు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది.
వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి :

కస్టమర్ పేరు	13(2) నోటీసు తేదీ	నోటీసులోని మొత్తం
[illegible]	26/11/2024	Rs. 38,66,644.00/-

[illegible]
తేది : 05-02-2025 ప్రదేశం : విజయవాడ — అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking — సిండికేట్ Syndicate
రాజమండ్రి మెయిన్ బ్రాంచ్ (0642) ఇన్నీస్‌పేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101. ☎ 8331015629
స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, రాజమండ్రి బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): 1. M/s ఉజ్వల హార్వెస్టర్స్ కార్పొరేషన్, 4/343/6, గాదిరెడ్డి నగర్, లాలాచెరువు, రాజమండ్రి-533106. 2. శ్రీ సూరపనేని సురేంద్ర బాబు (మేనేజింగ్ పార్ట్‌నర్/హామీదారు), తండ్రి: శ్రీ రాంబాబు, 1-41, పెదపారుపూడి, కృష్ణా-521263. 3. శ్రీమతి సూరపనేని వెంకట లక్ష్మి తార (పార్ట్‌నర్/హామీదారు), భర్త: సురేంద్ర బాబు, డి.నెం.1-41, పెదపారుపూడి, కృష్ణా-521263. 4. శ్రీమతి. సూరపనేని రాజ్య లక్ష్మి (పార్ట్‌నర్/హామీదారు), 1-74/7/19, ఫేజ్-2, కావూరి హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 5. శ్రీ సూరపనేని వెంకట రమణ బాబు (హామీదారు), డి.నెం.1-74/7/19, వసంత ఎమరాల్డ్ గార్డెన్, మాదాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి-500032 వారు తేది 31-10-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 1,94,47,743/- (అక్షరాల ఒక కోటి తొంభై నాలుగు లక్షల నలభై ఏడు వేల ఏడు వందల నలభై మూడు రూపాయలు) + వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, రాజమండ్రి బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 28-02-2025న "ఎక్కడఎలా ఉన్నది" "అక్కడ అలా" [illegible]
ఇ-వేలం తేది: 28-02-2025, ఉ॥ 02.00 గం.ల నుండి మ॥ 4.00 గం.ల వరకు
[illegible]
రిజర్వు ధర: రూ. 1,03,95,000/- ధరావత్తు సొమ్ము: రూ. 10,39,500/-
[illegible]
తేది: 05-02-2025, ప్రదేశం: రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
[illegible]
తేది: 05-02-2025 ప్రదేశము: విజయవాడ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
[illegible]
తేది: 05-02-2025 ప్రదేశము: విజయవాడ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎఫ్‌డిఐలతో ఎల్ఐసి ఉసురు తీయొద్దు

- వంద శాతం ఎఫ్‌డిఐల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఏజెంట్లకు ఉపాధి రక్షణకు చట్టం చేయాలి
- పార్లమెంట్ మార్చ్‌లో ఎల్ఐసి ఏజెంట్ల డిమాండ్

పార్లమెంట్ మార్చ్ సమావేశంలో మాట్లాడుతున్న తపన్‌సేన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కుటుంబ పోషకుల మరణానంతరం దేశంలోని ఏ కుటుంబమూ వీధిన పడకుండా ఉండేందుకు తాము రక్షణగా ఉంటామంటూ 'వెలుగుతున్న దీపానికి రెండు చేతులు రక్షణ'గా ఉన్న చిహ్నంతో విరాజిల్లుతున్న జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో నిర్వీర్యం చేయవద్దని ఎల్ఐసి ఏజెంట్లు నినదించారు. ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఓఐ) ఆధ్వర్యంలో దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన బీమా ఏజెంట్లు మంగళవారం పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు. వీరి పోరాటానికి ఎంపిలు బికాస్ రంజన్ భట్టాచార్య, జాన్ బ్రిట్టాస్, వి శివదాసన్, ఎ.ఎ రహీం, సిహెచ్ కిరణ్ కుమార్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు ప్రధానకార్యదర్శి తపన్‌సేన్, ఎల్ఐసిఎఓఐ అధ్యక్షులు సుర్జిత్ కుమార్ బోస్ తదితరులు ప్రసంగించారు. ఎల్ఐసిలోకి వంద శాతం ఎఫ్‌డిఐలను ఆహ్వానిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తపన్‌సేన్ డిమాండ్ చేశారు. ఎల్ఐసి ఇప్పుడు కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, దేశాభివృద్ధితో ముడిపిన ఒక రంగంగా అభివృద్ధి చెంది అటు లబ్దిదారుల కుటుంబాలకు చేయూతనందిస్తూ ఇటు దేశ ప్రగతిలోనూ తనదైన ముద్ర వేసిందని, ఇప్పుడు కేంద్రంలోని పెద్దలకు ఈ సోయి కరువై ఎఫ్‌డిఐలకు తలుపులు బార్లా తెరిచారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎల్ఐసి ఏజెంట్లకు ఇచ్చే పాలసీ కమిషన్‌ను పెంచాలన్నారు. 1938లో నిర్ణయించిన 7 శాతం కమిషన్ ఇప్పటికీ ఇస్తున్నారని, దీన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్ఐసి పాలసీ తీసుకోవాలంటే కనీసం రూ.25 వేలు ఉండాలనే విధానం అన్యాయమన్నారు. ఎల్ఐసి, పాలసీదారుల మధ్య లావాదేవీలను ఆదాయపు పన్ను, జిఎస్‌టి నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి వడ్డీ రేట్లను తగ్గించాలని కోరారు. ఏజెంట్లకు ఉపాధి రక్షణ కల్పించడానికి పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిని ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఏజెంట్లకు ఉపాధి భద్రత కల్పించాలి : సుర్జిత్

దేశంలో ఉన్న 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లకు ఉపాధికి భద్రత కల్పించాలని ఎల్ఐసిఎఓఐ అధ్యక్షులు సుర్జిత్ డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి గతంలోనే సిపిఎం ఎంపి బాసుదేవ ఆచార్య పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టారని ఆయన గుర్తు చేశారు. దీనిపై చర్చ చేపట్టి ఆమోదించాలని కోరారు. అలాగే ఎల్ఐసి పాలసీ తీసుకునే వయో పరిమితి 60 ఏళ్ల నుంచి 80 ఏళ్లకు పెంచాలన్నారు. సిఐటియు కోశాధికారి ఎం. సాయిబాబు, కార్యదర్శి కెఎన్ ఉమేష్ మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర కార్మిక సంఘాల ఆందోళనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా పోరాడితేనే, మోడీ సర్కార్ మెడలు వంచగలమని పేర్కొన్నారు. ఎల్ఐసిఓఐ ప్రధాన కార్యదర్శి పిజి దిలీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ మంజునాథ్, అఖిల భారత ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి ఎ సంపత్, ఎవి బెల్లర్మిన్, సోమనాథ్ భట్టాచార్య, ఎం సెల్వరాజ్, ప్రణవ్ శర్మ, మనోరంజన్ సర్కార్, గౌరీనంధి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సావిత్రి, పిఎన్ సుధాకరన్, ఎల్ నరసింహారావు, రవి కుమార్, తెలంగాణకు చెందిన తన్వీర్ కుమార్, రాంనరసయ్య, టి.శ్రీనివాస్, ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నవీన్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాకౌట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పెరోల్ మీద సభకు హాజరైన రషీద్‌ఇంజనీర్

పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో వివిధ అంశాలను ప్రతిపక్షాలు మంగళవారం లేవనెత్తాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం తీరును నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. లోక్‌సభ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు సంస్కృతంలోకి అనువదించడంపై డిఎంకె ఎంపి దయానిధి మారెన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాలు జరుగుతున్న సమయంలో ఈ అంశాన్ని మారెన్ లేవనెత్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. దేశంలో కేవలం 73 వేల మంది సంస్కృతం అని తేలిందని, సంస్కృతం ఎవరికీ అర్థం కాదని అన్నారు. ఇది కేవలం ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో చేస్తున్న పని అని, సంస్కృతంలోకి అనువదించడం వల్ల ప్రజలు కష్టపడి కడుతున్న పన్నులు వృథా అవుతున్నాయని అన్నారు. దీనికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. లోక్‌సభలో కేవలం సంస్కృతమే కాదని, హిందీ సహా పలు భాషల్లో అనువాదం జరుగుతోందని అన్నారు. మీ సమస్య ఏంటో అర్థం కావడం లేదని స్పీకర్ అన్నారు. దీంతో డిఎంకెతో సహా పలు పార్టీల సభ్యులు నినాదాల హోరెత్తించారు. స్పీకర్, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. మరోవైపు రాజ్యసభలోనూ కాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేశారు. రాజ్యాంగం అసలు కాపీలో 22 కీలకమైన అంశాలను కాంగ్రెస్ తొలగించిందని బిజెపి ఎంపి రాధా మోహన్‌దాస్ అగర్వాల్ ఆరోపించారు. దీంతో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారసత్వానికి అవమానమని ఖర్గే అభివర్ణించారు. అలాంటి ప్రకటనలను అనుమతించినందుకు రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖర్‌ను విమర్శించారు. 'నేను రాజ్యాంగాన్ని చూశాను. అధ్యయనం చేశాను. అందులో శ్రీకృష్ణుని ఫొటోలు లేవు (బిజెపి ఎంపి అగర్వాల్ చెప్పినట్లుగా)' అని రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖర్ అన్నారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేశారు.

కర్ణాటకలో బలవంతపు భూసేకరణ

- నిరసనగా రైతన్నల వంటావార్పు, బస

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యాక్రమాల పేరిట బలవంతంగా భూసేకరణ చేపట్టడాన్ని నిరసిస్తూ రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బలవంతపు భూసేకరణను తక్షణమే ఆపేయాలని కోరుతూ బెంగళూరులోని ఫ్రీడంపార్క్ వద్ద వంటావార్పు, బస కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. కర్ణాటక నలుమూలల నుండి దాదాపు పది వేల మందికి పైగా రైతులు, వ్యవసాయ కార్మికులు ఈ కార్యాక్రమానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్‌సభ (ఎఐకెఎస్) ప్రధానకార్యదర్శి విజు కృష్ణన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నదాతలకు మద్దతు తెలియజేశారు. కర్ణాటక ప్రాంతీయ రైతు సంఘం (కెపిఆర్‌ఎస్), కిసాన్‌సభ కర్ణాటక రాష్ట్ర యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సామూహిక ఆందోళన కార్యక్రమంలో విజు కృష్ణన్, వెంకట్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో చేపడుతున్న బలవంతపు భూసేకరణను అడ్డుకుంటామని తెలిపారు. భూమి, గృహ హక్కులు, పంటలకు గిట్టుబాటు ధరలు, ఎపిఎంసిని బలోపేతం చేయడం, రుణ మాఫీ, ఉపాధి హామీ కింద 200 రోజుల పని కల్పించాలన్న డిమాండ్లతో ఫ్రీడం పార్క్ పరిసరాలు మార్మోగేలా రైతులు, వ్యవసాయకార్మికులు నినదించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌ను నిర్వహిస్తున్న రోజునే ఈ నిరవధిక నిరసన చేపట్టడం కార్పొరేట్ వర్గానికి గొప్ప హెచ్చరిక అని పేర్కొన్నారు. కెపిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి టి యశ్వంత, ఎఐఎడబ్ల్యుయు రాష్ట్ర కార్యదర్శి చంద్రప్ప హోస్కెరె, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిఎన్ నాగరాజ్, కెపిఆర్‌ఎస్ ఉపాధ్యక్షులు యు బసవరాజ్, వెంకటాచలయ్య, సిఐటియు నాయకులు కె ప్రకాష్ ఇతరులు సంఘీభావం తెలిపారు.

కాల్పుల విరమణ పాటిస్తేనే బందీల విడుదల

- ఒప్పందాన్ని తుంగలో తొక్కుతున్న ఇజ్రాయిల్
- ట్రంప్‌కు హమాస్ స్పష్టీకరణ

గాజాలో హమాస్ సాయుధుల నుంచి బందీలను విడుదల చేయించాలని కోరుతూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ నివాసం వద్ద ఆందోళన చేస్తున్న వారి కుటుంబ సభ్యులు

కైరో : గాజాలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని గౌరవిస్తేనే ఇజ్రాయిల్ బందీలు ఇంటికి రాగలరని హమాస్ స్పష్టం చేసింది. బందీలు విడుదల కాకపోతే తీవ్ర పరిణామాలుంటాయంటూ అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చేసిన బెదిరింపులను హమాస్ కొట్టిపారేసింది. జనవరి 19 నుండి అమల్లో వున్న కాల్పుల విరమణ ఒప్పందం కింద హమాస్ ఇప్పటివరకు ఒక్కొక్కరిగా బందీలను విడుదల చేస్తూ వస్తోంది. అయితే గాజాపై దాడులు కొనసాగించడం ద్వారా ఇజ్రాయిల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలో తొక్కుతోందని హమాస్ విమర్శించింది. అందువల్లే బందీల విడుదలను వాయిదా వేస్తూవచ్చినట్లు పేర్కొంది. అయితే వచ్చే 8వ తేదీ కల్లా బందీలందరినీ విడుదల చేయకపోతే కాల్పుల విరమణ ఒప్పందం రద్దు చేయాలని ప్రతిపాదిస్తానని అంతకుముందు ట్రంప్ హెచ్చరించారు. అలాగే పాలస్తీనా విషయంలో దశాబ్దాల తరబడి అమెరికా విధానంగా వున్న రెండు దేశాల ఏర్పాటు పరిష్కారాన్ని సవరిస్తూ గాజాపై తనదైన ముద్ర వేయడానికి ట్రంప్ ప్రయత్నించడాన్ని పాలస్తీనా, అరబ్ నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఈ నేపథ్యంలో హమాస్ సీనియర్ అధికారి షామి అబూ జుహ్రి మీడియాతో మాట్లాడుతూ, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉభయ పక్షాలూ గౌరవించాల్సిందేనని ట్రంప్ గుర్తుంచుకోవాలన్నారు. పైగా ఇజ్రాయిల్ బందీలు వెనక్కి రావాలంటే ఇదొక్కటే మార్గమన్నారు. అలా కాకుండా ఊరికే బెదిరింపులు చేస్తే, పరిస్థితులు మరింత సంక్లిష్టమవడం తప్ప వాటికి ఎలాంటి విలువ వుండదని అన్నారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత మళ్ళీ దాడులు జరగడాన్ని నివారించాలని, లేనిపక్షంలో తీవ్ర నష్టం జరుగుతుందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ మంగళవారం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అనుకున్న ప్రకారం బందీల విడుదల కార్యక్రమంతో ముందుకు సాగాలని హమాస్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణ ఒప్పందంలో పేర్కొన్న షరతులు, నిబంధనలకు ఇరు పక్షాలు కట్టుబడాలని సూచించారు.

జోర్డాన్ రాజుతో ట్రంప్ భేటీ

గాజాపై తనదైన ప్రణాళికలను, ఆలోచనలను ప్రకటించినప్పటి నుండి అరబ్ దేశాలన్నీ ట్రంప్ పట్ల ఆగ్రహంగా వున్నాయి. పైగా పాలస్తీనియన్లు జోర్డాన్‌లో పునరావాసం ఏర్పరచుకోవడానికి అంగీకరించకపోతే ఆ దేశానికి సాయంలో కోత విధిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. ఆ నేపథ్యంలో ట్రంప్ మంగళవారం జోర్డాన్ రాజు అబ్దుల్లాతో సమావేశమయ్యారు. దాదాపు 20 లక్షల మంది పాలస్తీనియన్లకు ప్రత్యామ్నాయ నివాసంగా జోర్డాన్ మారాలని ట్రంప్ భావిస్తున్నారు. మితవాద ఇజ్రాయిలీలు కూడా దీర్ఘకాలంగా ఇదే ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వెస్ట్ బ్యాంక్‌తో సరిహద్దుల్లో హింస పెచ్చరిల్లడం పట్ల జోర్డాన్ ఆందోళనలు కూడా ఉధృతమయ్యాయి.

వాతావరణ మార్పులపై పోరుకు 'అవినీతి' చెద!

- ఆందోళన వ్యక్తం చేసిన ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్

కోపెన్‌హెగన్ : వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న సహకార ప్రక్రియ అవినీతి కారణంగా పక్కదారి పట్టే ప్రమాదం వుందని అవినీతి పర్యవేక్షక సంస్థ ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టిఐ) హెచ్చరించింది. 2024 సంవత్సరానికి అవినీతి ధోరణులకు సంబంధించిన సూచిక (సిపిఐ)ను ఈ సంస్థ విడుదల చేసింది. ఈ విషయంలో, వాతావరణ దౌత్యానికి కీలకమైనటువంటి పలు దేశాల స్కోర్లు తగ్గాయని ఆ సూచిక పేర్కొంది. 180 దేశాల్లో మూడింట రెండు వంతులకు పైగా దేశాలు వందకు గానూ 50 కన్నా తక్కువ స్కోర్లు సాధించాయి. అంతర్జాతీయ సగటు 43గా వుంది. 2023లోనూ ఇదే పరిస్థితి నెలకొందని పేర్కొంది. మొత్తమ్మీద అంతర్జాతీయ స్థాయిలో అవినీతి గతేగాది తీవ్రంగా ఆందోళన కలిగించే స్థాయిలోనే వుందని సిపిఐ పేర్కొంది. 2012 నుండి అవినీతిపై పోరాటంలో 32 దేశాలు గణనీయమైన పురోగతి సాధించాయి. ఇదే కాలంలో 148 దేశాలు ప్రతిష్టంభనకు గురి కావడమో లేదా దిగజారడమో జరిగిందని టిఐ పేర్కొంది. అవినీతిపై నిర్దిష్టంగా చర్యలు తీసుకోవాల్సిన అత్యవసరం వుందని ఈ ఫలితాలు తెలియచేస్తున్నాయని పేర్కొంది. రికార్డు బ్రేకింగ్ స్థాయిలో గ్లోబల్ వార్మింగ్, విపరీతమైన వాతావరణ ముప్పులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ అవినీతి కూడా వాతావరణ సంక్షోభాన్ని మరింత ముప్పుకు గురిచేస్తోందని ఆ నివేదిక వ్యాఖ్యానించింది. వాతావరణ మార్పుల వల్ల తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనే దేశాలపై ఈ అవినీతి ప్రభావం చాలా ఎక్కువగా వుంటుందని టిఐ హెచ్చరించింది.

ఆఫ్ఘన్‌లో బాంబు పేలుడు

- ఐదుగురు మృతి

కాబూల్ : ఆఫ్ఘనిస్థాన్‌లో మంగళవారం జరిగిన ఆత్మాహుతి బాంబు పేలుడులో ఐదుగురు మరణించగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈశాన్య ఆఫ్ఘనిస్థాన్‌లోని కుందుజ్ రాష్ట్రంలో ఒక బ్యాంక్ కార్యాలయానికి సమీపంలో ఉదయం 8:35 గంటల సమయంలో ఈ పేలుడు ఘటన జరిగింది. ఆత్మాహుతికి పాల్పడ్డ వ్యక్తి, బ్యాంక్ సెక్యూరిటీ గార్డుతో పాటు మరో ముగ్గురు పౌరులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని ఇంకా ఏ తీవ్రవాద సంస్థ ప్రకటించలేదు. ఈ ఘటనపై కుందుజ్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

కడప ఉక్కు పరిశ్రమకు చంద్రబాబే అడ్డు

- వైసిపి ఎంపీల ఆరోపణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కడప ఉక్కు పరిశ్రమ రాకుండా సిఎం చంద్రబాబు అడ్డుకున్నారని వైసిపి ఎంపిలు విమర్శించారు. జిందాల్ గ్రూప్ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ పెట్టాలని సిద్ధపడితే, చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టి తరిమేశారని ధ్వజమెత్తారు. ఇప్పుడు జిందాల్ గ్రూప్ మహారాష్ట్రకు తరలిపోయిందని అన్నారు. మంగళవారం నాడిక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైసిపి ఎంపిలు వైఎస్ అవినాష్ రెడ్డి, పివి మిథున్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి మాట్లాడారు. చంద్రబాబు ఎందుకు బిజెపికి సాగిలపడుతున్నారు? ఏ అవసరాల కోసం ఇలా చేస్తున్నారు? అని అన్నారు. తొమ్మిది నెలల్లో టిడిపి ప్రభుత్వం లక్ష కోట్ల అప్పు చేసిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ 194 సామర్థ్యంతో 45.7 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేయాలని తమ ప్రభుత్వ హయాంలో కేంద్రానికి ప్రతిపాదనలు చేశామని గుర్తు చేశారు. అయితే టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం పోలవరం ఎత్తును 41.5 మీటర్లు, 110 టిఎంసిల సామర్థ్యానికి కుదించిందని తెలిపారు. ప్రాజెక్ట్ సామర్థ్యం, బడ్జెట్ తగ్గించడం వల్ల రూ.27 వేలకోట్ల మేర నిధులకు కోత పడిందని పేర్కొన్నారు. ఎత్తు తగ్గడం వల్ల బనకచర్ల, ఉత్తరాంధ్రకు నీళ్లిచ్చే పరిస్థితి ఉండదన్నారు. దీనిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుడూ, ఇప్పుడూ ఎన్‌డిఎలో ఉండి రాష్ట్రానికి చంద్రబాబు ఏం సాధించారని ప్రశ్నించారు. ఇప్పుడు టిడిపి మద్దతుతోనే కేంద్ర ప్రభుత్వం ఏర్పడిందని, అయినా రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చినప్పటికీ వాల్తేరు డివిజన్ పూర్తిగా ఇందులో ఉండేలా చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం రూ.11,440 కోట్లు నిధులివ్వడం బాగానే ఉన్నా, ఉద్యోగులకు పూర్తిస్థాయిలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఎయిర్ ఇండియాను కూడా ప్యాకేజీ ప్రకటించి, ఆ తరువాత అమ్మేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను మధ్యలోనే ఆపేశారన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి రాష్ట్ర సమస్యల కోసం టిడిపి ఎంపిలతో కలిసి ముందుకు వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

ఇంజనీర్ రషీద్ బెయిల్ పిటిషన్ వాయిదా

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్ ఎంపి అబ్దుల్ రషీద్ షేక్ అలియాస్ ఇంజనీర్ రషీద్ బెయిల్ పిటిషన్‌ను విచారణను ఢిల్లీ హైకోర్టు మంగళవారం ఈ నెల 24కు వాయిదా వేసింది. రషీద్ బెయిల్ పిటిషన్‌ను ఎన్ఐఎ కోర్టు విచారించ వచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో హైకోర్టు జస్టిస్ వికాస్ మహాజన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్ఐఎ కేసులో అరెస్టయిన ఇంజనీర్ రషీద్ బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. గతేడాది ఎంపిగా ఎన్నికైన తన బెయిల్ పిటిషన్ విచారణను ఎంపి, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు కాకుండా ఎన్ఐఎ కోర్టు విచారిస్తుండం, విచారణ జాప్యం చేస్తుండటంపై హైకోర్టును రషీద్ ఆశ్రయించారు. అయితే రషీద్‌కు ఉపశమనంగా ఢిల్లీ హైకోర్టు సోమవారం రెండు రోజుల పెరోల్ మంజూరు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం కోసం ఈ నెల 11, 13 తేదీల్లో ఈ పెరోల్ మంజూరు చేసింది.

అసమ్మతి వార్తలను ఖండించిన భగవంత్ మన్

న్యూఢిల్లీ : ఆప్ పంజాబ్‌లో అసమ్మతి ఉందనే వార్తలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మన్ ఖండించారు. ఆప్ నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారని తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని కపుర్తల హౌస్‌లో పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌తో పంజాబ్ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సమావేశం తరువాత భగవంత్ మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు పంజాబ్ మంత్రులు, ఎమ్మెల్యేలందరికీ కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారని మన్ వెల్లడించారు. ఇటీవల పంజాబ్‌లో ప్రతిపక్ష నాయకులు ప్రతాప్ సింగ్ బజ్వా ఇటీవల మాట్లాడుతూ 30 మందికి పైగా ఆప్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని తెలిపారు. దీనిని భగవంత్ మన్ ఖండిస్తూ 'బజ్వా అలా మాట్లాడుతాడు. ఆయన ఆప్ ఎమ్మెల్యేలను లెక్కించడం మాని, దానికి బదులుగా ఢిల్లీలో కాంగ్రెస్‌కు ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారో చూడాలన్నారు.

'నో వెహికల్ జోన్'గా మహాకుంభ్ జిల్లా

ప్రయాగ్‌రాజ్ : ట్రాఫిక్ సమస్యల కారణంగా మహాకుంభ్ జిల్లా మొత్తాన్ని 'నో వెహికల్ జోన్'గా అధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి బుధవారం వరకూ ఇది అమల్లో ఉంటుందని, ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మహాకుంభ్ మేళకు యాత్రికులు భారీ ఎత్తున తరలివస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. గంటల కొద్దీ వాహనాలు లైన్లలో చిక్కుపోతున్నాయి. బుధవారం మాఘ పూర్ణిమ సందర్భంగా ఇంకా రద్దీ ఏర్పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మహాకుంభ్ జిల్లా మొత్తాన్ని 'నో వెహికల్ జోన్'గా మార్చు చేస్తున్నట్లు మంగళవారం ఉదయం ప్రకటించారు. సాయంత్రం 5 గంటల్లోగా అన్ని వాహనాలను తరలిస్తామని తెలిపారు. మహాకుంభ్ మేళా సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని సంగమ ప్రాంతాన్ని మహాకుంభ్ జిల్లాగా ఉత్తరప్రదేశ్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. బుధవారం మాఘ పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసేటట్లు అధికారులు తెలిపారు. అన్ని

విస్తృత ధర్మాసనం ముందుకు 'స్థానికత'

- తెలుగు రాష్ట్రాల్లో పిజి వైద్య విద్యాకోర్సులపై సుప్రీంకోర్టు
- తదుపరి విచారణ ఏప్రిల్ 24 కు వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి హైదరాబాద్‌లోని వైద్య కళాశాలల్లోని వైద్య విద్యా కోర్సుల్లో పిజి సీట్ల భర్తీకి సంబంధించి 'స్థానిక కోటా' వర్తింపుపై విస్తృత ధర్మాసనం ముందు విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు సమ్మతించింది. ఇందుకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ కె వినోద్ చంద్రన్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. అయితే పూర్తిస్థాయి విచారణకు ఈ పిటిషన్‌ను త్రిసభ్య ధర్మాసనానికి బదిలీ చేయాల్సివుందని, ఆ లోపు తాము విచారణ చేపడతామని పేర్కొంది. తదుపరి విచారణను ఇదే ఏడాది ఏప్రిల్ 24 కు వాయిదా వేసింది. ఆర్టికల్ 371(డి) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఎంబిబిఎస్ చేసిన విద్యార్థులకు కూడా పిజిలో స్థానిక కోటా కింద సీట్లు కేటాయించాలని సుమారు 100 మంది విద్యార్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై వాదనల సందర్భంగా... విభజన తరువాత ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలన్న నిబంధన ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాదనలు వినిపించింది. ఈ నిబంధన ప్రకారం 9వ తరగతి నుంచి 12 వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానిక కోటా వర్తిస్తుందని పేర్కొంది. అందువల్ల తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని వాదించింది. వాదనల అనంతరం హైకోర్టు తీర్పునిస్తూ ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల్లో ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పిజి మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తీర్పునిచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వర్తిస్తున్నందున, అందులో సవరణలు చేసేంత వరకూ ఆంధ్ర, రాయలసీమలో ఎంబిబిఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని తేల్చి చెప్పింది. ఈ తీర్పును సవాలు చేస్తు గతేడాది డిసెంబర్ 18న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు 'స్థానికత'పై సుప్రీంకోర్టులో మరిన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై మంగళవారం విచారణ సందర్భంగా తెలంగాణ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ పిజి మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు నిచ్చిందని పేర్కొన్నారు. త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పును తెలంగాణకు వర్తింప చేయొద్దని కోరారు. ఈ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తమ పిటిషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వాదనలపై స్పందించిన జస్టిస్ బిఆర్ గవాయి, విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే, ముందు తాము విచారణ చేపడతామని తెలిపారు. తుది వాదనలు వినేందుకు తదుపరి విచారణ ఏప్రిల్ 14కి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన

- మూడు స్థానాలకు బరిలో 83 మంది
- ఉపసంహరణకు 13 వరకు గడువు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల పరిశీలన ముగిసింది. మొత్తం మూడు స్థానాలకు 83 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీ వరకు గడువు ఉంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేసిన పది మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు ఆమోదం పొందాయి. ఎన్నికల అబ్జర్వర్ ఎం.ఎం.నాయక్ ఆధ్వర్యంలో, అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ మంగళవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. ఆమోదం పొందిన నామినేషన్లలో కోరెడ్ల విజయ గౌరి, పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసులు నాయుడు, కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, నూకల సూర్యప్రకాష్, రాయల సత్యనారాయణ, పోతల దుర్గారావు, పెద్దపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావు ఉన్నారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి 11 మంది అభ్యర్థుల నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. మరో 43 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. ఏలూరు కలెక్టరేట్‌లో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల పరిశీలనను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నిర్వహించారు. వీరరాఘవులు, రాజశేఖరం, జి.వి సుందర్ తదితరుల నామినేషన్ల పత్రాలు ఆమోదం పొందాయి. ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి మొత్తం 40 నామినేషన్లు దాఖలు కాగా పది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 30 నామినేషన్లు ఆమోదించారు. నామినేషన్ల పరిశీలనను జిల్లా ఎన్నికల పరిశీలకులు వి.కరుణ, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చేపట్టారు. కె.ఎస్.లక్ష్మణరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, లగడపాటి వేణుగోపాల్, జూపూడి శ్యాంప్రసాద్, తదితరుల నామినేషన్ల పత్రాలు ఆమోదం పొందాయి.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండులోని సిబిఎస్ డిస్పెన్సరీలో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్‌డి మాట్లాడుతూ.. సంస్థలోని డ్రైవర్లు నిత్యం ఏకాగ్రతతో విధులు నిర్వహిస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. భద్రత విషయంలో ఆర్‌టిసి డ్రైవర్లు రోడ్డు నియమాలను పాటిస్తూ వారి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ విషయంలో డ్రైవర్లను అభినందించారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదం సంభవించి నప్పుడు క్షతగాత్రులకు రక్తం చాలా అవసర మవుతుందని, అలాంటి సందర్భాల్లో రక్త దానం చేయడమంటే ప్రాణాన్ని నిలబెట్టడమే నని అన్నారు. సంస్థ ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. రక్తదానం చేసిన 83 మంది ఉద్యోగులను ఆయన అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జివి రవివర్మ (అడ్మిన్), అప్పలరాజు (ఆపరేషన్స్), టి చంగల్‌రెడ్డి (ఇంజినీరింగ్) ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికారి ఎంవై దానం, సీనియర్ మెడికల్ ఆఫీసర్ స్వర్ణకుమారి, డిస్పెన్సరీ సిబ్బంది, డ్రైవర్లు, పిఎన్‌బిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గుణదల మేరీ మాత ఉత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ గుణదల మేరీ మాత 101వ ఉత్సవాలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. మూడు రోజులపాటు జరిగిన మహోత్సవంలో రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరి రోజు గుణదల మాత ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు హాజరయ్యారు. బిషప్ గ్రాసి హైస్కూల్‌లో యాత్రికులను ఉద్దేశించి ఆయన వ్యాక్యోపదేశం చేస్తూ.. మహోత్సవాలను సందర్శించినప్పుడు ప్రతి ఒక్కరూ హృదయ పరివర్తన పొంది, తిరిగి వెళ్ళాలని తెలిపారు.

ఏడుగురు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

- 50 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఏడుగురు అంతర్రాష్ట్ర నేరస్తులను తూర్పు గోదావరి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాలో ఒక మహిళ ఉన్నారు. వారి నుంచి రూ.40 లక్షల విలువైన 50 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను రాజమహేంద్రవరంలోని ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి డి.నరసింహకిశోర్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసులు పెరిగాయయి. దీంతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నగరం నాలుగువైపులా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. నిరంతర పోలీస్ గస్తీ పెంచి నిఘా పెట్టారు. కాతేరు గామన్ బ్రిడ్జి పోలీసు చెక్ పోస్ట్ వద్ద ఏడుగురిని సోమవారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. వారు ఒడిశా రాష్ట్రం కరియార్ రోడ్‌కు చెందిన ఇరానీ గ్యాంగ్ ముఠా సభ్యులుగా విచారణలో గుర్తించారు. జహీర్ హుస్సేన్, కిస్మత్ అలీ, అబూ తాలిబ్, మహ్మద్ షబ్బీర్, ఖాసీం అలీ, సొహైల్ అబ్బాస్, దిల్రూబా బేగంలను అరెస్టు చేశారు. ముఠాలోని మరో ఇద్దరు హైదర్ అలీ, జావేద్ అలీ పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులు అరెస్టు చేసిన ముఠాలో గ్యాంగ్ లీడర్లుగా ఉన్న జహీర్ హుస్సేన్, కిస్మత్ అలీలపై మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పలు చైన్ స్నాచింగ్, చోరీ కేసులు ఉన్నాయి. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గుండా దట్టమైన ఏజెన్సీ దారుల్లో మోటార్ సైకిళ్లపై వందల కిలో మీటర్లు ప్రయాణించి, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లకు ఈ ముఠా పాల్పడుతోంది. కొద్ది రోజుల క్రితం గోకవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసి చెక్ పోస్ట్ వద్ద వీరిని అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసు సిబ్బందిని బైకులతో ఢీకొట్టి వెళ్లిపోయారు. అప్పటి నుంచి మరింత గస్తీ పెంచారు. ఇరానీ గ్యాంగ్‌ను పట్టుకోవడంలో ప్రతిభను కనబర్చిన సెంట్రల్ జోన్ డిఎస్‌పి కె.రమేష్, త్రీటౌన్ సిఐ అప్పారావు, కొవ్వూరు రూరల్ సిఐ విజయ్, రాజానగరం సిఐ వీరయ్య గౌడ్, సిసిఎస్ సిఐ బాలశౌరి రాంబాబు, త్రీటౌన్ ఎస్ఐ ఎమ్‌డి.జుబేర్, స్పెషల్ టీం ఇంచార్జ్ అధికారులు, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

గుంతల రహదారులు కనిపించకూడదు

- సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గుంతలున్న రహదారులు కనిపించకూడదని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా రోడ్లు, భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఇచ్చిన ప్రెజంటేషన్‌పై సిఎం మాట్లాడుతూ.. పట్టణాల్లో ఎక్కడా గుంతలున్న రహదారులుండకూడదన్నారు. 20,059 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చాలనే లక్ష్యంతో చేపట్టిన పనులతో ఇప్పటికే 14,168 కిలోమీటర్ల రహదారులను గుంతలు లేకుండా చేసినట్లు దండే చెప్పారు. మిగిలిన పనులనూ ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు.

పట్టణాలు, నగరాల్లో పబ్లిక్ టాయిలెట్లు

నగరాలు, పట్టణాల్లో పబ్లిక్ టాయిలెట్లు సరిగ్గా లేవని, మళ్లీ వాటిని గ్లోబల్ స్టాండర్డ్స్‌తో ఏర్పాటు చేస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లకు అడ్వయిజరీ బాడీలను ఏర్పాటు చేయడంతోపాటు వాటి నిర్వహణలో దాతను కూడా ప్రోత్సహించాలని సూచించారు. పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ.. అలాగే అమరావతి లో జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేశామని, మొత్తం 73 పనులకు 30 పనుల టెండర్లు పిలిచామని తెలిపారు. 199 అన్న క్యాంటీన్లు ప్రారంభించినట్లు వివరించారు. 2025 అక్టోబర్ నాటికి ఎనిమిది లక్షల టన్నుల గార్బేజ్‌ను తీసివేసే లక్ష్యంగా పెట్టు కున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖ మెట్రో డిపిఆర్‌ను కేంద్రానికి పంపినట్లు వివరించారు.

నకిలీ విత్తనాలపై కఠినంగా ఉండండి

రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, సర్టిఫికేషన్ విధానాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సిఎం ఆదేశించారు. ఈ ఏడాది ప్రగతి, వచ్చే రెండు నెలల్లో అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్... ముఖ్యమంత్రికి వివరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని వ్యవసాయశాఖ, పౌరసరఫరాలశాఖ మంత్రులు.. సిఎంకు వివరించారు. దీనిపై సిఎం మాట్లాడుతూ... మార్కెట్లో నకిలీ విత్తనాలు విక్రయించే వారి లైసెన్సు రద్దు చేయడంతోపాటు పెద్దమొత్తంలో జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఈ ఏడాది వ్యవసాయ అనుబంధ రంగాల్లో నిర్దేశించుకున్న 20 శాతం వృద్ధి రేటును సాధించాలన్నారు. పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ విధానాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు ప్రాధాన్యతా రకాలైన ధాన్యాన్ని పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రకృతి సేద్య ఉత్పత్తులను డోర్ డెలివరీ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు. బిందు సేద్యాన్ని పెద్దయెత్తున ప్రోత్సహించాలన్నారు. మత్స్యకారులు, గొర్రెల పెంపకందారుల జీవనోపాదిని మెరుగుపరిచేందుకు కార్యాచరణ ప్రణాళికలను చేపట్టాలన్నారు. ఏప్రిల్‌లో మత్స్య కారులకు ఆర్థిక సాయం, రైతులకు రైతుభరోసా అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గ్రామీణ రహదారుల నిర్మాణం వేగవంతం

గ్రామాల్లో రహదారుల నిర్మాణం, మరమ్మతుల ప్రక్రియ వేగవంతం చేయాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఉపాధి నిధులతో ఈ రెండు నెలల్లో ఎంతమేర పనులు చేయగలరో, ఆ మేరకు రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాలు తీసుకుంటున్న రుణాలు ఫలితాలిచ్చేలా ఉండాలన్నారు. వివిధ పథకాల కింద డ్వాక్రా సంఘాలకు రూ.50 వేలకోట్ల లింకేజీ అందిస్తున్నామని, అలాంటప్పుడు ఈ సంఘాల పనితీరు మెరుగుపరిచేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని ఆదేశించారు.

శ్రీశైలం వెళ్లే వారికి ఇబ్బంది కలిగించొద్దు

అటవీ మార్గం గుండా శ్రీశైలం వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బంది కలిగించొద్దని అటవీశాఖ స్పెషల్ సిఎస్‌ను సిఎం చంద్రబాబు ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులకు అటవీశాఖ అధికారులు సహకరించాలన్నారు. అటవీ మార్గం ద్వారా శైవక్షేత్రాలకు వెళ్లే వారికి అటవీశాఖ అధికారులు ఇబ్బందులు కలిగిస్తున్నారని సిఎం దృష్టికి దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తీసుకొచ్చారు. యాత్రికులకు ఇబ్బందులు కలిగించడానికి వీలులేదని, తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాలు కాలుష్య రహితంగా తీర్చిదిద్దే విషయంలో మున్సిపల్‌శాఖ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పలు రాష్ట్రాలు కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్‌లను పరిగణనలోకి తీసుకుని లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. అటవీ ప్రాంతంలో కాంటూరు ట్రెంచ్‌ల నిర్మాణానికి ఎన్‌ఆర్‌జిఎస్ నిధులను వినియోగించుకోవాలన్నారు. ఏనుగుల బెడదను నివారించేందుకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకొచ్చేందుకు చొరవ చూపారన్నారు. ఆ ప్రక్రియను వేగవంతం చేసే అంశంపై అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు.

'పోలవరం-బనకచర్ల'కు ప్రత్యేక కార్పొరేషన్

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అని సిఎం తెలిపారు. జలవనరులు, గృహ నిర్మాణం, పర్యాటక, ఆర్థిక, సంక్షేమ శాఖలపై ప్రెజెంటేషన్లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ.. పోలవరం, బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని సూచించారు. వచ్చే నాలుగు నెలల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని, కేంద్రం నుంచి వెంటనే ఆమోదం తీసుకోవాలని ఆదేశించారు. హంద్రీనీవా, వెలుగొండతోపాటు అన్ని ప్రాజెక్టుల మెంటెనెన్స్ తనిఖీ చేయాలని, వచ్చే ఏడాదికి రిజర్వాయరన్నీ నింపాలని అన్నారు.

టూరిజం పాలసీ అమలు వేగవంతం

పర్యాటకరంగం అభివృద్ధికి కొత్త పాలసీని తీసుకొచ్చామని, దీనికి అనుగుణంగా పెట్టుబడులు రావాలని అధికారులకు సిఎం సూచించారు. భూములివ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. క్రియేటివ్ ప్లానింగ్ ప్రకారం అధికారులు ముందుకెళ్లాలన్నారు. అన్ని గ్రూపులు రాష్ట్రానికి రావడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. టూరిజానికి పరిశ్రమ హోదా ఇవ్వడంతో చాలా సంస్థలు ముందుకొస్తున్నాయని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

వచ్చే జూన్ నాటికి 5 లక్షలు ఇళ్లు

వచ్చే ఏడాది జూన్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇళ్లు నిర్మించాలని అధికారులను సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇంటితోపాటు విద్యుత్, నీరు, గ్యాస్, సోలార్ సహా అన్ని సదుపాయాలు 2029 నాటికి కల్పిస్తామన్నారు. 2014-19 మధ్య కొంత మందికి ఇళ్లు మంజూరు చేశారని, నిధులు విడుదల కాకపోవడంతో మధ్యలోనే నిలిపివేశారని ఆ శాఖ మంత్రి పార్థసారధి తెలిపారు. ఇలా 50 వేల ఇళ్లు ఉన్నాయని, వారికి సాయంచేయాలనే ఆలోచనలో ఉన్నామన్నారు.

డిజిటల్ హెల్త్ కార్డులు

డిజిటల్ హెల్త్ కార్డులను వాట్సాప్‌కు లింక్ చేయాలని అధికారులకు సిఎం సూచించారు. మెడికల్ కాలేజీలు టైమ్ బౌండ్ పెట్టుకుని పూర్తి చేయాలన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్‌ను వీలైనంత త్వరగా చేపట్టాల్సి ఉందన్నారు. మెడికల్ అండ్ హెల్త్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ వైద్యసేవ పథకం ద్వారా 11.45 లక్షల మంది చికిత్స పొందారన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా కేంద్రం రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయని, ఐదు స్కిల్ సెంటర్లు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. 9 కేన్సర్ కేర్ ఆస్పత్రులకు కేంద్రం అనుమతినిచ్చిందని, మెడిసిటీ ద్వారా మెడికల్ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు, అందుకు 200 ఎకరాలు కావాల్సి ఉందని ఎమ్‌టి కృష్ణబాబు వెల్లడించారు.



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68